ఎన్నికల ప్రత్యేక సంచిక ౮

# ఐక్య ఉపాధ్యాయ

సంపుటి 4 ★ సంచిక 6 ★ జూన్ 1978




ఆర్భాటం చేసి వెలువరించిన — భూతలింగం సిఫార్సు
గ్రామిక ప్రయోజనాలకు ద్రోహం తలపెట్టిన — ఓ పెద్ద ఫార్సు!

రు. 1

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

CI

# సంపాదక లేఖలు

## తంబళ్ళగుంట ఎయిడెడ్ మేనేజిమెంటు అక్రమాలు

నెల్లూరుజిల్లా కావలిపట్టణంలోని ఎయిడెడ్ అప్పర్ ప్రైమరీ పాఠశాల (రామకృష్ణయ్యబడి) తంబళ్ళగుంట మేనేజిమెంటు వారు చేసిన అన్యాయాలను అక్రమాలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకుపోయారనే కక్షతో సదరు పాఠశాలలో పనిచేయు 18మంది ఉపాధ్యాయులలో 6గురికి మూడు మాసముల బర్తరఫ్ నోటీసులు యిచ్చారు. ఉపాధ్యాయ యం. యల్. సి. శ్రీ యం. జె. మాణిక్యాలరావు శ్రీ యం. మాధవరావు ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ నెల్లూరుజిల్లాశాఖల కృషి ఫలితంగా మేనేజిమెంటువారు జారీ చేసిన బర్తరఫ్ నోటీసులు చట్టవిరుద్ధమని కొట్టివేయుచు జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాలు పంపారు. దానితో మేనేజరయిన శ్రీ నాగిశెట్టి రామకృష్ణయ్యగారికి గంగవెర్రులెత్తింది.

సమర్థులు నిపుణులు అయిన ఉపాధ్యాయుల కృషిఫలితంగా ప్రాథమిక పాఠశాలగానున్న ఈ విద్యాలయము గత 4 సంవత్సరములనుండి అప్పర్ ప్రైమరీ పాఠశాలగా అభివృద్ధిచెందియున్నది. గత మూడు సంవత్సరములనుండి 7వ తరగతి విద్యార్థులు 80% వరకూ ఉత్తీర్ణులగుచున్నారు. ఈ పాఠశాలలో సుమారు 800మంది విద్యార్థులుండుటయే ఉపాధ్యాయుల కృషికి ప్రత్యక్షనిదర్శనము. గత సంవత్సరముల స్కూలు రికార్డులను పరిశీలించిన ఆ పాఠశాల యొక్క అభివృద్ధి విద్యాధికారులకు బోధపడగలదు.

ఐతే ఉపాధ్యాయుల కృషితో, సేవలతో వచ్చిన ఈ మంచిని తన ఘనతగా మేనేజిమెంటు చాటుకొనుచున్నది. ఇట్లు అభివృద్ధిచెందిన ఈ పాఠశాలలో విద్యార్థులసంఖ్య తగ్గుచున్నదను నెపమున ఉపాధ్యాయులను ఉద్యోగాలనుండి తొలగించవలెననెడి కక్షసాధింపుచర్యతో, అమానుష, విద్వేషపూరిత ప్రయత్నముతో వివలుడై ఎట్టకేలకు ఉపాధ్యాయులను ఉద్యోగములనుండి తొలగించుటే తన ఏకైక లక్ష్యముగా పెట్టుకొన్న శ్రీ రామకృష్ణయ్యగారు 6, 7 తరగతులను రద్దుపరచవలసినదిగా జిల్లా విద్యాశాఖాధికారికి వ్రాసుకొన్నాడు. అంతేగాక పాఠశాల పిల్లల సంఖ్యను తగ్గించుటకు క్రొత్తగా విద్యార్థుల ప్రవేశమును అరికట్టి ఇతర తరగతులలోని విద్యార్థులకు రికార్డుషీటులిచ్చివంపు ప్రయత్నములు చేయుటకు సిద్ధపడియున్నట్లు తెలియుచున్నది. ఈ అక్రమ చర్యలు వలించిన అటు ఉపాధ్యాయుల కుటుంబాలకేగాక ఇటు పసిపిల్లల భవిష్యత్తుకుడూ ముప్పువాటిల్లే ప్రమాదముంది. ఇంతటి దారుణ అమానుషచర్యకు ఒడిగట్టిన ఆ మేనేజరుగారి వైఖరి నాగరిక లోకము గర్హించదగినది.

కావున పై అధికారులు మేనేజిమెంటు జరుపు అక్రమ చర్యలను పరిశీలించి వెంటనే తగు చర్యలు తీసుకొనవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

— యం. పోతరాజు, అధ్యక్షుడు, జిల్లా యు.టి.యఫ్. శాఖ

## [illegible]
## ఏకోపాధ్యాయులు

అసలే ఏకోపాధ్యాయుడు తానే ఊడ్చుకొంటూ, గంటకొట్టుకొంటూ, పిల్లల్ని పిల్చుకొంటూ, చదువుచెప్పుకొంటూ, 1 నుండి 5వ తరగతివరకు అష్టావధానంచేస్తూ బ్రతుకు గడిపే, దీనస్థితిలో ఉంటాడు. ఆయనకు ప్రభుత్వం నిర్ణయించిన కంటింజెన్సీ నెలకు కేవలం 75 పైసలు. దానిలోనే చాక్‌పీసులు, దానిలోనే ఉత్తర ప్రత్యుత్తరాలు.

ఇదిఇలాఉంటే నెల్లూరుజిల్లా, కోటసమితిలో ఆ మష్టి కంటింజెన్సీకూడా సమితి మేనేజిమెంటువారు 7 సంవత్సరాలుగా ఇవ్వటం మానేశారు. ఇంత చిన్న మొత్తం ఎందుకులే అని ఊరుకున్నారో, లేక ఏకోపాధ్యాయ పాఠశాలలు వారికి గుర్తుకులేవో బోధపడటంలేదు. కాన వారికి రావలసిన 7 సంవత్సరముల బకాయీలను వెంటనే చెల్లించాలని కోరుతున్నాను.

— షేక్ సాజ్జాన్, ప్రధానకార్యదర్శి, యు.టి.యఫ్. సమితిశాఖ.

## ఉపాధ్యాయ, గ్రాడ్యుయేటు నియోజకవర్గాలలో ఓటర్ల చేర్పించుబాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలి

సాధారణ ఎన్నికల్లో ఓటర్ల జాబితాను ప్రభుత్వమే విధిగా తయారుచేయిస్తున్నది. కాని ఉపాధ్యాయ, గ్రాడ్యుయేటు శాసన మండలి ఎన్నికలలో మాత్రం యీ బాధ్యత ప్రభుత్వం విస్మరిస్తున్నది. దానివలన ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయి.

1 ఎన్నికలలో పోటీచేయు అభ్యర్థులు మాత్రమే ఓటర్ల నమోదు చేయు కార్యక్రమం చేపట్టాల్సి వస్తున్నది. సహజంగా వారు ఓట్లు తమకే వేస్తారని నమ్మకమున్న ఉపాధ్యాయుల్ని, గ్రాడ్యుయేట్లను మాత్రమే ఓటర్లుగా నమోదుచేయుటకు ప్రయత్నిస్తారు. అందువలన చాలామంది ఓటర్లుగా నమోదు కావటం ఆగిపోతున్నది. గ్రాడ్యుయేట్ల ఓటర్ల లిస్టులను పరిశీలిస్తే విద్యాకేంద్రాలుగా ఉన్న కొన్నిపట్టణాలలో సైతం పదులు, పాతికలలోనే ఓటర్లు నమోదై ఉండటం స్పష్టంగా కన్పిస్తుంది.

2. అభ్యర్థుల కుతంత్రాలవల్ల వందలాది ఉపాధ్యాయుల ఓట్ల ఫారాలు మాయమవుతున్నాయి.

అందువల్ల పై నియోజకవర్గాలలో జరుగుతున్న అవకతవకల్ని సరిచేయాలంటే ఈక్రింది చర్యలు తీసుకోవాలి.

1. ఓటర్ల చేర్పించే బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలి.
2. విద్యాలయాల్లో ఆబాధ్యత హెడ్మాష్టర్లకు, ప్రిన్సిపాళ్ళకు ఇవ్వాలి. అలాగే ఆఫీసుల్లో కర్మాగారాల్లో పనిచేస్తున్న యోగ్యతగల వారిని నమోదుచేసే బాధ్యత వాటిని నిర్వహించు అధికారులకివ్వాలి.
3. నిరుద్యోగులుగానున్న గ్రాడ్యుయేట్ల బాధ్యత ప్రత్యేక ప్రణాళిక ద్వారా ప్రభుత్వమే నమోదుచేసే యేర్పాట్లు చేయాలి.

ఉపాధ్యాయ నియోజకవర్గాలలో ఓటుచేయు రాజ్యాంగపరమైన హక్కును ప్రాథమికోపాధ్యాయులకు లేకుండా చేయుటం ఎంతైనా అగర్హనీయం. రాజ్యాంగసవరణచేసిఅయినాసరే వారికికూడా ఓటుహక్కు కల్పించాలి.

— టి. పుల్లారావు, ప్రధానకార్యదర్శి, హైద్రాబాదు పట్టణ యు.టి

IUV01A138

IKYA UPADHYAYA

Life Subscription 116-00
Yearly ,, 10-00
Single Copy 1-00

Ikya Upadhyaya
Akulavari Street,
Vijayawada-2

# ఐక్య ఉపాధ్యాయ

సంపాదకవర్గం:
మైనేని వెంకటరత్నం
(ప్రధాన సంపాదకుడు)
నాదెళ్ళ సీతారామాచారి
కోడూరు నారాయణరావు
అప్పారి వెంకటస్వామి
మోతుకూరు నరహరి

సంపుటి 4 జూన్ 1978 సంచిక 6

## సంపాదకీయం

# ఎవరికి మీ ఓటు?

1978 జులై 9వ తేదీ ఇంకెంతో దూరానలేదు.

విద్యారంగం అస్థిర విధానాలతో, అర్థంపర్థంలేని ధోరణులతో కొట్టుమిట్టాడుతూ తీవ్రసంక్షోభాన్ని ఎదుర్కొంటున్న నేటి స్థితిలో, ఉద్యమవాణిని స్థిరసంకల్పంతో శాసనమండలిలో ప్రతిధ్వనింపజేయగల ప్రతినిధుల్ని ఎన్నుకోవాల్సిన రోజు దగ్గరపడింది.

తీపిమాటలకు తేనె కబుర్లకు లోబడక, అదిరింపులకు బెదిరింపులకు లొంగక, కుల మత ప్రాంతీయ పక్షపాతాలకు, పాక్షిక ప్రలోభాలకులోనుగాక, తాము న్యాయమని నమ్మిన అభిప్రాయాన్ని నిర్భయంగా, నిశ్చింతగా ప్రకటించాల్సిన తరుణం నేడు ఆసన్నమయింది.

లభించిన శాసనమండలి సభ్యత్వాన్ని గుత్తాధికారంగా భావిస్తూ, ఆ పదవిని స్వార్థప్రయోజనాల సాధనకు వాడుకొంటున్న వారికి తెలంగాణా ఉపాధ్యాయవర్గం గుణపాఠం చెప్పాల్సినసమయం నేడు సమీపించింది.

మాకుతెలుసు....చైతన్యవంతమైన తెలంగాణా ఉపాధ్యాయ వర్గం సరయిన సమయంలో సరయిన తీర్పు ఇస్తుందని.

విద్యారంగాన్ని కలవరపరుస్తున్న ప్రభుత్వ విధానాల్ని ఐక్య ఉద్యమంద్వారా ఎదుర్కొంటూ, శాసన మండలిలో ఉద్యమ వాణిని ప్రతిధ్వనింపగల నిస్వార్థ కార్యకర్తల్ని నేడు మనం ఎన్నుకోవాల్సి వుంది.

ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అవతరణే ప్రజాసంఘాల చరిత్రలో ఓ చారిత్ర కావసరంకాగా ఖాజీపేట సదస్సు ప్రాంతీయ భేదాల్ని అధిగమించిన ఓ ముఖ్యఘటనకాగా ఖమ్మం మహాసభ అంతకంటెమించిన మూలమలుపుకాగా, ప్రస్తుత ఎన్నికల్లో ఐక్య ఉద్యమ అభ్యర్థి నెగ్గటం మరింత ఉత్సాహాన్నీ ఉత్తేజాన్నీ, ఉద్యమ వ్యాప్తినీ సాధించే ప్రముఖ చారిత్రక సంఘటన కాగలదు.

అందుకే వేతన స్తంభన, నిర్బంధ రిటైర్‌మెంటు, పనిగంటల పనిదినాల పెంపుదల, నెలల తరబడి జీతాలకు నోచుకోని ఎయిడెడ్ టీచర్ల దీనస్థితి, పంచాయితీరాజ్ టీచర్లయెడ చూపే వివక్షతలను వ్యతిరేకిస్తూ అన్ని మేనేజిమెంట్ల, అన్ని కేటగిరీల ఉపాధ్యాయ వర్గ సంక్షేమానికి, వృత్తిభద్రతకు అత్యవసర పరిస్థితిలో సైతం వివిధ పోరాట కార్యక్రమాల్ని నిర్వహించి, మొన్న మొన్ననే రాష్ట్రవ్యాపిత ధర్నా పోరాటాన్ని నడిపి పీడితోపాధ్యాయుల పక్షాన దృఢదీక్షతో అన్నిపరీక్షాసమయాలలో మొనగాడుగా నిలబడిన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పీడితోపాధ్యాయుల సేవకు అంకితమైన శ్రీ జి. లక్ష్మయ్యగారిని తూర్పు నియోజకవర్గంలో బలపరుస్తున్నది.

ఆయన నీతి నిజాయితీలకు, నిస్వార్థ సేవకు, చిత్తశుద్ధికి పేరెన్నికగన్న ప్రముఖ కార్యకర్త.

గర్వింపదగిన గత చరిత్ర గలవారు.

ఐక్యోద్యమానికి అంకితం కాగలనని ప్రతిన చేసిన కార్యకర్త.

కాన చైతన్యవంతమైన తెలంగాణా తూర్పు నియోజక వర్గానికి చెందిన ఓటర్లు ఉచితానుచితాలను తేల్చి తుప్పునూ ధూళినీ ఎగరగొట్టి విచక్షణతో సరయిన తీర్పు ఇవ్వగలరని విశ్వసిస్తున్నాం.

పీడితోపాధ్యాయుల ప్రతినిధిగా శ్రీ జి. లక్ష్మయ్యగారికి మీ మొదటి ఓటు ఇచ్చి గెల్పింపవలసిందిగా అభ్యర్థిస్తున్నాం.

## వీళ్ళేనా ప్రతినిధులు?

— శ్రీ యం. సుందరయ్య
వరంగల్ జిల్లా.

ఓట్లేసిన పంతుళ్ళకు–తిట్లూ దీవెనలిచ్చి
ఓటు హక్కులేని వాళ్ళు–గేటుదాటి రావద్దని
ఎయిడెడ్, పంచాయితీల–పంతుళ్ళు పంతుళ్ళకాదని
తరిమికొట్టు వినాయకులు

— వీళ్ళేనా ప్రతినిధులు?

కాళ్ళగడ్డాలబట్టి–ఓట్లుపొంది సీట్లుగెల్చి
గోటు దీలు సీటు చూపి–ఖుషీనిషాల్లో మునిగి
ఎన్నుకొన్న పంతుళ్ళను–ఎరగనట్టు నటియించే
ఓట్లరోజు కన్పించే

— వీళ్ళేనా ప్రతినిధులు?

పంచాయత్ రాజ్యంలో–పావనులము మేమంటూ
ప్రభుత్వ పంతుళ్ళంతా–పాపాత్ములు పొమ్మంటూ
ఎయిడెడ్ పంతుళ్ళంతా–ఎందుకు కొరగారంటూ
ఎగిరిపడే వినాయకులు

— వీళ్ళేనా ప్రతినిధులు?

★

# శ్రీ లక్ష్మయ్యగారిని గెల్పించండి!

## హైదరాబాద్ సమావేశంలో శాసనమండలి సభ్యుల ఉద్బోధ

పదవతరగతి, ఇంటర్మీడియట్ స్పాట్ వేల్యుయేషన్ జరుగుతున్న సందర్భంగా 8-5-78 న అలియా జూనియర్ కాలేజీలో ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. యు. టి. యఫ్. నాయకులు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు హాజరైన ఆసమావేశానికి నగరశాఖ అధ్యక్షులు శ్రీ పి. భాస్కరశర్మ అధ్యక్షత వహించారు. గాలి దుమారం, వర్షం వచ్చినా గణనీయ సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరయ్యారు. రాష్ట్రకార్యదర్శి శ్రీ యం. నరహరి స్వాగతం పలికారు.

### శ్రీ యం. జె. యం. ఉద్బోధ

శాసన మండలి సభ్యులు శ్రీ యం. జె. మాణిక్యారావు శ్రీ లక్ష్మయ్యగారి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఇలా అన్నారు. శ్రీ లక్ష్మయ్య నాకు విద్యార్థి, మిత్రుడు, సహచరుడు. నిరంతర సేవాభావంతో, త్యాగజీవితంతో ఉపాధ్యాయ సంక్షేమం కోసం కృషి సాగిస్తున్నారు. వేలాది కార్యకర్తలకు ఆదర్శప్రాయంగా ఉద్యమ నిర్వహణలో పాల్గొంటున్నారు. అటువంటి ఉద్యమ కార్యకర్తను శాసన మండలి ఎన్నికలలో అభ్యర్థిగా నిలబెట్టటం సముచితంగా వుంది. 1974లో నన్ను బలపర్చిన యు. టి. యఫ్. ఈనాడు రాష్ట్రవ్యాప్తంగా ప్రబలశక్తిగా పురోగమిస్తున్నది. అటువంటి ఉద్యమం బలపరుస్తున్న శ్రీ లక్ష్మయ్యగారిని నియోజకవర్గంలోని ఉపాధ్యాయ సోదరులంతా మొదటి ఓటిచ్చి అఖండవిజయం చేకూర్చాలని ఉద్బోధించారు.

### శ్రీ మాధవరావుగారి విజ్ఞప్తి

శాసనమండలి సభ్యులు శ్రీ యం. మాధవరావు జూనియర్ లెక్చరర్ల వేతనాల విషయంలో, తాత్కాలికభృతి (ఇన్‌టరం రిలీఫ్) ఇవ్వటం విషయంలో ప్రభుత్వ తాత్సారాన్ని, నిర్లక్ష్యాన్ని గర్హించారు. అలాగే వేలాది ఎయిడెడ్ టీచర్లు ప్రభుత్వ విధానాలవల్ల బానిసలుగా చూడబడుతున్నారని, దారిద్ర్యానికి గురిచేయబడుతున్నారని, అంతేగాక వివిధ కేటగిరీలకు చెందిన అనేక ఉపాధ్యాయులు సమస్యలతో దినదినం సతమతమౌతున్నారని, ఈవిధంగా విద్యావ్యవస్థలో అసమానతలను సృష్టిస్తున్న ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా యు. టి. యఫ్. నిలబడి పోరాడుతున్నదని, ఆ పోరాటంలో భాగంగా శాసనమండలి ఎన్నికల్లో యు. టి యఫ్. శ్రీ లక్ష్మయ్యగారిని బలపరుస్తున్నదని, ఆయన విజయం ఐక్య ఉద్యమ విజయమని, ఉపాధ్యాయులందరి విజయమని ఉద్ఘాటిస్తూ ఆయనకు మొదటి ఓట్లిచ్చి దిగ్విజయం చేకూర్చవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

అభ్యర్థి శ్రీ లక్ష్మయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యా పరిష్కారానికి మార్గం ప్రాంతీయ, కేటగిరీ వారీ సంఘాల్ని నిర్మించటం కాదనీ, విభజించి పాలించే ప్రభుత్వ విధానాలకు, ఎత్తుగడలకు మోసపోకుండా సమైక్య ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవాలనీ, యు టి.యఫ్ బలపరుస్తున్న తనను శాసనమండలి ఎన్నికల్లో గెల్పించి తోడ్పడవలసిందిగా అర్థించారు. తనకు శుభాకాంక్షలందిస్తూ అండదండగా నిల్చిన పెద్దలకు కృతజ్ఞతలు తెల్పారు.

# బహుపరాక్!

యం. సుందరయ్య.

యం. యల్. సి. ఎన్నికలొచ్చె - పంతులయ్యా
నీవూ - ఏమరు పాటొదలాలయ్యా - పంతులయ్యా
మంత్రం, దొరలందరితోటీ - పంతులయ్యా
మనపై - మహావత్తిడి తెస్తారయ్యా - పంతులయ్యా
కుల, మత, ప్రాంతీయ భేదాల్ - పంతులయ్యా
వాళ్ళు - రెచ్చగొట్టి పిచ్చి రేపుదురు - పంతులయ్యా
ఏరుదాటి తెప్పలు కాల్చే - పంతులయ్యా
వాళ్ళు - ఎగనామం పెడతారయ్యా - పంతులయ్యా
ఓటుహక్కు నిలబెట్టాలీ - పంతులయ్యా
మనమూ - యోగ్యతనే గుర్తించాలీ పంతులయ్యా!

★

రాష్ట్ర సంఘాధ్యక్షులు శ్రీ కె. నారాయణరావు, కార్యదర్శి యం. నరహరి ఎన్నికల ప్రచారాన్ని సమీక్షించి పీడితోపాధ్యాయుల అండతో ఆదరాభిమానాలతో శ్రీ లక్ష్మయ్యగారి విజయం తథ్యమని కార్యకర్తలు ఎన్నికల రంగంలో తీవ్ర కృషి సాగించాలని ఉద్బోధించారు.

# శ్రీ జి. లక్ష్మయ్యగారి ఎన్నికల కార్యాలయం ప్రారంభోత్సవం

## ఉత్తేజకరంగా జరిగిన ఊరేగింపు

వరంగల్‌లో యు. టి. యఫ్. ఆధ్వర్యాన ఉద్యమ క్లాసులు జరిగిన సందర్భంగా మే 16 సాయంత్రం సుమారు 200 మంది ఊరేగింపుగా వెళ్ళి చౌరస్తాలో గల శ్రీ జి. లక్ష్మయ్యగారి ప్రధాన ఎన్నికల కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. శ్రీ కె. నారాయణరావు ( యు. టి. యఫ్. అధ్యక్షులు ) జయజయధ్వానాల మధ్య కార్యాలయాన్ని ప్రారంభించారు.

క్రమశిక్షణతో సాగిన ఆ ఊరేగింపు అగ్రభాగంలో యు.టి. యఫ్. పతాకాలతో రాష్ట్ర సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీ నారాయణరావు, శ్రీ వెంకటస్వామిగార్లు నాయకత్వం వహించి నడిచారు. ఆ వెనుక శాసన మండలి ఎన్నికల్లో యు.టి.యఫ్. బలపరుస్తున్న శ్రీ జి. లక్ష్మయ్య, శ్రీ ఎన్. జ్ఞానయ్యగార్లు నడిచారు. మహోత్సాహంగా సాగిన ఆఊరేగింపు తమ అభ్యర్థులను గెలిపించాలనే నినాదాలతోపాటు, ధరలు తగ్గించాలి, నిరుద్యోగం పోగొట్టాలి, నిరక్షరాస్యత నిర్మూలించాలి, ఉద్యోగులందరికీ బోనస్ ఇవ్వాలి, మధ్యంతరసాయం ప్రకటించాలి, సమగ్ర విద్యాబిల్లు ప్రవేశపెట్టాలి, కార్మిక కర్షక ఉపాధ్యాయ ఉద్యోగి విద్యార్థి సమైక్యత వర్ధిల్లాలి! అవినీతి నశించాలి మొదలైన నినాదాలు పట్టణ ప్రజల్ని విశేషంగా ఆకర్షించాయి. వరంగల్ పట్టణ చరిత్రలోనే ఉపాధ్యాయులకు చెందిన ఇట్టి ఊరేగింపు అపూర్వమని పలువురు ప్రశంసించారు. తర్వాత జరిగిన బహిరంగసభలో అభ్యర్థులిద్దర్నీ బలపరుస్తూ పలువురు ప్రసంగించారు.

# కథలు గేయాలు!

సీరియల్‌-4

# అభినవ నీతిచంద్రిక

(బ్రెయిన్‌వాష్)

——మైనేని వెంకటరత్నం

ఆరోజు "డిమాండ్స్ డే"

పట్టణం నలుమూలల నుంచీ సాయంత్రం అయిదు గంటలయేసరికల్లా యన్.జి.ఓ.లు, ప్రాథమికోపాధ్యాయులు, హైస్కూలు టీచర్లు, కాలేజీ లెక్చరర్లు, తెల్లచొక్కా కార్మికులంతా ఓ చైతన్య స్రవంతిలా నిర్ణయించుకొన్న కేంద్రానికి చేరుకోసటం మొదలెట్టారు.

రోజూ చైతన్యసదన్‌కి చేరే శాస్త్రి.... చౌదరీ.... జాన్.... లోకయ్య.... అంతా ఆమహావాహినిలో కలిసిపోయారు.

ఒక్కో వర్ష బిందువూ వాగులుగా - వంకలుగా మారి మహా ప్రవాహమైపోయినట్టు పెద్దగుంపు పోగయింది.

"ధరలు తగ్గించాలి !"

"జీవనవ్యయ సూచికతోపాటు జీతాలు పెంచాలి !"

"నెలల తరబడి జీతాలందక బాధపడుతున్న మా ఓర్పును పరీక్షకు పెట్టవద్దు !"

"మధ్యంతర సాయం వెంటనే అందించాలి !"

"అందరికీ బోనస్ ఇవ్వాలి !"

"ఉపాధ్యాయ ఉద్యోగి సమైక్యత వర్థిల్లాలి !"

—కోర్కెల ప్లేకార్డులతో, వివిధ సంఘాల బ్యానర్లతో ఊరేగింపు బయలుదేరింది.

బ్రతుకు పోరాటంలో విసిగి వేసారిన మధ్యతరగతి ఉద్యోగులు గతిలేక బజారున పడి గొంతెత్తి అరుస్తున్నారు. సంఘటిత శక్తితో ముందుకు సాగుతున్నారు. తమ నికృష్ట స్థితిని ప్రజా దృష్టికి తెస్తున్నారు.

ఆ ఊరేగింపును చూస్తూ....కూడలుల్లో గుమికూడిన జనం రకరకాల వ్యాఖ్యానాలు చేయటం మొదలెట్టేరు.

"కష్టజీవులంతా ఒక్కటే !" చెమట తుడుకుకొంటూ, గాజు కళ్ళల్లో కాంతి నింపుకొంటూ చూస్తూ నిలబడ్డాడు ఓ రిక్షావాలా.

"ఓర్పుకు కూడా ఓ హద్దుంది ఎన్నాళ్ళని అణిగి మణిగి ఉంటారు !" సానుభూతి చూపేడు పెన్షన్ ఇంకా శాంక్షన్‌గాని ఓ రిటైర్డు ఉద్యోగి.

"ఈ ఊరేగింపులో మనం కూడా చేరితే బాగుండును !" ఉత్సుకత వెళ్ళబుచ్చాడు పట్టభద్రుడైన ఓ నిరుద్యోగి.

'వీళ్ళకి ఇదో ఆటయిపోయింది. రౌతు మెత్తనయితే గుర్రం మూడు కాళ్ళతోనే నడుస్తుందట !' గుర్రుమన్నాడు ఓ ఛోటా నాయకుడు....గారపళ్ళు బయటబెట్టి.

'పెంచు.... పెంచు అంటే ఎంతదాకని పెంచుతారు. గవర్నమెంటు దగ్గర డబ్బుండొద్దూ ? మక్కెలిరగదంతేసరి' దానికి తాళం వేశాడు....అప్పుడే మసాలా అట్టుతిని....బ్రేవ్‌మని త్రేన్పుతూ.... హోటల్‌నుండి బయటికి వచ్చిన ఓ భూస్వామి.

'జీతాలు పెరగ్గానే....ఆ మర్నాడే ధరలూ పెరుగుతాయి.... వీళ్ళకేమిటి లాభం ?' సూత్రీకరించాడు ఓ పెట్టుబడిదారీ అర్థిక శాస్త్రవేత్త.

"ధరల్ని అదుపులో పెడితేసరి :" జవాబిచ్చాడు అప్రక్కనే నిలబడిన ఓ యువకుడు.

"అది దోపిడీ వ్యవస్థలో అసంభవం !" తన నిశ్చయాన్ని వెల్లడించాడు ఓ అతివాద నాయకుడు.

——ఇలా ఆ ఊరేగింపు జనాన్ని ఆలోచనల్లో ముంచి.... చర్చల్లోకి దింపింది. ఉద్యోగవర్గాల్లో విపరీత సంచలనాన్ని రేకెత్తించింది.

అరాత్రి పార్కులో జరిగిన పెద్ద బహిరంగసభలో అన్ని పార్టీల నాయకులు....ఉద్యోగుల కష్టనిష్ఠురాలకు తమ సానుభూతి వెల్లడించారు. తోడ్పాటుప్రకటించారు. ఆ సభకు అధ్యక్షతవహించిన విష్ణుశర్మ 'సంఘటిత పోరాటమేసమస్యా పరిష్కారానికి మార్గమని యీ సమైక్యతను ఇంకా ముందుకు తీసుకుపోవల్సిందనీ' ఉద్బోధించాడు.

* * *

ఇక్కడ ఇంత గొడవ జరుగుతుంటే ఒంటికంటి శంభులింగానికి మాత్రం యిదేమీ పట్టలేదు.

అతనికి కావల్సింది ఓట్లు.... ఆ వేటకై బయలుదేరాడు హంగుదారుల్ని వెంటేసుకొని.

ఇంతకీ అతను ఆ నెల చివర జరగబోయే శాసనమండలి ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఓ అభ్యర్థి.

అతను అధికార పక్షానికి చెందిన ఓ జేబు సంఘ నాయకుడు.

ఉద్యోగులంతా 'ధర్నా'అంటే అతను 'ఊరేగింపు'అంటాడు.

అందరూ 'సమ్మె' నిర్ణయానికివస్తే అతను 'సంప్రదింపులు' అంటాడు.

అందరితో కలవటంకాదు అతనికికావల్సింది. మందిలోకలిస్తే పేరా....ఊరా! అతనికి కావల్సిందల్లా స్వార్థం.... వ్యక్తిగత పలుకుబడి!

— తీరా ఉద్యోగుల ఆందోళనఫలించి ప్రభుత్వం లొంగివస్తే ఆదరా బాదరా రాజధానికి పరుగెత్తుకెళ్ళి అగ్రపీఠాన్ని అధిరోహిస్తాడు. విలేఖరుల్ని సమావేశపరచి అంతాతన ప్రభావమే అయినట్లు ప్రకటనల మీద ప్రకటనలు ఇస్తాడు. వాటిని తెల్లవారేసరికి తాటికాయలంత అక్షరాల్లో ప్రకటిస్తాయి పత్రికలు. దానితో కావల్సినంత ప్రచారం.

ఉద్యమం పల్లెల్నీ, పట్టణాల్నీ ఊపివేయటం చూసి శంభులింగం యధాప్రకారం పత్రికలకు ఓ ప్రకటన ఇచ్చాడు.

"ఉద్యోగులు శాంతంగా ఉండాలట !

తాను వాళ్ళ కోర్కెల్ని ముఖ్యమంత్రికి నివేదించాడట !

ఆయన వాటిని పరిష్కరించటానికి సుముఖంగా ఉన్నాడట!

అది ఆందోళనకు తగిన అదను కాదట !

ఆ భారమంతా తనమీద పెట్టాలట !"

ఆ ప్రకటన చదవగానే "మళ్ళీ వచ్చాడు సైంధవుడు ....

కళ్యసారథ్యమేగా ఇతగాడి పని" పొయిలో పిల్లి లేవని ఓ ఉద్యోగి విరసించాడు.

"ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మ!" అసహ్యం వెళ్ళబుచ్చాడు మరో ఉద్యోగి

ఆ విషయమే చర్చకు వచ్చింది చైతన్య సదన్‌లో.

లోకయ్య శంభులింగం కథ పురాణంలాగా చెప్పేడు సహచరులందరికీ.

అతనూ తనూ ఒకే స్కూల్లో పనిచేశారట పదిహేనేళ్ళ క్రితం

స్కూల్లో అందరూ సంఘంలో చేరేరట.... ఒక్క శంభులింగం తప్ప.

'అందరికీ జీతాలు పెరిగితే నాకూ పెరుగుతాయి. నాకెందుకూ సంఘం?' అన్నాట్ట సభ్యత్వం చేర్పటానికి వచ్చిన సంఘకార్యకర్తతో

మూడునెలల నుంచి జీతాలురాకపోతే ధర్నా చేద్దామన్నారట టీచర్లు.

'మంత్రాలకు చింతకాయలు రాలతాయా.... ఎందుకొచ్చిన గొంతునొప్పి?' సంతకం పెట్టి.... ఇంటికి వెళ్ళి సుష్టుగా తిని గుర్రు కొట్టాడట ఆ రోజు.

సమ్మె చేశారట టీచర్లు

"అమ్మో.... ద్రోహం.... తిరుగుబాటు! అంటూ తానొక్కడే బడికి వెళ్ళాడట!

తీరా ఉపాధ్యాయ సంఘటితశక్తి ఫలితంగా జీతాలు పెరగ్గానే అందరికంటె ముందు బిల్లు చేయించుకోటానికి ఎగబడ్డాడట!

అటు పెంచే అధికారులకు గురట;

ఒళ్ళో ఉండేది పదినిమిషాలేనట! ఎప్పుడూ వాళ్ళచుట్టూ ప్రదక్షిణాలేనట:

అందుకే అతని ఏరియర్లూ..... లీవులూ అందరికంటేముందు శాంక్షన్ అయ్యేవట!

పైరవీయే అతని కార్యక్రమమట!

అధికారులకు అంతరంగికుడు. కావటంతో క్రమంగా ఉద్యోగాలు కావల్సినవాళ్ళూ అవసరమైన పనులున్నవాళ్ళూ అతనిచుట్టూ చేరటం మొదలెట్టారట!

వచ్చిన ఛాన్స్‌ని లాభసాటిగా ఉపయోగించుకోవటం మొదలెట్టేడట.

ఉచితంగా చేస్తే ఏం బాగుంటుందని....పనినిబట్టి రేటుఏర్పరచాడట.

అందులో సగం దేవునికీ - సగం పూజారికీ

ఆ విధంగా బొజ్జతోపాటు సంపాదన పెరిగి పెద్దదై.... ఇంతితై....వటుడింతయై అన్నట్టు ప్రముఖ లీడర్ అయ్యాట్ట!

అప్పుడిచ్చాట్ట మొదటి ప్రకటన పత్రికలకు.

'టీచర్లకు రాజకీయాలు పనికిరావు. వాళ్ళసంఘం 'ఎర్ర' మయమౌతున్నది. కాన జాతీయ సంఘం స్థాపించి.... దేశభక్తి నూరిపోయా'లన్నాడట ఆ ప్రకటనలో.

ఇంకేముంది.... మంగళ వ్యాద్యాలమధ్య.... మంత్రుల ఆశీర్వచనాలమధ్య ఆ సంఘానికి ప్రారంభోత్సవం జరిగిందట!

ఆ సంఘానికి శంభులింగమే అధ్యక్షుడయ్యాడట!

"ఆ తర్వాత ఓ విచిత్రం జరిగింది.... ఏమిటో తెలుసా?" అక్కడిదాకా చెప్పి ఓ క్షణం ఆగేడు లోకయ్య.... సహచరుల ముఖాల్ని పరికిస్తూ.

అందరిలో తహతహ....సస్పెన్స్.

"అ.... ఏమీ లేదు.... ఉపాధ్యాయ దినోత్సవం రోజున ఆదర్శోపాధ్యాయుడుగా జాతీయ అవార్డ్ వచ్చింది శంభులింగానికి"

ఆ విచిత్రంవిని అంతా నోళ్ళుతెరిచారు ఓ క్షణం.

"అతనూ శంభులింగం!" కథ ముగించి....

"ఆ తర్వాత యం.యల్.సి. కూడా అయ్యాడు!" అంటూ భరతవాక్యం పల్కాడు లోకయ్య ఆ పురాణకథకు.

* * * *

శంభులింగం ఎన్ని కుంటికాళ్ళు అడ్డంపెట్టినా సమ్మె దిగ్విజయంగా సాగింది.

ప్రభుత్వం సంఘ నాయకుల్ని సంప్రదింపులికి పిల్చింది.

అక్కడా అందరికంటెముందు శంభులింగం మళ్ళీ ప్రత్యక్షం.

ఎలాగైతేనేం ఆ సంప్రదింపులు ఫలించి ఉద్యోగులకోర్కెలు తీర్చటానికి ముఖ్యమంత్రి సమ్మతించాడు.

కాని మళ్ళీ ఓ విచిత్రం జరిగింది.

ఆ ఫలితాన్ని శంభులింగమే సాధించాట్ట!

ప్రజాప్రభుత్వం, ప్రజల సేవకే గాబట్టి వాళ్ళ కోర్కెల్ని తీర్చిందట!

అదంతా తన కృషి ఫలితమేనట!

—అర్థరాత్రి పత్రిక ఆఫీసులకి ఫోను చేసి చెప్పేడు శంభులింగం.

ఆ పత్రికల్లో సంఘనాయకుల ప్రకటన చివర ఎక్కడో ఓ మారుమూల ఉంటే....శంభులింగం ప్రకటన మొదటి పేజీలో తాటికాయలంత అక్షరాల్తో వచ్చింది.

"హారా.... శంభులింగం!" ముక్కుమీద వేలేసుకొని ఉద్విగ్నులయ్యారు ఉద్యోగులు.... ఆ విచిత్రం చూసి.

* * *

"ఏ చాణక్యుడయినా....ఏ విచిత్రంజరిగినా మనం గ్రహించాల్సిన పరమార్థం ఒక్కటే:

"సంఘటిత శక్తి జయిస్తుంది!

న్యాయానికి విజయం తప్పదు!"

ఇటువంటి శంభులింగం కథలు మనకు కొత్తగాదు. శతకోటి లింగాల కథల్లో ఇదొకటి! రాబందుల్ని చూశారా? శవాల్నితిని తెగ బలుస్తాయి.

కాని ఒక్క గాలివానదెబ్బకు అటువంటివన్నీ గోవిందా!

ఆ ఝంఝామారుతాన్నే మీరు సృష్టించాలి:

—అంటూ కర్తవ్యబోధ చేసి ఆరోజు ఉపదేశం ముగించాడు విష్ణుశర్మ.

## శ్రీ యస్. జ్ఞానయ్యగారికి మద్దతునిస్తూ యు. టి. యఫ్. ప్రకటన

యు. టి. యఫ్. రాష్ట్ర కార్యవర్గ విస్తృత సమావేశం 15-5-78 న వరంగల్‌లో సమావేశమై, పశ్చిమ తెలంగాణా ఉపాధ్యాయ నియోజకవర్గంలో శ్రీ జ్ఞానయ్యగార్కి మద్దతు ప్రకటిస్తూ తీర్మానించింది. దానిని ఆ సందర్భంలో జరిగిన ఉద్యమ తరగతులకు వివిధ జిల్లాలనుండి హాజరైన ప్రతినిధుల సభలో ప్రకటించి హర్షధ్వానాల మధ్య అందరి ఆమోదాన్ని పొందటం జరిగింది.

# యు.టి.యఫ్. అధ్వర్యాన వరంగల్‌లో ఉపాధ్యాయ ఉద్యమ తరగతులు

తెలంగాణా జిల్లాల ఉపాధ్యాయ కార్యకర్తల చైతన్య ప్రదీప్తికోసం యు.టి.యఫ్. ఆధ్వర్యాన వరంగల్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 1978 మే 16, 17, 18 తేదీలలో ఉద్యమ తరగతులు అపూర్వంగా నిర్వహింపబడ్డాయి.

పే కమీషన్ రిపోర్టులు, నూతన శాస్త్రీయ ప్రత్యామ్నాయ విద్యా విధానం, ఉపాధ్యాయ ఉద్యమచరిత్ర, పెన్షన్ సమస్యలు శాసనమండలి ఎన్నికలు, ప్రిఫరెన్షియల్ ఓటింగుపద్ధతి మొదలగు విషయాలు సవివరంగా తరగతుల్లో బోధింపబడ్డాయి. ప్రతివిషయం పై బోధనానంతరం చర్చలు నిర్వహింపబడ్డాయి శ్రీయుతులు కె. నారాయణరావు, ఎ. వెంకటస్వామి, యం. వెంకటరత్నం డి. రామిరెడ్డి. జి. లక్ష్మయ్యగార్లు ఆచార్యులుగా వ్యవహరించారు. శ్రీ జి. లక్ష్మయ్య ప్రిన్సిపాల్‌గా ఉద్యమ తరగతులు నిర్వహింపబడ్డాయి. వివిధ జిల్లాలనుండి 160 మంది ప్రతినిధులు ఈ తరగతుల్లో పాల్గొన్నారు. వారిలో మహిళలు కూడా పాల్గొనటం విశేషం. చర్చల్లో పాల్గొని ఉద్యమ కార్యక్రమాలలో తమ సంసిద్ధతను ప్రకటించటం మరింత ప్రశంసనీయం.

వరంగల్ పట్టణ యు.టి.యఫ్. శాఖ భోజన, వసతి సదుపాయాలు సమకూర్చింది. శ్రీ వై.జి. శౌరయ్య అధ్వర్యాన శ్రీయుతులు కేశవరావు, సూర్యనారాయణ, చక్రపాణి, లక్ష్మీనారాయణ, మొదలగు ఉపాధ్యాయ కార్యకర్తలు యస్. యఫ్. ఐ. వలంటీర్లు మూడు రోజులూ అహర్నిశలూ కృషిచేసి తరగతుల దిగ్విజయానికి తోడ్పడ్డారు.

## ప్రారంభోత్సవ సభ

తెలంగాణా తూర్పు, పశ్చిమ ఉపాధ్యాయ నియోజకవర్గంలో శాసనమండలికి ఎన్నికలు జరుగబోయే తరుణంలో యీ ఉద్యమ తరగతులు జరిగాయి. యు.టి.యఫ్ బలపరిచే శ్రీ జి. లక్ష్మయ్య గారి విజయానికి తూర్పు నియోజకవర్గంలో ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్న పలువురు కార్యకర్తలు తరగతులకు రావటంతో ఎన్నికల వాతావరణం కొత్తరూపు దిద్దుకొన్నది.

ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించిన శ్రీ కె. నారాయణరావు పశ్చిమ నియోజకవర్గంలో కూడా శ్రీ ఎన్. జ్ఞానయ్య గార్ని యు.టి.యఫ్ బలపరుస్తున్నట్టు ప్రకటించటంతో ప్రతినిధులు హర్షధ్వానాలతో దాన్ని ఆమోదించారు. శ్రీ జ్ఞానయ్య ఉద్యమ తరగతుల్ని ప్రారంభిస్తూ "తనను బలపరచటానికి యు.టి.యఫ్ నిర్ణయించి నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. సమైక్య ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకుపోవటానికి తమ సంసిద్ధత తెల్పారు. పిదప శ్రీ యస్. సీతారామాచారి సందేశమిచ్చారు. కేవలం ఆశయాలుంటేనే చాలదని ఆచరణ కూడా కావాలని, అన్నిరకాల అగ్ని పరీక్షలకు తట్టుకొని యు.టి.యఫ్ చెన్నుపాటి అడుగుజాడలో పురోగమిస్తున్నదని కార్యకర్తలు కృత దీక్షతో శ్రీ లక్ష్మయ్య, జ్ఞానయ్యగార్ల విజయానికి కృషిచేయాలని ప్రబోధించారు. శ్రీపి.సి. రాఘవరావు, శ్రీ నరేంద్ర (యస్.యఫ్ ఐ) సందేశాలిచ్చారు.

ఈ ఉద్యమ తరగతుల ఫలితంగా కార్యకర్తల్లో ఉత్సాహోత్తేజాలు ఇనుమడించటమేగాక తమ అభ్యర్థుల విజయం నిశ్చయమనే ఆత్మ విశ్వాసంలో తగు కార్యక్రమం తీసుకొని తమ తమ ప్రాంతాలకు తిరిగి వెళ్ళటం జరిగింది.

# వార్తాప్రపంచం

## అప్పుచేసి.... !

స్వాతంత్ర్యం వచ్చిన నాటినుండి మనపవిత్ర భారత దేశం ప్రపంచ దేశాలనుండి అప్పు తీసుకొన్న మొత్తం తొమ్మిది వేల కోట్ల రూపాయలు మాత్రమేనట!

దానిలో ప్రపంచ బ్యాంకూ, అమెరికా ఇచ్చింది ఎక్కువ మొత్తమట!

—అయితే ఆ'అప్పు' వలన మనకు దొరుకుతున్నది పప్పు గాదు! చేతికి చిప్ప!

## ఎంత పురోగతి !

ఇటీవల తీసిన లెక్కల ప్రకారం మనపుణ్య భూమ్మీద 'ఉద్యోగాలు మాకుకావాలోచ్' అని ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజిలో తమ పేర్లు నమోదు చేయించుకున్న వాళ్ళసంఖ్య కోటిదాటిందట!

వారిలో నిరుద్యోగ విద్యావంతుల సంఖ్య 57 లక్షల చిల్లరట!

| | |
|---|---|
| వాళ్ళలో మళ్ళీ మెట్రిక్యులేట్స్ | 30 లక్షల 84 వేలట! |
| అండర్ గ్రాడ్యుయేట్లు | 14 లక్షల 70 వేలట! |
| గ్రాడ్యుయేట్లు | 10½ లక్షలట! |
| పోస్టుగ్రాడ్యుయేట్లు | 97 వేలు మాత్రమేనట! |

పేర్లు నమోదు చేయింకోనివారు మరికొన్ని కోట్లు ఉండవచ్చట! అహ ఏం సంపద! ఎంత పురోగతి!

## మేధావుల వలస

మన దేశంలో ఒక డాక్టర్ తయారుకావటానికి 3 లక్షల 52 వేల రూపాయలు ఖర్చవుతుందట!

అలాగే సైంటిస్టు తయారీకి 2 లక్షల 64 వేలు ఖర్చవుతుందట!

ఇంజనీరు అవటానికి 2 లక్షల 65 వేలు ఖర్చట!

ఇదే అమెరికాలోఅయితే దాదాపు 2½ రెట్లు ఖర్చవుతుందట!

భారతదేశాన్నుండి వలస వెళ్ళిన ప్రతి ఒక డాక్టర్ వలన అమెరికాకు 55 లక్షల 22 వేలు లాభం చేకూరుతున్నదట!

ఈ విధంగా 1970 లో ఇండియాలాంటి వర్ధమాన దేశాల నుండి, అభివృద్ధిచెందిన అమెరికాలాంటి దేశాలకు వలస పోవటం వల్ల, ఆదేశాలకు 366 కోట్ల 20 లక్షల డాలర్లు, అంటే 2929 కోట్ల 60 లక్షల రూపాయల మేరకు లాభం సమకూరిందట!

మరి అమెరికా ఈ మేధావుల్ని ఊరికే రానిస్తుందనుకొంటున్నారా?

కోట్ల లాభసాటి వ్యాపారమాయె! ఇంకా ఇంకా రానిస్తుంది ....ఎంతమందినైనా రానిస్తుంది. దేకటానికి దానిపొట్టయితేగా!

### శాసన మండలి ఎన్నికలలో

# ఓటింగు, కౌంటింగు విధానం

ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో 90 మంది సభ్యులుంటారు. వారిలో ఉపాధ్యాయులు 8 మందిని ఎన్నుకోవాలి. వారిలో సర్కారు జిల్లాలనుండి నలుగురూ, రాయలసీమ జిల్లాలనుండి ఇద్దరూ, తెలంగాణాజిల్లాలనుండి ఇద్దరూ ఎన్నుకోబడతారు. సభ్యుల కాలపరిమితి ఆరేండ్లు వుంటుంది. రెండేండ్ల కొకసారి ఒక్కొక్క ప్రాంతంలో ఎన్నికలు జరుగుతాయి.

ప్రస్తుతం తెలంగాణా ప్రాంతంలో 78జులై 9న జరుగనున్న ఎన్నికలలో ఖమ్మం, వరంగల్, నల్గొండ,ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల (తూర్పు) నియోజకవర్గంనుండి ఒకరిని, మహబూబ్‌నగర్, మెదక్, జంటనగరాలు, హైదరాబాద్‌జిల్లాల (పశ్చిమ) నియోజకవర్గంనుండి మరొకరిని ఓటర్లు ఎన్నుకోవాల్సివుంది.

**ఓటర్లు ఎవరు ? :** మూడేండ్లు సర్వీసుగల్గి సెకండరీ పాఠశాలలస్థాయికి తగ్గని అన్ని హైస్కూళ్ళు, జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు, ఐ.టి.ఐ., తదితర విద్యాసంస్థలలోని ఉపాధ్యాయులంతా ఓటర్లవుతారు. సెకండరీ స్థాయికి దిగువగల ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ స్కూళ్ళ టీచర్లకు ఓటింగుహక్కు లేదు. (ఈ హక్కుకోసం యు టి యఫ్. పోరాడుతున్నది)

**ఓటు చేసేపద్ధతి :** బ్యాలట్ పేపరులో పోటీ చేస్తున్న అభ్యర్థులందరి పేర్లు ఆంగ్లాక్షర వరుసక్రమంలోఉంటాయి. ఎందరు పోటీచేస్తే అన్నిఓట్లూ ప్రతి ఓటరుకు ఉంటాయి. ఓటరు తాను ఎవరు గెలవాలని భావిస్తాడో ఆ అభ్యర్థి పేరు కెదురు గదిలో **1** అని వేయాలి. ఒకవేళ ఆ అభ్యర్థి గెలవకపోతే ఆ తర్వాత ఎవరు గెలవాలని భావిస్తాడో అతని పేరుకెదురుగా **2** అంకె వేయాలి. ఇలా తన అభీష్టానుసారం **3, 4, 5, 6** అని ఎందరు అభ్యర్థులుంటే అన్ని ఓట్లు వేయవచ్చు. ఇలా ఓటరు ప్రిఫరెన్షియల్‌గా అన్ని ఓట్లు అందరికి వేస్తేనే యీ ఎన్నికల విధానానికి న్యాయం జరుగుతుంది.

**ఓటింగులో తీసుకోవలసిన జాగ్రత్తలు :** పోలింగు ఆఫీసర్ ఇచ్చిన పెన్సిల్‌తో మాత్రమే అంకెలు గుర్తించాలి. స్వంత కలంగాని, పెన్సిల్‌గాని ఉపయోగించరాదు. 1, 2, 3, 4, 5, 6 ఇలా అరబిక్ అంకెలు మాత్రమే వేయాలి. రోమన్ అంకెలు I, II వేయుటగాని, రైట్ (మార్క్) గుర్తించుటగాని చేయరాదు అలాగే 'ఒకటి, రెండు' అని అక్షరాలలో వ్రాయరాదు. 1 వేసి ఇక గుర్తించుట మానివేయవచ్చు. అలాగే 1,2,3 గుర్తించి మానవచ్చు. అంతేగాని 1 గుర్తించకుండా 2 గాని 3 గాని వేయరాదు. పైజాగ్రత్తలు తీసుకోని ఓట్లు మురిగిపోతాయి. (ఇంతకు పూర్వం జరిగిన ఎన్నికల్లో చాలా ఓట్లు ఈ జాగ్రత్తలు తీసుకోనందున చెల్లకుండా పోయాయి)

**ఓట్లు లెక్కించే విధానం :** పోలయిన ఓట్లలో సగం మించి మొదటి ఓట్లువస్తేనే ఏఅభ్యర్థి అయినా నెగ్గినట్లు ప్రకటించబడతాడు. ఉదాహరణగా 10 వేల ఓట్లు పోలయిన వనుకొందాం. అప్పుడు గెలిచినట్టు డిక్లేర్ చేయాలంటే 5001 ఓట్లు రావాలి. అయితే ఆ ఓట్లు రాకపోతే, అవి వచ్చేదాకా ఎలిమినేషన్ ప్రాసెస్‌పై ప్రిఫరెన్షియల్ పద్ధతిలో లెక్కించి డిక్లేర్‌చేస్తారు.

**ఎలిమినేషన్ ప్రాసెస్-ప్రిఫరెన్షియల్ పద్ధతి :** తూర్పు తెలంగాణా నియోజక వర్గంలో 10, 500 ఓట్లు పోలయిన వనుకుందాం. నల్గురు పోటీచేస్తున్నారనుకుందాం. గెలవటాని' రావలసిన ఓట్లు 5,251 పోలయిన ఓట్లలో 500 ఓట్లు ఓటర్ల అజాగ్రత్త వలన మురిగి పోయినవనుకుందాం. ఇక మిగిలినవి 10 వేల ఓట్లు.

**మొదటి లెక్కింపు :** చెల్లిన ఓట్లలో ఎవరెవరికి 1 గుర్తింపబడి మొదటి ఓట్లు వేయబడ్డాయో వాటిని వారికి విడదీసి లెక్కిస్తారు. ఆ ప్రకారం లెక్కిస్తే ఎ = 2500, బి = 2000, సి = 3200, డి = 2300 వచ్చాయనుకుందాం. మొదటి లెక్కింపులో ఎవరికీ గెలవటానికి రావలసిన 5,251 రాలేదు. అందుకని ఎలిమినేషన్ ప్రాసెస్ ప్రారంభమౌతుంది.

**రెండవ లెక్కింపు :** ఇప్పుడు అందరికంటె ఫస్ట్ ఓట్లు తక్కువ వచ్చిన "బి"ని ఎలిమినేట్ చేసి ఆ 2000 మంది ఓటర్లు తమ బ్యాలట్ పేపర్లలో "2" ఎవరెవరికి వేశారో విడదీసి అవి వారికి కల్పుతారు. అవి "ఎ"కి 500 "సి"కి 400 "డి"కి 900 కలిశాయనుకొందాం (200 మంది రెండవ ఓటు ఎవరికీ గుర్తింపలేదు. అందుకని అవి మురిగాయి)

| అప్పుడు అవి కల్పగా | మొదటిఓట్లు | | రెండవఓట్లు | | మొత్తం |
|---|---|---|---|---|---|
| ఎ | 2500 | + | 500 | = | 3,000 |
| సి | 3200 | + | 400 | – | 3,600 |
| డి | 2300 | + | 900 | = | 3,200 |

— ఇప్పుడు కూడా సగానికి మించి ఎవరికీ రాలేదు.

**మూడవ లెక్కింపు :** తిరిగి మిగిలినవారిలో తక్కువ వచ్చిన "ఎ" ని ఎలిమినేట్ చేస్తారు అతనికి 2500 మొదటి ఓట్లు 500 రెండవ ఓట్లు వచ్చాయి. మొదటిఓట్లు వేసిన 2500 మంది తమ బ్యాలట్ పేపర్లలో "2" ఎవరికి వేశారో చూసి వాటిని ఆయా అభ్యర్థులకు కలుపుతారు. అంతటితో ఆగక రెండవ ఓట్లు వేసిన 500 మంది తమ బ్యాలట్ పేపర్లలో "3" ఎవరికి వేశారో వాటిని కూడా ఎవరివి వారికి కలుపుతారు. అలా కల్పగా క్రింది విధంగా వచ్చాయనుకొందాం.

| | | | రెండవఓట్లు | | మూడవఓట్లు | | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| సి | = | 3600 + | 600 | + | 100 | = | 4300 |
| డి | = | 3200 + | 1500 | + | 150 | = | 4850 |

(ఇప్పుడు ఎవరికీవేయనందున రెండవఓట్లలో 400, మూడవ ఓట్లలో 250 మురిగిపోయాయి)ఈసారి కూడా సగానికిపైగా ఎవరికి ఓట్లురాలేదు.

**నాల్గవ లెక్కింపు :** ఇప్పుడు ఇద్దరిలో తక్కువ వచ్చిన 'సి'ని ఎలిమినేట్ చేస్తారు. అతనికి 3200 మొదటి ఓట్లు

600 రెండవ ఓట్లు 100 మూడవ ఓట్లు వచ్చాయి. పైవిధంగానే మొదటి ఓట్లలో రెండవ ఓట్లు, రెండవ ఓట్లలో మూడవ ఓట్లు, మూడవ ఓట్లలో నాల్గవ ఓట్లు 'డి'కి కల్పుతారు.

$$\text{డి} = 4850 + \frac{\text{రెండవఓట్లు,}}{250 +}\ \frac{\text{మూడవఓట్లు,}}{100 +}\ \frac{\text{నాల్గవఓట్లు}}{55} = 5255$$

(ఇప్పుడుకూడా చాలామంది 2, 3, 4 గుర్తింపలేదు)

—ఇప్పుడు పోలయిన ఓట్లలో సగానికిపైగా ఓట్లువచ్చాయి గాన 'డి' నెగ్గినట్లు డిక్లేర్ చేస్తారు.

అప్పటికీ సగానికిపైగా రాకపోతే మెజారిటీ ఓట్లతోనెగ్గినట్లు ప్రకటిస్తారు.

గమనిక : చూశారా ప్రిఫరెన్షియల్ ఓటింగులో 1,2, 3,4 అన్నిఓట్లకు ఎట్టిప్రాధాన్యత వున్నదో, ఈ లెక్కింపులో ప్రతి సందర్భంలోనూ కొందరు ఓట్లు గుర్తింపక మురగ బెట్టిన విషయం గమనిస్తే, వారి ఓటుహక్కు ఎలావృధా అయిందోస్పష్టమవుతుంది.

కాన ప్రతి ఓటరూ తమ అభీష్టానుసారం అభ్యర్థులందరికీ 1, 2, 3, 4 ప్రిఫరెన్స్ ఇస్తేనే యీ ఎన్నిక విధానానికి న్యాయం జరుగుతుందనీ, ఓటు హక్కు వృథా గాకుండా పోతుందనీ యీ సందర్భంగా ఓటరు మహాశయులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం.

## ఓట్ల లెక్కింపు పట్టిక

మొత్తం ఓట్లు = 12,000, పోలయిన ఓట్లు = 10,500, చెల్లని ఓట్లు = 500, చెల్లిన ఓట్లు = 10 000

| క్ర. సం | అభ్యర్థి పేరు | మొదటి లెక్కింపు<br>1వ ఓట్లు | రెండవ లెక్కింపు<br>బి. ఎలిమినేషన్<br>2వ ఓట్లు = మొత్తం | మూడవ లెక్కింపు<br>ఎ. ఎలిమినేషన్<br>2వ ఓట్లు, 3వ ఓట్లు = మొత్తం | నాల్గవ లెక్కింపు<br>సి. ఎలిమినేషన్<br>2వఓట్లు, 3వఓట్లు, 4వఓట్లు = మొత్తం |
|---|---|---|---|---|---|
| 1. | ఏ | 2500 + | 500 = 3000 | — | — |
| 2. | బి | 2000 | — | — | — |
| 3. | సి | 3200 + | 400 = 3600 | 600 + 100 = 4300 | — |
| 4. | డి | 2300 + | 900 = 3200 | 1500 + 150 = 4850 | 250 + 100 + 55 = 5255 |
| మురిగినవి | | 500 | 200 | 400 250 | 2950 500 45 |

## శ్రీ లక్ష్మయ్యగారి విజయానికి వరంగల్ జిల్లా కార్యకర్తల దృఢదీక్ష

వరంగల్, కేంద్ర ఎన్నికలకార్యాలయంలో శ్రీ కె. మాధవ రావు అధ్యక్షతన జిల్లా నలుమూలలనుండి వచ్చిన 30 మంది కార్యకర్తలు సమావేశమయ్యారు. జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. మల్లయ్య ఎన్నికల ప్రచారాన్ని సమీక్షించారు. పిదప శ్రీ మైనేని ఎన్నికలలో విజయానికి, ఉద్యమవ్యాప్తికి తోడ్పడే వివిధ అంశాలు వివరించారు. చర్చల్లో పలువురు పాల్గొని ప్రచార తీవ్రతకు తగు సూచనలుచేశారు. శ్రీ లక్ష్మయ్యగారి విజయానికి దృఢసంకల్పాన్ని వెల్లడిస్తూ పనివిభజన చేసుకొని ప్రచారం క్రమబద్ధంగా మరింత తీవ్రం చేయటానికి నిర్ణయించుకోవటం జరిగింది.

## కేంద్ర ఎన్నికల సమన్వయకమిటీ

తూర్పు తెలంగాణా ఉపాధ్యాయ నియోజక వర్గంలో యు. టి. యఫ్. బలపరిచే శ్రీ జి. లక్ష్మయ్యగారి ఎన్నికల ప్రచారానికి యీ క్రింది ఎన్నికల సమన్వయ కమిటీ ఏర్పడింది.

రాష్ట్ర యు టి యఫ్. ప్రధానకార్యదర్శి శ్రీ ఎ. వెంకటస్వామి ఆ కమిటీ కన్వీనర్‌గాను, సహాయ కన్వీనర్‌లుగా శ్రీ మైనేని వెంకటరత్నం, ఆర్. రాఘవయ్యగార్లు, కమిటీసభ్యులుగా శ్రీయుతులు యన్. సీతారామాచారి, పి. వి. సుబ్బరాజు, పి. బి ముత్తారావు, కె. భద్రయ్య, టి. అంజిరెడ్డి డి. రామిరెడ్డి, కె. తిరుపాలు, యస్. ఆర్. పోలిసెట్టి, యం. నరహరి, పి. సత్యనారాయణగార్లు, రాష్ట్రసంఘంనుండి ఎన్నికయ్యారు.

ఖమ్మంజిల్లా : శ్రీ పి. సత్యనారాయణ, (కన్వీనర్) శ్రీ ఆర్. పురుషోత్తంరావుగార్లు నల్గొండజిల్లా : శ్రీ పి. కృష్ణమూర్తి (కన్వీనర్) శ్రీ వి. బంగారయ్య, పి. సుబ్బారావుగార్లు.

వరంగల్‌జిల్లా : శ్రీ యం. లక్ష్మీనారాయణ (కన్వీనర్) జి. మల్లయ్య, పి. చక్రపాణి, వై. జి. శౌరయ్య, యం. సుదర్శన్, పి. సి. రాఘవరావుగార్లు.

కరీంనగర్‌జిల్లా : శ్రీ వి. కృష్ణమూర్తి (కన్వీనర్) సి. హెచ్. వెంకయ్యగారు.

ఆదిలాబాద్‌జిల్లా : శ్రీ పి. మధుసూదనాచారి (కన్వీనర్) శ్రీ వి. సుబ్బారావు యం. వీరారెడ్డి, సి. మాణిక్‌ప్రభుగార్లు

నిజామాబాద్‌జిల్లా : శ్రీ పి. అమరేశ్వరరావు (కన్వీనర్) ఎ. పూర్ణచంద్రరావు, ఎ. వి. సుబ్బారావు, ఆర్. నర్సారెడ్డిగార్లు ఎన్నికయ్యారు.

## శ్రీ లక్ష్మయ్యగారి విజయానికి వివిధ ప్రాంతాల్లో విస్తృత దళప్రచారం

పాఠశాలలకు వేసవి శలవులిచ్చినా, ఆయా ప్రాంతాల్లో వ్యక్తిగతంగా ఓటర్లను కలిసి శ్రీ లక్ష్మయ్యగారికి మొదటి ఓట్ల నభ్యర్థిస్తూ మే మాసమంతా విస్తృత దళప్రచారం జరిగింది. ఎక్కడికి వెళ్ళినా, ఎవరిని కలిసినా అపూర్వాదరణ కన్పించటంలో కార్యకర్తలు ఇనుమడించిన ఉత్సాహంతో కాలినడకనా, సైకిళ్ళమీదా,

# మనము మన ఆరోగ్యము



## కాలటంవల్ల పడినగాయాలు (BURNS)

శ్రీ యం. రామారావు, ప్రజావైద్యశాల, విజయవాడ-2

(ఏప్రియల్ సంచిక తరువాయి)

చికిత్స : బట్టలకు నిప్పు అంటుకొన్నప్పుడు వెంటనే నేలమీద పడవేయాలి. దానివల్ల ముఖం, మెడ కాలకుండా ఉండటమే గాక, శరీరంలో కొంతభాగమైనా పూర్తిగా రక్షింపబడుతుంది.

వేడి చమురు బట్టల మీద పడినప్పుడు తడిసిన బట్టల్ని వెంటనే తొలగించాలి. శరీరంలో 10 శాతం కాలినప్పుడు, ముఖం, మెడ చేతులు కాలిన సందర్భంలోను రోగిని ఆస్పత్రిలో చేర్చవలసి వుంటుంది.

కొద్దిగా కాలిన సందర్భంలో బొబ్బలెక్కితే వాటిని స్టెరిల్ చేసిన సూదితో పొడిచి లోపలి ద్రవం పోయేట్టుచేయాలి. తర్వాత పూతమందుతో తడిపిన 'గేజ్'తో కట్టుకట్టాలి. కట్టు తడిసిపోకపోతే నాల్గయిదు రోజులు అలాగే ఉంచటం మంచిది.

ఆసుపత్రిలో చేర్చిన తర్వాత ఒంటిమీదనున్న బట్టలుగానీ, బయట కట్టిన కట్లుగానీ తీసివేసి గాయాలను శుభ్రం చేయాలి. ముందుగా ఎంత శాతం చర్మం కాలిందో నిర్ధరించాలి. పెద్దవాళ్ళల్లో 18 శాతం కాలినా, చిన్నవాళ్ళల్లో 12 శాతం కాలినా వెంటనే సలైన్ ప్రారంభించాలి. ప్లాస్మాగానీ, Dentram గానీ వాడటం మంచిది. Deep Burns ఉన్నప్పుడు రక్తంకూడా ఇవ్వవలసి ఉంటుంది.

కాలిన భాగానికి చికిత్స చేయటంలో ముఖ్యలక్ష్యం క్రిములు చేరకుండా చీముపట్టకుండా నివారించటం. తద్వారా త్వరగా మానటానికి అవసరమైన పరిస్థితులు సృష్టించడం. ఈ లక్ష్యాలకు గాయాలకు కట్లు కట్టటంద్వారాను కట్లు లేకుండా (OPEN METHED) గాలితగిలేట్టువుంచి పూతమందులు వాడటంద్వారాను దీన్ని సాధింపవచ్చు. సఫ్రోమైసిన్, ప్యురాసిన్, బిట్నాలన్ లాంటి పూతమందులు వాడవచ్చు.

కట్టు కట్టకుండా వైద్యం చేసేప్పుడు కాలినభాగంపై బెరడులాగా ఏర్పడుతుంది. Suferficial Burns లో ఇది ఎండి 10-14 రోజులలో ఊడిపోతుంది. Deep Burns ఉన్న దగ్గర ఇది ఆలస్యం గావచ్చు. అలాంటప్పుడు బెరడు కత్తిరించివేసి Skin graft వేయటం మంచిది. అది వేసేందుకు గాయం చీము పట్టకుండా శుభ్రంగా ఉండటం అవసరం.

Skin graft అంటే ఆరోగ్యంగా ఉన్న చర్మంలోని కొన్ని పొరల్ని కత్తితో వేరుచేసి యీ గాయంపై వేసి కట్టుగడతారు. వారం రోజుల తర్వాత కట్టు తీసేప్పటికి ఆ చర్మం గాయంపై అతుక్కుపోతుంది.

పదిరోజుల్లో గాయం మానిపోతుంది. Skin graft పైకట్టు కట్టటానికి సెఫ్రోమైసిన్ అయింట్ మెంట్ పూయబడిన గేజ్ శ్రేష్ఠము.

కాలిన భాగం చీముపట్టకుండా మొదటి వారం రోజులు పెన్సిలిన్ వాడితే సరిపోతుంది Deep Burns హెచ్చుగాఉన్నప్పుడు అవి చీముపట్టి అకస్మాత్తుగా రోగిఆరోగ్యం క్షీణింపవచ్చు. అప్పుడు Gentamycine 8 గంటల కొకసారి 40-50 మి.గ్రా చొప్పున వాడటం అవసరం.

కాలిన గాయాలు మానేంతవరకు ఎక్కువ మాంసకృత్తులు గల ఎక్కువ (2000) కాలరీల శక్తినీయగల ఆహారం ఇవ్వటం అవసరం. ఆసుపత్రిలో మిగిలిన రోగుల నుండి వేరుగా వుంచడం, పొడిగా చల్లగా వుండే వాతావరణంలో వుంచటంవల్ల కొత్తగా infection రాకుండా నివారింపవచ్చు. ★


ప్రతి కార్యకర్త చేతిలో ఉండవలసినది

నిబంధనావళి, పాలసీ స్టేట్ మెంట్ సరిక్రొత్త ముద్రణ

**చెన్ను పాటిఫోటో, దేశభక్తిగేయం, పతాక గేయాలతో ఆకర్షణీయంగా ముద్రింపబడింది**

వెల : 0-50

ప్రధాన కార్యదర్శి,
ఆం. ప్ర. ఐక్యోపాధ్యాయ ఫెడరేషన్
అకులవారివీధి, విజయవాడ-2.


అందిన ప్రయాణసాధనాలన్నిటిద్వారా మండుటెండల్లో కూడా అనేక వ్యయప్రయాసలకోర్చి మారుమూలలకు వెళ్ళి ఓటర్లను కలుసుకోవటం జరిగింది.

రాష్ట్ర కార్యదర్శి శ్రీ యం. నరహరి, హైదరాబాద్‌జిల్లా శాఖ కార్యవర్గ సభ్యులు శ్రీ టి. సోమేశ్వరశర్మ మే 19 నుండి 22 తేదీ వరకు వరంగల్ జిల్లాకు చెందిన జనగాం తాలూకా ఖిలాషాపురం, నారాయణపురం, నిడిగొండ, నవాబుపేట, లింగాల ఘనపురం మొదలగు గ్రామాలను సైకిళ్ళపై తిరిగి పలువురు ఉపాధ్యాయుల్ని కలుసుకొని శ్రీ లక్ష్మయ్యగారిని గెలిపించవలసిందిగా కోరేరు. ఈ పర్యటనలో శ్రీ మధుసూదన స్వామిగారు విశేషంగా తోడ్పడ్డారు.

అలాగే శ్రీ జి. లక్ష్మయ్య (అభ్యర్థి) మే 23న శ్రీయుతులు పి. సత్యనారాయణ, సుదర్శన్, కృష్ణమూర్తి, జి. మల్లయ్య మొదలగు కార్యకర్తలతో కలిసి దోర్నకల్‌లో పలువురు ఉపాధ్యాయుల్ని కలిసి ఓట్లనభ్యర్థించారు. తర్వాత 24, 25 తేదీలలో శ్రీ జి. మల్లయ్యగారి నాయకత్వాన ఒక దళం, శ్రీ సుదర్శన్ నాయకత్వాన మరొకదళం మహబూబాబాద్, మరిపెడ, నరసంపేట, జనగాం ప్రాంతాల్లో వివిధ విద్యాలయాలకు చెందిన ఓటర్లను కలిసి ఓట్లనభ్యర్థించారు.

మే 19 నుండి వారంరోజులపాటు శ్రీ పి. అమరేశ్వరరావు నాయకత్వాన శ్రీయుతులు వై. యల్. నారాయణ, కె. నారాయణరావు, పట్టాభిరామయ్య, పి. రామకృష్ణయ్య, వెంకటాద్రి, ఎ. వి. సుబ్బారావు, వెంకటరత్నం మొదలగు కార్యకర్తలు నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ పట్టణాలను, తాలూకాలను పర్యటించి వందలాది ఓటర్లను కలిసి శ్రీ లక్ష్మయ్యగారి విజయానికి తోడ్పడవలసిందిగా కోరటం జరిగింది. ★

# తూర్పుతెలంగాణా ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలు

## ఎన్నికల ప్రణాళిక

—విద్యారంగాన్ని సమూలంగా సంస్కరించాలి.

—ఉపాధ్యాయుల ఆర్థిక సాంఘిక పరిస్థితి అభివృద్ధి పరచాలి.

—పంచాయతీరాజ్ నుండి విద్యను వేరుచేసి అన్ని విద్యాసంస్థలను చట్టబద్ధమైన విద్యాబోర్డులకు అప్పగించాలి.

—యు.జి.సి. వేతనాలు జూనియర్ కాలేజీలతో సహా అధ్యాపకులందరికీ అమలు పరచాలి.

—శాస్త్రీయ ప్రాతిపదికపై పేరివిజన్ జరగాలి.

—గత పే కమిషన్‌ల అమలులో జరిగిన అసంబద్ధాల్ని సవరించాలి.

—ప్రాథమికోపాధ్యాయులకుగూడా ఓటుహక్కు యివ్వాలి.

### ముందుమాట

స్వాతంత్ర్యంవచ్చి 31 సంవత్సరాలైనా పరాయి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బానిస విద్యావిధానం గుణాత్మకంగా మారలేదు. విద్యారంగం నిత్యప్రయోగాలకు గురవుతున్నది. పాలకవర్గంచే నిర్లక్ష్యం చేయబడుతున్నది.

నేటికీ నిరక్షరాస్యత నిర్మూలింపబడలేదు. కోట్లాదిప్రజలు పొట్టబోడిచినా అక్షరమ్ముక్కలేక అజ్ఞానంలో మునిగిఉన్నారు. రాజ్యాంగంలో పేర్కొన్నవిధంగా 14 సం.ల లోపు పిల్లలందరికి ఉచిత నిర్బంధవిద్య అమలుజరుపబడలేదు. పలువురు బడియీడు పిల్లలు విధిలేక మధ్యలోనే చదువులు మానివేస్తున్నారు. నేటికీ జాతీయ విద్యావిధానం రూపొందింపబడలేదు. మాతృభాషలలో ప్రాథమిక స్థాయినుండి యూనివర్శిటీ స్థాయివరకు విద్యాబోధన జరగటంలేదు.

సామ్యవాద దేశాలలో స్వాతంత్ర్యం లభించిన వెంటనే అన్నిరంగాలకంటె విద్యారంగానికే హెచ్చుమొత్తాలు కేటాయింపబడి స్వల్పకాలంలోనే నిరక్షరాస్యత నిర్మూలింపబడింది. జాతీయ విద్యావిధానం రూపొందించుకొని అన్నిరంగాలలో అప్రతిహతంగా పురోగమిస్తున్నారు.

కాని సోషలిజాన్ని రాజ్యాంగ లక్ష్యంగా పేర్కొన్న మన దేశంలో జాతీయాదాయంలో స్వల్పశాతంమాత్రమే విద్యకు ఖర్చు చేయబడుతున్నది. అదికూడ ప్రాథమిక, సెకండరీ, యూనివర్శిటీ విద్యలకు 3 : 2 : 1 నిష్పత్తిలో ఖర్చుచేయటానికి బదులు వ్యతిరేక దిశలో 1 : 2 : 3 గా ఖర్చుచేయబడుతున్నది. ఈవిధంగా మన విద్యావ్యవస్థ బలహీనపునాదులపై నిర్మింపబడి తరచు సంక్షోభానికి గురి అవుతున్నది.

దీనికితోడు పంచాయత్‌రాజ్ వ్యవస్థకు ప్రాథమిక, సెకండరీ విద్యను అప్పగించటంలో అది మరీ హీనస్థితికి దిగజారింది.

ఈ పరిస్థితి నుండి బయటపడాలంటే పైపై పూతలుగాక విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు రావాలి. సామ్యవాద సమాజాని కనుగుణమైన నూతన శాస్త్రీయ విద్యావ్యవస్థ నిర్మించుకోవాలి.

సమాజంలో ఉపాధ్యాయునికి సముచితమైన గౌరవస్థానం కల్పించుటకు అనుగుణమైన జాతీయ వేతనవిధానం సాధించుకోవాలి.

విద్యారంగంలో రకరకాల సమస్యలతో సతమతమౌతున్న ఉపాధ్యాయుడు రోజురోజుకు పుట్టగొడుగుల్లా లేచే మరిన్ని సమస్యలతో బాధపడుతున్నాడు.

వీటన్నిటిని పరిష్కరించాలంటే పటిష్టమైన ఉపాధ్యాయ సంఘ నిర్మాణం, విరామ మెరుగని సంఘటిత పోరాటం తప్ప మరో మార్గంలేదు. బయట జరిగే ఆ పోరాటాలకు శాసనమండలి సభ్యత్వం ఉద్యమవాణిగా ప్రతిధ్వనించాలి. ఆఉద్దేశ్యంతోనే నేను ఎన్నికలలో పోటీ చేస్తున్నాను.

అన్ని సందర్భాలలో నన్ను బలపరచిన మిత్రుల, సంఘాల ఆదేశ సలహాలమేరకు శక్తియుక్తులా పనిచేయగలనని విన్నవించుకొంటున్నాను. గెల్చినా ఓడినా ఉపాధ్యాయ ఉద్యమానికంకితమై యీ క్రింది ఆశయాల సాధనకు కృషి చేస్తాను.

### పాలసీ సమస్యలు

1. సమసమాజ స్థాపనకు దోహదపడగల శాస్త్రీయ విద్యావిధానాన్ని సాధించుటకు కృషిచేయుట

2. పౌరహక్కుల పరిరక్షణకు, పీడిత తాడిత వర్గాల సంక్షేమానికి జరిగే అన్ని పోరాటాల విజయానికి శాసనమండలి సభ్యత్వాన్నివుపయోగించి కృషిచేయుట

3. ఉపాధ్యాయ, విద్యార్థి, కార్మిక, కర్షక ఐక్యతకు కృషి చేయుట

4. పౌరులందరికీ విద్యాహక్కు, పనిహక్కు రాజ్యాంగ ప్రాథమిక హక్కుల జాబితాలో చేర్చేందుకు కృషి చేయుట

5. పంచాయత్‌రాజ్ నుండి విద్యను వేరుచేసి కొఠారికమీషన్ సిఫారసుల మేరకు అన్ని విద్యాసంస్థలను చట్టబద్ధమైన విద్యాబోర్డుల ఆధీనములోనికి తెచ్చుట

6. యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్‌వలె ప్రాథమిక, సెకండరీ విద్యాగ్రాంట్స్ కమీషన్లను ఏర్పాటుచేయుటకు కృషి చేయుట

7. మేనేజిమెంటు, కేటగిరీ, ప్రాంతీయ వైరుధ్యాలకు అతీతంగా ఉపాధ్యాయులందరి ఆర్థిక, సాంఘిక సాంస్కృతికాభివృద్ధికి, వృత్తిభద్రతకు కృషిచేయుట

8. ఉపాధ్యాయ వృత్తిని సాంకేతిక వృత్తిగా పరిగణించుటకు కృషి జేయుట

9. ఖేర్ కమిటీ సిఫార్సుల మేరకు కేంద్రబడ్జెటులో విద్యకు 10 శాతం రాష్ట్ర బడ్జెటులో 30 శాతం కేటాయింపుకై కృషిచేయుట.

10. ప్రాథమిక, సెకండరీ, కళాశాలల విద్యకు 3 : 2 : 1 నిష్పత్తిలో కేటాయింపుకు కృషి చేయుట.

11. పాఠశాలల భౌతిక పరిస్థితుల మెరుగుదలకు కృషి

చేయుట.

12. పరీక్షా విధానంలో మౌలిక సంస్కరణలకై పాటుబడుట.

13. ఉపాధ్యాయుల రిటైర్‌మెంటు వయసు 60 సం॥లు సాధించుట.

14. ఉపాధ్యాయులకు గూడ బోనసు సాధించుట.

15. మహిళా ఉపాధ్యాయులకు అదనపు ప్రసూతిసౌకర్యాలు, శిశుసంరక్షణ కేంద్రాలు కల్పించుటకు కృషి చేయుట.

16. ప్రభుత్వ ఉద్యోగులకున్న అన్ని సౌకర్యాలు ఎట్టి విచక్షణ లేకుండా ఎయిడెడ్ స్థానిక సంస్థలఉపాధ్యాయులకు గూడ వర్తింపజేయుటకు కృషి చేయుట.

17. సమగ్రవిద్యాబిల్లును ఉపాధ్యాయ సంఘాలసూచనలతో చట్టముగా రూపొందించుటకు కృషి చేయుట.

18. ప్రస్తుత పేస్కేళ్ళలోని అసంబద్ధాలను తొలగించుటకు, శాస్త్రీయమైన వేతనాలుసాధించుటకు కృషి చేయుట.

19. మైనారిటీ భాషల (ఉర్దూమొ॥) అభివృద్ధికి, ఆ భాషల ఉపాధ్యాయుల ప్రత్యేక సమస్యలు తొలగించుటకు కృషిచేయుట

20. అన్ని మేనేజిమెంట్ల ఉపాధ్యాయులకు ప్రమోషన్ అవకాశాలు కల్పించుట.

21. బదిలీలకోడ్ రూపొందించి అక్రమబదిలీలు అరికట్టుట.

22. శనివారాలు పూర్తి శలవు దినాలుగా సాధించుట

23. సమానఅర్హతకు, సమానపనికి, సమానవేతనము ప్రాతిపదికగా అన్నిస్థాయిలలో వేతనములు సాధించుట

24. ప్రతి 5 సం॥ల కొకసారి వేతనాలరివిజన్ జరుగునట్లు కృషిచేయుట

25. అన్నియూనివర్సిటీలలో యం. ఇడి, బియిడి, సెకండరీ గ్రేడ్ కరస్పాండెన్స్, కోర్సులు సాధించుట

26. అన్‌ట్రైండ్ ఉపాధ్యాయులందరికి డెప్యుటేషన్ పద్ధతిపై ట్రయినింగ్ ఇప్పించుట

27. గ్రామీణ ఉపాధ్యాయులకుగూడ ఇంటిఅద్దె అలవెన్సు సాధించుట

28. ఉపాధ్యాయుల పిల్లలకు కాలేజీవరకు ఉచిత విద్యా సౌకర్యం తక్షణం సాధించుట.

29. వయోజన విద్యావ్యాప్తిద్వారా నిరక్షరాస్యత నిర్మూలించుట.

30. 14 ఏండ్ల బడియీడుగలపిల్లలందరికి ఉచిత, నిర్బంధ విద్య సక్రమంగా సాగటానికి, బడులువిడిచి పెట్టకుండా ఉండటానికి, అవసరమైన సామాజిక, ఆర్థిక పరిస్థితుల కల్పనకు పోరాడుట.

## ప్రాథమిక, సెకండరీ విద్యారంగాలు

1. ప్రాథమికోపాధ్యాయులకుగూడ శాసనమండలి ఎన్నికలలో ఓటుహక్కు సాధించుట.

2. ప్రతిగ్రామంలో ఒకప్రాథమిక పాఠశాల ఏర్పాటుకు కృషిచేయుట.

3. ఏకోపాధ్యాయ పాఠశాల పద్ధతి రద్దుచేయుట.

4. ప్రతి 5 కి.మీ. పరిధిలో రెసిడెన్షియల్, అప్పర్‌ప్రైమరీ పాఠశాలలఏర్పాటుకు వాటికితోట, ఆటస్థలము, భవనాలు, పరిశ్రమలు అనుబంధించుటకు కృషి చేయుట.

5. ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి 1:20గా సాధించుట.

6. ప్రతి ఉన్నత పాఠశాలకు భవనము, ఆటస్థలము, లేబరేటరీ. వ్యవసాయ క్షేత్రము, కర్మాగారము అనుబంధించునట్లు కృషిచేయుట.

7. ప్రతి అప్పర్ ప్రైమరీ, సెకండరీ పాఠశాలలకు గ్రేడ్ I గ్రేడ్ II పండితుల నియామకానికి కృషిచేయుట. యు.పి. స్కూలుకు మాధ్యమిక పాఠశాల స్థాయి కల్పించుట.

8. ప్రధానోపాధ్యాయులందరికి నాన్‌వెకేషన్ డిపార్టుమెంటు సౌకర్యాలు కల్పించటానికి కృషిచేయుట.

9. అన్ని కేటగిరీల వారికి సెలక్షన్‌గ్రేడ్, అప్‌గ్రేడ్, ఎడిషనల్ ఇంక్రిమెంట్లు సాధించుట.

10. అన్ని మేనేజిమెంట్లలో ఉపాధ్యాయులకు మొదటి తేదీకి జీతము లిప్పించుట.

## కాలేజీ విద్య

1. రాష్ట్రంలోగల బాల బాలికలందరికి కాలేజీ స్థాయివరకు పూర్తి ఉచిత విద్యా సౌకర్యం కల్పించుట.

2. యూనివర్సిటీ స్థాయివరకు మాతృభాషలోనే విద్యాబోధనను కృషిచేయుట.

3. యు జి.సి వేతనాలు జూనియర్ కాలేజీలతోసహా అందరు అధ్యాపకులకు అమలు జరిపించుట.

4. లెక్చరర్ల సంఖ్యతో నిమిత్తంలేకుండా ప్రతిడిపార్టుమెంట్ హెడ్‌కు యు.జి.సి సూచించిన వేతనాల నమలుపరిచేందుకు కృషి చేయుట.

5. జూనియర్ కాలేజీల త్రిశంకుస్వర్గ పరిస్థితిని తొలగించి, నూతన శాస్త్రీయ విద్యావిధాన పద్ధతిలో +2 స్టేజీకి (ఒకేషనల్ విద్యకు) అనుగుణమైన ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించుట.

## సాంకేతిక విద్య

1. ప్రతిపాలిటెక్నిక్‌కు అనుబంధంగా జూనియర్ టెక్నికల్ స్కూలుస్థాపించుట.

2. సాంకేతిక విద్యకు ఇతోధిక ప్రోత్సాహమిచ్చి, సమాజ అవసరాల్ని తీర్చటానికి అనుగుణంగా రూపొందించుట.

3. అర్హత పొందిన వారందరికి ఉద్యోగ భద్రతకల్పించుట.

4. అప్రంటీస్ షిప్ గ్యారంటీచేస్తూ ఐ.టి.ఐ విద్యార్థులకు ఉద్యోగభద్రత కల్పించుట.

## వైద్యము–ఇంజనీరింగ్

1. దేశావసరాల కనుగుణమైన సంక్షిప్తవైద్య, ఇంజనీరింగ్ కోర్సుల ప్రోత్సహించి ప్రజలకుపయోగించునట్లు చూచుట.

2. తగుజీవనాధారాన్ని, సామాజిక గౌరవాన్ని కల్పించి డాక్టర్లను శాస్త్రజ్ఞులను విదేశాలకు వలస పోకుండా నివారించే పద్ధతుల్ని అమలు జరిపించుట.

## తక్షణ సమస్యలు

1. 1-4-68 కి పూర్వం అరియర్సు సాధించుట

2. రిటైర్‌మెంట్ వయసు 60 సం॥లు సాధించుట

3. 1-3-69 నుండి ఉదార పింఛను పథకం సాధించుట

4. ఎయిడెడ్ టీచర్లకు కుటుంబ సంక్షేమ పథకం అమలు జరిపించుట

## లోకల్ ఫండ్ ఆఫీసర్ కార్యాలయం ఎదుట జూన్ 5న ఖమ్మంజిల్లా శాఖ తలపెట్టిన ధర్నా వాయిదా

ఖమ్మంజిల్లా పరిషత్, వివిధ సమితుల అధికారులు ఉపాధ్యాయుల ఇంక్రిమెంట్లు, పేఫిక్సేషన్ ఏజన్సీఅలవెన్సు, సరెండర్ లీవులు మొదలగు వానిని మంజూరుచేసి, ఉత్తర్వులు జారీచేసి గ్రాంటుకోసం లోకల్‌ఫండ్ ఆఫీసర్, ఖమ్మంకు పంపటం, వారు ఆ గ్రాంటు విడుదల చేయనందున మేనేజిమెంటువారు బిల్లులు చెల్లించకపోవటం జరుగుతున్నది. అంతేగాక సర్వీసు రిజిష్టర్లు, సర్టిఫికెట్లు, ఉత్తర్వుల ఒరిజినల్ కాపీలు మొదలైన వాటితో లోకల్‌ఫండ్ ఆఫీసరుగార్కి అవసరం లేనప్పటికి అవి కావాలనే కుంటిసాకుతో ఉద్దేశపూర్వకంగా గ్రాంటు విడుదలచేయకుండా అనవసర జాప్యం చేస్తున్నారు.

దానిపై జిల్లా యు.టి.యఫ్. శాఖ పలుమార్లు లోకల్‌ఫండ్ ఆఫీసర్‌గార్కి విజ్ఞప్తి చేసినా ఫలితం గల్గనందున జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోవటం జరిగింది. జిల్లాకలెక్టర్ జడ్.పి. అధికారుల్ని లోకల్‌ఫండ్ ఆఫీసర్ని, సంఘ ప్రతినిధుల్ని పిలిపించి 78 మార్చి నెలలో ఒక సమావేశం జరిపారు. ఇకనుండి సక్రమంగా గ్రాంటు విడుదల చేయటానికి లోకల్‌ఫండ్ ఆఫీసర్ ఆ సమావేశములో అంగీకరించారు.

కాని ఆయన తాత్సారవైఖరిలో ఏ మార్పు రాకపోవటంతో మే నెలాఖరుకు సమస్యా పరిష్కారం కానిచో జూన్ 5న ఆఫీసు ఎదుట ధర్నా జరుపగలమని జిల్లాశాఖ లోకల్‌ఫండ్ ఆఫీసర్‌గార్కి మే 20 న నోటీసు ఇచ్చింది.

ఫలితంగా జడ్.పి. మరియు అనేక సమితులకు సంబంధించిన పెండింగ్ గ్రాంట్స్‌లో అత్యధికభాగం రిలీజ్ చేయటం జరిగింది. ఇంకా జడ్.పి.లో కొద్దిమందికి, మధిరసమితి వంటి కొన్ని సమితులలో కొంతమంది టీచర్లకు గ్రాంటు విడుదల కాలేదు. దానిపై జిల్లాశాఖ ప్రస్తుతస్థితి సమీక్షించి 5వ తేదీ జరపాలనుకున్న ధర్నాను తాత్కాలికంగా వాయిదా వేసింది. మిగిలిన పెండింగ్‌గ్రాంట్లు జూన్ నెలాఖరుకు రిలీజ్ చేయకపోతే జులై నెలలో ధర్నా చేయవలసి వస్తుందని ఎ.యి.యల్.యఫ్.కు నోటీసు జారీచేయడం జరిగింది.

**ఆకివీడుసమితి :** కంటక్ట్రిస్ల బకాయి జీతాలు, ప్రమోట్ అయిన బి.యిడి.ల వేతన నిర్ణయం, అదనపు అర్హతలు గల వారికి అదనపు ఇంక్రిమెంట్లు, ఓటర్ జాబితాలు తయారుచేసిన వారికి లీవు క్రెడిట్ మొదలగు సమస్యలపై సమితి యు.టి.యఫ్. శాఖ 2-5-78 న సమితి అధికారులతో చర్చలు జరపగా, వారు స్పాట్ వేల్యుయేషన్ నుండి తిరిగి రాగానే పరిష్కరిస్తామని హామీ యివ్వటం జరిగింది.

కాని నెల గడుస్తున్నా ఆ సమస్యలు అలాగే పెండింగులో ఉన్నవనీ, వాటిని 31-5-78 లోపల పరిష్కరించాలనీ, లేనిచో ఆందోళనా కార్యక్రమం చేపట్టవలసి వస్తుందనీ సమితి అధికారులకు 22-5-78 న సమితిశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీ యస్. ఆశీర్వాదం, శ్రీ జి. రాఘవరాజుగార్లు నోటీసు ఇచ్చారు.

**రాజోలుసమితి** 19-5-1978 న సమితి ఆఫీసులో బి. డి. ఓ; యి. ఓ. గార్ల సమక్షాన సంఘ ప్రతినిధులతో మొత్తం 16 సమస్యలపై సమన్వయ సమావేశంలో చర్చించటం జరిగింది. సీనియరిటీ లిస్టు ప్రకటించి అమలుచేస్తామని, మొదటి తేదీన జీతాలిస్తామని చెప్పటంతోపాటు అన్ని సమస్యల్ని పరిష్కరింపగలమని అధికారులు హామీ యిచ్చారు. సంఘపక్షాన జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. సూర్యనారాయణరాజు, సమితిసంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ కె. సింహాచలం, శ్రీ యస్. రామకృష్ణ రాజు, శ్రీ డి. జనార్ధనరావు హాజరై చర్చల్లో పాల్గొనటం జరిగింది.

## రాజుపాలెం సమితిలో ధర్నా వాయిదా

చిరకాల అపరిష్కృత సమస్యాపరిష్కారానికై 25-5-78న ధర్నా జరుపగలమని గుంటూరుజిల్లా రాజుపాలెం సమితిశాఖ అధికారులకు నోటీసుఇచ్చింది. ఫలితంగా 18-5-78 న అధికారులు సంఘ ప్రతినిధులతో సమితి ఆఫీసులో సమన్వయ సమావేశం ఏర్పాటుచేయటం జరిగింది. దానికి జడ్. పి. సెక్రటరీ, డి. యి. ఓ., సమితి స్పెషల్‌ఆఫీసర్, బి.డి.ఓ, యి.ఓ. అధికారుల తరపున హాజరయ్యారు. యు.టి.యఫ్. తరపున జిల్లాసంఘ అధ్యక్షులు, సమితిశాఖ ఆఫీస్‌బేరర్లు, కార్యవర్గ సభ్యులు హాజరై నోటీసులో ఇచ్చిన 22 సమస్యలపై చర్చలు జరిపి నిర్ణయాలు గైకొన్నారు.

ముఖ్య సమస్యలన్నీ పరిష్కరించి, మిగిలినవాటిని త్వరలో పరిష్కరిస్తామని హామీ యిచ్చిన తర్వాత ధర్నా కార్యక్రమం వాయిదా వేయబడింది.

---

5. జూనియర్‌కాలేజి లెక్చరర్లకు యు.జి.సి.స్కేళ్ల అమలు జరిపించుట
6. సెలక్షన్‌గ్రేడ్లు అన్ని డిపార్ట్‌మెంట్లకు, అన్ని కేడర్లకు వర్తించునట్లు చూచుట
7. అర్హతగల వారందరినీ షరతులు లేకుండా అప్‌గ్రేడ్ చేయించుట
8. పేకమీషన్ రిపోర్టువచ్చేలోగా ఉద్యోగులందరికి 'మధ్యంతరసాయం' (ఇంటీరియం రిలీఫ్) ప్రకటింప జేయుట

### ముగింపు

స్థలాభావంవలన అనేకసమస్యలు పొందుపరచలేక పోయినా, సంఘ సమావేశాల్లోనూ, పర్యటనలలోను నా దృష్టికి వచ్చిన అన్ని సమస్యల పరిష్కారానికి సదా కృషి సాగిస్తున్నాను. భవిష్యత్తులో గూడ కృషి సాగింపగలను. దానికి శాసన మండలిలో రాజీలేని పోరాటం సాగింపగలను. ఎన్నిఅటంకాలు ఎదురైనా ఉపాధ్యాయుల సరసన ఉండి వారి ఆత్మగౌరవ పరిరక్షణకు నిలబడగలనని ఇందుమూలంగా మీకు హామీ యిస్తున్నాను.

అభివందనాలతో
భవదీయుడు

ఖమ్మం,
1-6-78.

జి. లక్ష్మయ్య

---

**వివాహ కానుక :** హైదరాబాద్‌లో చి॥ అమర్‌చంద్, చి॥సౌ॥ నళినీపార్వతుల వివాహం సందర్భాన వరుని తండ్రి శ్రీ కె. సుబ్రహ్మణ్యంగారు (తెనాలి, ఐతానగర్) నగరశాఖకు రు. 30 లు విరాళంగా ఇచ్చారు. ఆ వివాహానికి రాష్ట్ర యు.టి.యఫ్ కార్యదర్శి శ్రీ యం. నరహరి ఆచార్యత్వం వహించారు.

# సి. డి. చెల్లింపులో జరిగిన అక్రమాలు

—శ్రీ కె. నారాయణరావు, ప్రధాన కార్యదర్శి

అమృతలూరు సమితి యు టి యఫ్.శాఖ గుంటూరుజిల్లా

## నిర్బంధపొదుపు–పూర్వాపరాలు

జీవన వ్యయసూచిక ననుసరించి కరువుభత్యం పెంచాలని ఎంతో ఆందోళనచేసి ఉద్యోగులు సాధించుకొన్న కొద్దిపాటి కరువు భత్యంపై నిర్బంధ పొదుపు పథకం (వేతన స్తంభన చట్టం) దుర్మార్గంగా అమలుపరచబడింది.

జి ఓ.యం.యస్. నెం. 8; తేదీ 11–1–1975 ద్వారా ఉద్యోగులకు పెంచిన కరువుభత్యంలో సగభాగం 1–1–75 నుండి పొదుపు పెట్టుటద్వారా యీ నిర్బంధ పొదుపు పథకం ప్రారంభమయింది.

జి ఓ యం.యస్. నెం 370 తేదీ 16–12–19 5లో రెండవ దఫా పెంచిన కరువుభత్యంలో సగభాగంకూడా సి డి.లో జమకట్టబడింది. ఇది 1–1–76 తో (ఫిబ్రవరిలో చెల్లింపబడిన జీతంలో) ప్రారంభమయింది

జి ఓ.యం.యస్. నెం. 428 తేది 29–9–1976 లో మూడవ దఫా పెంచిన కరువుభత్యంలో సగభాగం కూడా సి.డి. క్రింద జమ కట్టబడింది. ఇది 1–10–76తో ప్రారంభమయింది. అనగా అక్టోబరు 76 నెలజీతం (నవంబరు 76న చెల్లించినజీతం)తో ప్రారంభింపబడి ఏప్రిల్ 77 నెలజీతం (మే 77లో చెల్లింపబడింది)తో అంతమయింది ఈరీతిగా నిర్బంధపొదుపు మొత్తం 28 మాసాలపాటు కొనసాగింది.

—పైమూడు ఉత్తర్వులద్వారా పొదుపుపెట్టిన సి. డి. ని రెండు భాగాలుగా వర్గీకరించారు.

1–1–1975 నుండి, జూన్ 76 వరకు గల 18 మాసాలకు చెందిన భాగాన్ని పాతమొత్తమని, జులై 76 నుండి ఏప్రియల్ 77 వరకు గల మాసాలకు చెందిన భాగాన్ని కొత్తమొత్తమని వర్గీకరించారు.

నిర్బంధ పొదుపు చట్టంప్రకారం పాతమొత్తాన్ని 5 సమాన వార్షిక వాయిదాలలో వడ్డీతోసహ తిరిగి ఉద్యోగులకు చెల్లించునట్లు కొత్తమొత్తాన్ని ఆయా ఉద్యోగుల పి. యఫ్. ఖాతాకు వడ్డీతోసహ జమకట్టుటకు ఏర్పాటు జరిగింది.

కాగా 1977 లో ఇందిరా ప్రభుత్వం కేంద్రంలో ఓడిపోయిన తర్వాత అధికారానికి వచ్చిన జనతా ప్రభుత్వం ఎన్నికలవాగ్దానాన్ని కాలదన్ని పాతప్రభుత్వ పదవదిలోనే ఆలోచించి సి డి వాయిదాలను రొక్కరూపంలోగాక బాండ్లరూపంలో చెల్లించాలని నిర్ణయించటం జరిగింది కానిఉద్యోగుల, కార్మికుల ఆందోళన ఫలితంగా ఆ నిర్ణయాన్ని మార్చుకొని మిగిలిన వాయిదాలను రొక్కం రూపంలో చెల్లించటానికి అంగీకరించింది.

## వడ్డీచెల్లింపులో ఆదేశాలు

ఇది ఇలావుండగా లోకల్‌ఫండ్ ఎగ్జామినర్ మరియు పంచాయత్‌రాజ్ ఎక్కవుంట్సు వారి లెటర్ నెం. 44183/10/ 6/74–21 తేదీ 2–4–1975 ద్వారా ఉద్యోగులనుండి సి డి. మినహాయించు అధికారముగల అందరు అధికారులకు, మరియు జడ్. పి. కార్యదర్శులకు యీ క్రింది ఆదేశాలు పంపబడినవి.

(అ) సి. డి. పై సాలుకు 12½ శాతం వడ్డీ ఇవ్వాలి.

(ఆ) ప్రతినెలా ఉద్యోగులనుండి ఆ నెల 10వ తేదీలోగా మినహాయించిన మొత్తాన్ని అనెల 15వ తేదీలోగా రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జమకట్టాలి.

(ఇ) అట్టి మొత్తాంకే పైతెల్పిన వడ్డీవస్తుంది.

(ఈ) ఉద్యోగులనుండి సకాలంలో మినహాయించియు ఆ నెల 15వ తేదీలోగా జమకట్టని మొత్తాంపై అపరాధపు వడ్డీగా 25 శాతం వడ్డీచొప్పున ట్రజరీలో చెల్లించి అట్టిచలానాలను రిజర్వ్‌బ్యాంకుకు పంపాలి.

—ఇవీ ఆదేశాలు.

ఇంత ఖచ్చితమైన ఆదేశాలున్నా చాల కార్యాలయాల్లో, ముఖ్యంగా టీచర్లనుండి మినహాయించిన సి.డి. మొత్తాలకు సరైన లెక్కలు ఈనాటికి లేవు. ఎంట్రీల దగ్గరనుండి, వడ్డీల దాకా అన్నీ అవక తవకలే జరిగినయ్.

నవంబరు 77లో సంభవించిన పెనుతుపాను ఫలితంగా గుంటూరు కృష్ణ ప్రకాశం, నెల్లూరు, ఖమ్మం, విశాఖ, శ్రీకాకుళం ఉభయ గోదావరుల ఉద్యోగులకు సి.డి చెల్లించేట్లు ప్రభుత్వాదేశాలు రావటంతో పై అవక తవకలన్నీ వెలుగులోకి వచ్చినయ్.

చాల ప్రాంతాల్లో ఉపాధ్యాయులు తాము చెల్లించిన మొత్తాలకు దిగుబాట్లు ఉన్నవని కొందరు. వడ్డీ పూర్తిగా రాలేదని కొందరు ఆందోళన పడుట జరిగింది. వారికి తోడ్పడాలనే దృష్టితో మనం చెల్లించిన మొత్తాలు, వాటికి వడ్డీని లెక్కించుటకు ఈ వ్యాసం చివర జంత్రీ ఇవ్వబడింది. దాని ఆధారంతో ఎట్టి మినహాయింపులు లేక తమకు రావల్సిన పూర్తి మొత్తాల్ని తమతమ ప్రాంత యు.టి.యఫ్ శాఖల ద్వారా రాబట్టుకోవలసిందిగా కోరుతున్నాను.

చివర నీయబడిన జంత్రీలో వడ్డీ లెక్కకట్టడానికి 1 రూపాయి నుండి రు. 99 ల వరకుగల మొత్తాల్ని టేబిల్ నెం. 1 లోనూ, రు. 100 లు మొదలు రు. 900 వరకు టేబిల్ నెం. 2 లోను వివరింపబడింది.

## జంత్రీ వివరణ

ఒక ఉపాధ్యాయునకు మార్చి 75లో 16 రూ.లు సి డి. గా మినహాయించారనుకొందాం. అది 10 రు ల పైన ఉన్నదిగాన పదుల స్థానమందలి 10 రు ల లైనువెంట కుడివైపుకు 6 వ స్థానము (10 + 6 = 16 రు)ను చూడగా 0–17 పైసల వడ్డీగా తేలుతున్నది.

అతడు 11 మాసాల్లో చెల్లించిన మొత్తం 11 × 16 = 176 రు.లు అవుతుంది. అప్పుడు ఆ నెలకు వచ్చు వడ్డీ కనుగొనుటకు రెండవ టేబిల్ నందలి 100 లైనువెంట కుడివైపుకు 70 దాకా చూడాలి (100 + 70 = 170) వడ్డీ రు. 1–77 పైసలవుతుంది. మిగిలిన 6 రు.లకు 1వ టేబుల్‌లో చూడాలి. దానికి 0–06 పై. వడ్డీ. అంటే మొత్తం 176రు.లకు వడ్డీ రు 1–83 పైసలన్నమాట. అలాగే అన్నీ సరిజూసుకోవచ్చు. అలా సరిజూసుకొని యు. టి. యఫ్. శాఖలద్వారా దానికి డిమాండు చేయండి. ఉదాహరణకు నా వరకు నేను లెక్క చూసుకోగా పాత మొత్తానికి వడ్డీ రు. 22.71 కొత్త మొత్తానికి రు. 11–03 మొత్తం రు. 33–74 మేనేజిమెంటు ఇంకా యివ్వదేలేదు. ఆ ఉదాహరణ కూడా చివర ఇచ్చాను.

## టేబిల్ నెం. 1

చెల్లించిన సి.డి. మొత్తము సంవత్సరమునకు 12½% చొప్పున నెలవారీ వడ్డీ కట్టుటకు జంత్రీ

| పదుల స్థానము రూపాయలలో | ఒకట్ల స్థానము రూపాయలలో | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | వడ్డీ రూపాయలలో | | | | | |
| | — | 0.01 | 0.02 | 0.03 | 0.04 | 0.05 | 0.06 | 0.07 | 0.08 | 0.09 |
| 10. | 0.10 | 0.11 | 0.13 | 0.14 | 0.15 | 0.16 | 0.17 | 0.18 | 0.19 | 0.20 |
| 20. | 0 21 | 0.22 | 0.23 | 0.24 | 0.25 | 0.26 | 0.27 | 0.28 | 0.29 | 0.30 |
| 30. | 0.31 | 0.32 | 0.33 | 0.34 | 0.35 | 0.36 | 0.38 | 0.39 | 0.40 | 0.41 |
| 40. | 0 42 | 0.43 | 0.44 | 0.45 | 0.46 | 0.47 | 0.48 | 0.49 | 0.50 | 0.51 |
| 50. | 0.52 | 0.53 | 0.54 | 0.55 | 0.56 | 0.57 | 0.58 | 0.59 | 0.60 | 0.61 |
| 60. | 0.63 | 0.64 | 0.65 | 0.66 | 0.67 | 0.68 | 0.69 | 0.70 | 0.71 | 0.72 |
| 70. | 0.73 | 0.74 | 0.75 | 0.76 | 0.77 | 0.78 | 0.79 | 0.80 | 0.81 | 0.82 |
| 80. | 0.83 | 0.84 | 0.85 | 0.86 | 0.88 | 0.89 | 0.90 | 0.91 | 0.92 | 0.93 |
| 90. | 0.94 | 0 95 | 0.96 | 0.97 | 0.98 | 0.99 | 1.00 | 1.01 | 1.02 | 1.03 |

## టేబిల్ నెం. 2

చెల్లించిన సి. డి. మొత్తము

| వందలస్థానము రూపాయలలో | పదులస్థానము రూపాయలలో | 10 | 20 | 30 | 40 | 50 | 60 | 70 | 80 | 90 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | వడ్డీ రూపాయలలో | | | | | |
| 100 | 1.04 | 1.15 | 1.25 | 1.35 | 1.46 | 1.56 | 1.67 | 1.77 | 1.88 | 1.98 |
| 200 | 2.08 | 2.19 | 2.29 | 2.40 | 2.50 | 2.60 | 2.71 | 2.81 | 2.92 | 3.02 |
| 300 | 3.13 | 3.23 | 3.33 | 3.44 | 3.54 | 3.65 | 3.75 | 3.85 | 3.96 | 4.06 |
| 400 | 4.17 | 4.27 | 4.38 | 4.48 | 4.58 | 4.69 | 4 79 | 4.90 | 5.00 | 5.10 |
| 500 | 5 21 | 5.31 | 5 42 | 5.52 | 5 63 | 5.73 | 5 83 | 5.94 | 6.04 | 6.15 |
| 600 | 6.25 | 6.35 | 6.46 | 6.56 | 6.67 | 6.77 | 6.88 | 6.98 | 7.08 | 7.19 |
| 700 | 7.29 | 7.40 | 7.50 | 7.60 | 7.71 | 7.84 | 7.92 | 8.02 | 8.13 | 8.23 |
| 800 | 8.33 | 8.44 | 8.54 | 8 65 | 8.75 | 8.85 | 8.96 | 9.06 | 9.17 | 9.27 |
| 900 | 9.38 | 9 48 | 9 58 | 9.69 | 9.79 | 9.90 | 10.00 | 10.10 | 10.21 | 10.31 |



శ్రీ పి. లోకనాథం

పరిచయం:

## మన చిత్రకారుడు

వీరు వరంగల్ నివాసి. విద్యార్థిదశనుండి చిత్రకళాభినివేశం గలవారు. కాకతీయ కళాసమితి నిర్వహించిన పలు చిత్రకళా పోటీలలో బహుమతులు గెల్చుకొన్నారు. వీరి విద్యార్హత బి. ఎ., బి. ఓ. యల్. ప్రస్తుతం వరంగల్ మాసూమలి ప్రభుత్వోన్నత పాఠశాలలో తెలుగు పండిట్ గా పనిచేస్తున్నారు.

వీరు వరంగల్ ఆర్టు సొసైటీ స్థాపనకు కృషిచేసి, దానికి కార్యదర్శిగా పనిచేశారు. ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా వరంగల్‌లో పెద్ద ఎత్తున చిత్రకళా ప్రదర్శన ఏర్పాటు చేయడంలో వీరి కృషి ప్రశంసనీయమైనది.

హైదరాబాద్‌లో తుఫాను ఉప్పెనపై ఇటీవలన జరిగిన చిత్రకళా ప్రదర్శనలో వీరి చిత్రానికి రాష్ట్ర లలిత కళా అకాడమీ నుండి రు. 700 ల బహుమతి లభించింది. ఈ ప్రదర్శనలో గెలుపొందిన చిత్రంతోపాటు లలితకళా ఎకాడమీ 16వ వార్షికప్రదర్శనలో ప్రదర్శించిన మరో చిత్రాన్ని కూడా ఢిల్లీలో ఏర్పాటైన కళామేళాలో ప్రదర్శించారు. "లోకం" పేరులో "ఐక్య ఉపాధ్యాయ"కు కార్టూను లిచ్చి సహకరిస్తున్నందుకు సంపాదకవర్గం తరపున అభినందనలు తెల్పుతున్నాము.

పాత మొత్తము.

(లెక్కగట్టిన ఉదాహరణ)

| పి.డి.మినహాయించిన నెల | | పాత మొత్తము నెలవారి అసలు | వడ్డీ | క్రొత్త మొత్తము నెలవారి అసలు | వడ్డీ |
|---|---|---|---|---|---|
| మార్చి | 1976 | 18_00 | 0_19 | | |
| ఏప్రిల్ | ,, | 36_00 | 0_38 | | |
| మే | ,, | 72_00 | 0_75 | | |
| జూన్ | ,, | 90_00 | 0_94 | | |
| జులై | ,, | 108_00 | 1_12 | | |
| ఆగష్టు | ,, | 126_00 | 1_31 | | |
| సెప్టెంబరు | ,, | 144_00 | 1-50 | | |
| అక్టోబరు | ,, | 162_00 | 1_69 | | |
| నవంబరు | ,, | 180_00 | 1_88 | | |
| డిశంబరు | ,, | 198_00 | 2_06 | | |
| జనవరి | 1976 | 216_00 | 2_25 | | |
| ఫిబ్రవరి | ,, | 234_00 | 2_44 | | |
| మార్చి | ,, | 280_00 | 2_92 | | |
| ఏప్రిల్ | ,, | 326-00 | 3_39 | | |
| మే | 1976 | 400_00 | 4_17 | | |
| జూన్ | ,, | 446_00 | 4_64 | | |
| జులై | ,, | 492_00 | 5_12 | | |
| ఆగష్టు | ,, | | 5_12 | 46_00 | 0_48 |
| సెప్టెంబరు | ,, | | 5_12 | 92_00 | 0_96 |
| అక్టోబరు | ,, | | 5_12 | 138_00 | 1_43 |
| నవంబరు | ,, | | 5_12 | 184_00 | 1_92 |
| డిశంబరు | ,, | | 5_12 | 230_00 | 2_40 |
| | | 492_00 | 62_35 | 230_00 | 7_19 |
| జనవరిలో చెల్లించిన మొదటివాయిదా | | 98_20 | 31_40 | — | — |
| | | 393_80 | 30_95 | 230_00 | 7_19 |

## ప్రజాకంటకుణ్ణెదిరిస్తూ మధిరలో ప్రతిఘటన

ఖమ్మంజిల్లా, మధిర పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సీరారెడ్డి అఘాయిత్యాలు కొన్నినెలలుగా తారాపథాన్నంటాయి. పౌరుల్ని కొట్టటం, బూతులుతిట్టటం ఆయనకొక సరదా. ఆ అలవాటు ప్రకారం నిష్కారణంగా శ్రీ పుల్లారావు (హైస్కూలు టీచర్) గారిని బూతులుతిట్టి, దౌర్జన్యం చేయటం జరిగింది. దానిపై పట్టణ యు.టి.యఫ్.శాఖ, ఇతర సంఘాలు, రాజకీయపార్టీలు కార్యాచరణ సమితిగా ఏర్పడి పైఅధికారులకు ఈ విషయాన్ని తెల్పుతూ 6_5_77న 'మధిర బంద్'కు పిలుపిచ్చారు. వెంటనే పైఅధికారులు కదిలి 8_5_78న ఆయన్ని బదిలీ చేయటం జరిగింది. ఈ విధంగా ప్రజాకంటకుల్ని ఎదిరించటానికి 'కార్యాచరణ సమితి' రూపంలో ఐక్యంగా నిలబడిన పట్టణ ప్రజానీకాన్ని అభినందిస్తూ పట్టణ యు.టి.యఫ్. శాఖ ఒకప్రకటన చేసింది.

---

కేసవరం సెంటర్ ; నెల్లూరు జిల్లా, కోట సమితి కేసవరం సెంటర్ శాఖ శ్రీ షేర్ మహబూబ్‌భాషా అధ్యక్షతన సమావేశమై అధ్యక్షులుగా శ్రీ వై. సింహాచలం, కార్యదర్శిగా వి. కేశవులు ఎన్నుకొన్నారు.

---

| పి.డి. మినహాయించిన నెల | పాత మొత్తము నెలవారీ అసలు | వడ్డీ | క్రొత్త మొత్తము నెలవారీ అసలు | వడ్డీ |
|---|---|---|---|---|
| బ్రాటోవరు | 393_80 | 30_95 | 230_00 | 7_19 |
| జనవరి 1977 | | 4_10 | 286_00 | 2_98 |
| ఫిబ్రవరి ,, | | 4_10 | 362_00 | 3_77 |
| మార్చి ,, | | 4_10 | 418_00 | 4_35 |
| | 393_80 | 43_25 | 418_00 | 18_29 |
| ఏప్రిల్‌నెలలో చెల్లించిన మొదటి వాయిదా కురదలా మొత్తము | 9_20 | 4_85 | — | — |
| | 384_60 | 38_40 | 418_00 | 18_29 |
| ఏప్రిల్ 1977 | | 4_01 | 474_00 | 4_94 |
| మే ,, | | 4_01 | 530_00 | 5_52 |
| జూన్ ,, | | 4_01 | | 5_52 |
| జులై ,, | | 4_01 | | 5_52 |
| ఆగస్టు ,, | | 4_01 | | 5_52 |
| సెప్టెంబరు ,, | | 4_01 | | 5_52 |
| అక్టోబరు ,, | | 4_01 | | 5_52 |
| నవంబరు ,, | | 4_01 | | 5_52 |
| డిశంబరు ,, | | 4_01 | | 5_52 |
| జనవరి 1978 | | 4_01 | | 5_52 |
| ఫిబ్రవరి ,, | | 4_01 | | 5_52 |
| | 384_60 | 82_51 | 530_00 | 78_43 |
| మార్చి 1978 లో చెల్లించిన మొత్తం | 96_20 | 47_80 | 530_00 | — |
| | 288_40 | 34_71 | నిలవలేదు | 78_43 |
| మార్చి 1978 | | 3_00 | — | — |
| | 288_40 | 37_71 | — | 78_43 |
| ఏప్రిల్ 1978 లో చెల్లించినది | 288_40 | 15_00 | — | 67_40 |
| నిలవ బాకి | — | 22_71 | — | 11_03 |

★



# చెన్నుపాటి భవననిధి

గతనెల రు. 32,120-25

శ్రీ మక్కెన కోటయ్య, ఉలపాడుసమితి ప్రధానకార్యదర్శి 100-00
శ్రీ పి. కృష్ణమూర్తి, నల్గొండజిల్లా శాఖ అధ్యక్షుడు 50-00
శ్రీ యం. నరహరి, హైదరాబాద్‌జిల్లా ప్రధానకార్యదర్శి 10-00
శ్రీ పి. ఆంజనేయులు, కొణితివాడ, ప.గో. జిల్లా
(కుమారుడు చి॥ వెంకటత్రినాథ్, సతీసులోచనల వివాహ సందర్భమున) 10-00
శ్రీ యం.పోతురాజు (నెల్లూరుజిల్లాశాఖ అధ్యక్షుడు)ద్వారా రు.130/-
శ్రీ జి. యల్లయ్య జడ్.పి.హైస్కూలు, సిద్దనకొండూరు 10-00
శ్రీ ఎం. యస్. రామమూర్తి ,, ,, 10-00
శ్రీ యస్. జగన్నాథశర్మ ,, ,, 10-00
శ్రీ ఇ. యస్. సింగరాచార్యులు ,, ,, 10-00
శ్రీ సి.హెచ్. రమణయ్య ,, ,, 10-00
శ్రీ ఎ. రఘురామయ్య ,, ,, 5-00
శ్రీ ఎ. దశరధరామయ్య ,, ,, 5-00
శ్రీ యం. రాఘవరెడ్డి ,, ,, 5-00
శ్రీ వై. రామబ్రహ్మానందరావు ,, ,, 5-00
శ్రీ కె. రామమూర్తి ,, ,, 5-00
శ్రీ పి. రామయ్య ,, ,, 5-00
శ్రీ ఎ. వి. రాఘవరావు ,, ,, 5-00
శ్రీ జె. సుబ్బరామయ్య ,, ,, 5-00
శ్రీ పి. కొండపనాయుడు ,, ,, 5-00
శ్రీ పి. వెంకటసుబ్బయ్య ,, ,, 5-00
శ్రీ సి.హెచ్. కలగయ్య ,, ,, 5-00
శ్రీ యస్. ప్రసాదరావు, ,, కావలి 10-00
శ్రీ డి. భాస్కరరావు ,, ,, 5-00
శ్రీ వి. సుబ్బారావు ,, ,, 10-00
శ్రీ వి. నారాయవుస్వామి, సిద్ధాంతం, ప. గో. జిల్లా ద్వారా 82-00
వీలేటిపాడు సెంటర్ 30-00
పి.యస్.యి.యస్. పేకేరు 10-00
,, అయితంపూడి 10-00
సిద్ధాంతం సెంటర్ 32-00
శ్రీయుతులు వై. వెంకటేశ్వరరావు, జి. రాఘవరాజు, యస్. ఆశీర్వాదంగార్ల ద్వారా టి.ఎ. సెంటర్, జువ్వలపాలెం విరాళాలు రు. 126/-
శ్రీ యం. సుబ్బరాజు, పి.యస్.యి.యస్. ఏలూరుపాడు 10-00
శ్రీ పి. వెంకట్రాజు ,, 3-00
శ్రీ యం. పాండు రంగారావు ,, 3-00
శ్రీ కె. శ్రీనివాసులు ,, 3-00
శ్రీ బి. సుబ్బారావు ,, 3-00
శ్రీ యం. రామకృష్ణమూర్తి ,, 3-00
శ్రీ పి శ్రీరంగం ,, 3-00
శ్రీ యస్. దక్షిణామూర్తి ,, 3-00
శ్రీమతి వి. విక్టోరియమ్మ ,, 3-00
శ్రీమతి డి. మేరమ్మ ,, 3-00
శ్రీ జి. లాజరీస్ ,, 3-00
శ్రీమతి బి. శౌరమ్మ ,, 3-00
శ్రీ కె. సత్యనారాయణ, పి.యస్, యు.పి.యస్, కలవపూడి 5-00
శ్రీ జి రామారావు ,, 10-00
శ్రీ జె. కృష్ణమూర్తి ,, 5-00
శ్రీమతి యస్.యస్. హేమలత, పి.యస్.యి.యస్ అడ్డాల కాలవ 5-00
శ్రీ పి.వి. రామకృష్ణంరాజు ,, 5-00
శ్రీ కె. వి. నారాయణరాజు, పి. యస్. యి. యస్ కాళ్ళకూరు 5-00
శ్రీ కె. మేషక్ ,, 5-00
శ్రీ బి. ఇశ్రాయేలు ,, 5-00
శ్రీ కె. వెంకన్న ,, 5-00
శ్రీమతి యస్. రూతమ్మ ,, 5-00
శ్రీ యం. వందనం, పి.యస్.ఐ యి.యస్. ఏలూరుపాడు 3-00
శ్రీ టి.ఎ.ఎ.జి. సుందరం ,, ,, 3-00
శ్రీ టి. సౌందం ,, ,, 3-00
శ్రీ బి. ధర్మారావు, పి.బి.యం.యి.యస్. ఏలూరుపాడు 3-00
శ్రీ పి. కేధరిన్ ,, ,, 3-00
శ్రీ కె. రంగరాజు, పి.యస్.యి.యస్. పాతళ్ళమెరక 5-00
శ్రీమతి వి. కమలమణమ్మ ,, ,, 5-00
శ్రీమతి బి. ఎమేలియమ్మ ,, ,, 3-00

32,628-25

## కృష్ణా జిల్లా పరిషత్‌లో ఊస్టు చేయబడిన 30 మంది బి. యిడిలను పునర్నియామకం చేయాలని అధికార్లతో రాయబారం

యు. టి. యఫ్ కృష్ణాజిల్లా, శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ యన్. రామకోటేశ్వరరావు, శ్రీ యం. యేసురత్నం 26-5-78 న జడ్. పి. సెక్రటరీ, డిప్యూటీ సెక్రటరీగార్లను కలిసి, పరిషత్ సెలెక్ట్ కమిటీచే సెలెక్ట్‌చేయబడి సర్వీసు కొనసాగిస్తున్న 30మంది బి. యిడిలను వేసవిశలవులముందు ఊస్ట్‌చేయుట అన్యాయమని,వారికి వెంటనే పునర్నియామకం జరపాలనీ డిమాండ్‌చేస్తూ ఒక మెమోరాండమిచ్చి చర్చించారు. జనరల్ ఫండ్ పరిస్థితిని పరిశీలించి వారిని పునర్నియమించేందుకు ప్రయత్నిస్తామని అధికారులు జవాబిచ్చారు.

సంవత్సర చందా 10-00
జీవిత చందా 116.00
ఎడిటర్, అతులవారివీధి, విజయవాడ-2




హైద్రాబాద్ జిల్లాకు : పి. రంగనాయకులు, ఎమ్.ఎ బి.ఇడి, హెచ్.ఎం. జడ్.పి. ఓరియంటల్ హైస్కూలు, పెదపూడి, తెనాలి తాలూకా, గుంటూరు జిల్లా.

(జడ్. పి. రాజేంద్ర సమితికి ) కె. సరోజిని యు. పి. స్కూలు. చించినాడ, మొగల్తూరు సమితి, నర్సపూర్ తాలూకా, తూర్పుగోదావరి జిల్లా.

హైద్రాబాద్ సిటీకి : సయ్యద్ అమిరుల్లా హుసేన్. గ్రేడ్ 320-580, గవర్నమెంట్ హైస్కూలు, కూలీ లైన్, కొత్తగూడెం, ఖమ్మంజిల్లా.

కృష్ణాజిల్లాకు : (హైస్కూళ్ళకు) టి. ఇమాన్యువల్, సెకండరీగ్రేడ్, జడ్.పి హైస్కూలు గండవరం, నెల్లూరుజిల్లా 524317.

చిత్తూరుజిల్లాకు : పి. ఆర్. కాశేశ్వరరెడ్డి, బి ఏ, బి.యి.డి, పి.యస్.యి.యస్. సంగవరం, కోలంబేటుపోస్ట్, వెంకటగిరి సమితి, నెల్లూరు జిల్లా.

నెల్లూరుజిల్లాకు : (ఇందుకూరుపేట సమితికి) జి. లక్ష్మయ్య, పి. యస్. యు. పి యస్. గూడలిపోస్ట్, వయా, విద్యానగర్, నెల్లూరుజిల్లా.

ప్రకాశంజిల్లా : (పొదిలి, తర్లుపాడు, వెలిగండ్ల, కనిగిరి సమితులకు) యం. వి. రత్నం, సెకండరీగ్రేడ్ పి. యస్. యి. యస్. తిమ్మెలపూట, వయా, విద్యానగర్, కోటసమితి, నెల్లూరుజిల్లా

(గిద్దలూరు సమితికి) సి. హెచ్. సత్యమయ్య, సెకండరీ గ్రేడ్, పి. యస్. యి. యస్. కొచ్చెరువు, ద్రోణాచలం తాలూకా కర్నూలుజిల్లా

(ఏ సమితికైనా) యు. కృష్ణారావు, సెకండరీగ్రేడ్, కొంతంగి, వయా, శంఖవరం, తూ॥ గో. జిల్లా


ఎ. వి. రాఘవయ్య, హెచ్.యం. ఎం. చామవరం, వయా, శంఖవరం తూ॥గో.జిల్లా.

గుంటూరుజిల్లాకు (రేపల్లె సమితికి)కి ఎ. యానాది, పి. యస్. యి. యస్. ఆలేటిపాడు, చిట్టమూరు పోస్టు, వయా, నాయుడుపేట, నెల్లూరుజిల్లా.

ఖమ్మంజిల్లాకు (హైస్కూళ్ళకు)వి. సాంబశివరావు, సెకండరీగ్రేడ్, యు. పి. యస్. పాపటపల్లి (తిరుమలాయపాలెం సమితి) వయా, గాంధీచౌక్, ఖమ్మం.

బి. హరినాధరావు, గ్రేడ్ II తెలుగు పండిట్, జడ్. పి. హెచ్.ఎస్., నర్సింహులగూడెం, వయా,సూర్యాపేట. నల్గొండజిల్లా.

పశ్చిమ గోదావరిజిల్లాకు : (పెరవలి సమితికి)




ప్రధాన సవరణలు : గత నెల సంచిక 3 వ కవరు పేజీలో 228 నంబరు బొమ్మ క్రింద "టి. కృష్ణారెడ్డి, మార్చాల, మ. నగర్ జిల్లా" అని ఉండాలి.

అలాగే 10వ పేజీలో 229 నంబరు బొమ్మ క్రింద "షేక్ మస్తాన్" అని ఉండాలి. ముద్రారాక్షసానికి చింతిస్తున్నాం. —సం॥



231. శ్రీ పి. ప్రసన్నకుమార్, బట్టెలంక, తూ.గో. జిల్లా.
232. శ్రీ సిహెచ్. నాగభూషణం, మామిడితోట, తూ గో. జిల్లా.
233. శ్రీ ఐ. ప్రకాశం, కొమరగిరిపట్నం, తూ.గో. జిల్లా
234. శ్రీ టి. గోపాలకృష్ణ, సిద్ధాంతం, ప.గో. జిల్లా
235. శ్రీ హెడ్మాష్టర్, మిషన్ యు.పి. స్కూలు, వంగమర్తి, నల్గొండ జిల్లా
236. శ్రీ కె. మోజెస్, ఉత్తరపాలెం, ప.గో. జిల్లా
237. శ్రీ వి. శేషయ్య, తెల్దెలపాడు, ఖమ్మం జిల్లా

★

---

కె. రాజారత్నం, సెకండరీగ్రేడ్, యస్.యి. స్కూలు, ర్యాలి, తూ. గో. జిల్లా.

డి.జాన్. మోహనరావు, గ్రేడ్ I పి.యి.టి. జడ్.పి.హెచ్. యస్, పి. గన్నవరం, తూ. గో. జిల్లా.

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు : సి. హెచ్. వి.యస్. సుబ్రహ్మణ్యం, సెకండరీగ్రేడ్ జడ్.పి.హెచ్. యస్, మనుగూరు, ఖమ్మంజిల్లా.

తూర్పుగోదావరిజడ్.పి.కి : కె. సత్యనారాయణ మూర్తి, శరభవరం, వయా ధర్మవరం, తూ. గో జిల్లా.

కడపజిల్లాకు : జి. ఆదినారాయణస్వామి, బి.యస్.సి, బి.యి.డి. (సైన్స్) జడ్.పి.హెచ్.యస్, నల్లబోయినపల్లి, ధర్మవరం తాలూకా, అనంతపురంజిల్లా.

# విద్యాశాఖా మంత్రితో యు. టి. యఫ్. కోఆర్డినేషన్ సమావేశం

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖామంత్రి శ్రీభవనం వెంకటరామరెడ్డికి, ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్షులు 16-3-78న ఉపాధ్యాయుల సమస్యలపై మెమొరాండాలు యిచ్చి కోఆర్డినేషన్ సమావేశాలు ఏర్పాటు చేయవలసినదిగా కోరిరి. అందుపై మే 24 వ తేదీన హైద్రాబాదులో విద్యాశాఖ మంత్రితోపాటు విద్యాశాఖ జాయింట్ శక్రటరి శ్రీమతి రెబెల్లొ పాఠశాల విద్యా డైరెక్టరు శ్రీ ఆదినారాయణ, డిప్యూటీ డైరెక్టరు శ్రీ కొండారెడ్డి తదితర అధికారులు, ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ పక్షాన శాసన మండలి సభ్యులు శ్రీ యం మాధవరావు ప్రధాన కార్యదర్శి ఎ. వెంకటస్వామి, ఉపాధ్యక్షులు జి. లక్ష్మయ్య కార్యదర్శులు తి. రామిరెడ్డి, పి. సత్యనారాయణ, ఎస్. ఆర్. పోలిశెట్టి, ఐక్యఉపాధ్యాయ సంపాదకులు యం. వెంకటరత్నం కార్యకర్తలు, టి. పుల్లారావు, యన్. వి. బసవయ్య, వి. విశ్వనాథం, ఎస్. ఎ. సుభహాన్ విఠల్‌మూర్తి (డైరెక్ట్ పేమెంటు టీచర్సు సంఘ శక్రటరీ) తదితరులు పాల్గొనిరి.

40 పైగాగల సమస్యలపై మే 24, 25 తేదీలలో రెండు రోజులు సుదీర్ఘచర్చలు జరిపి ఈక్రింది నిర్ణయాలు తీసుకోబడినవి.

1. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు నిబంధనలన్నీ సడలించి జీతములు 1వ తేదీకి విధిగా చెల్లిస్తామని, కుటుంబ సంక్షేమపథకం కేంద్రప్రభుత్వ అనుమతిపొంది అమలుజరుపుతామని, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు 1958 రీఫిక్షేషనుకు వెంటనే ఉత్తర్వులుయిస్తామని, ఎయిడెడ్ సెకండరీ పాఠశాలలకుగల శలవు నిబంధనలు ప్రయిమరి పాఠశాలలకుకూడా వర్తింపజేస్తామని, అన్‌ఎయిడెడ్ పోస్టులన్నిటిని ఎయిడ్‌పోస్టులుగా మూడేండ్లలో మార్చెదమని, సరిగా నిర్వహించబడని పాఠశాలలపై తగుచర్యలు గైకొంటామని,

2. ఇకనుండి ప్రభుత్వము యిచ్చు ఉత్తర్వులు అందరికి వర్తించునట్లు యిస్తామని,

3. ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి తగ్గించుట మంచిదేఅని, వాటిపై వివరాలు సేకరించి తరువాత పరిశీలించుదామని,

4. అక్టోబరు 1 తరువాత రిటయిరుఅగు వారిని విద్యాసంవత్సరం చివరివరకు కంటిన్యూచేయు విషయం తీవ్రంగా పరిశీలించి సరిచేస్తానని,

5. సమగ్ర విద్యాబిల్లు ఉపాధ్యాయ సంఘాల సూచనల్తో జులై బడ్జెటు సమావేశంలోనే ప్రవేశపెడతామని

6. 1-4-68కి పూర్వపు ఎరియర్సు 90 లక్షలవరకు వుందని ఫైనాన్సునుండి అనుమతిపొంది వెంటనే రిలీజు చేస్తామని

7. మిగిలిన అందరికి సెలక్షన్‌గ్రేడు యిచ్చునపుడు ఒకస్టేజి తక్కువలో ఫిక్సేషను చేయుపద్ధతిని(యఫ్.ఆర్. 22 ఎ. 2 పద్ధతి) ఇతర డిపార్టుమెంటులలో అమలుజరుగు పద్ధతి పరిశీలిస్తామని :

8. పెన్షన్ సమస్యలన్నీ 6-6-78 న జరుగుబోవు ప్రత్యేక సమావేశములో చర్చించుదామని,

9. అప్‌గ్రేడ్‌చేసిన వారినందరిని 1-1-76 నుండి వర్తింపజేయు విషయము కోర్టులోవుందని ఖమ్మంజిల్లాకు సైన్సు బి. ఇ. డి. పోష్టులు రిలీజుచేస్తామని, నేటివరకు అర్హులైన ఇన్‌సర్వీసు బి. ఇ. డి. లలెక్కలు సేకరించి అప్‌గ్రేడ్ చేయు విషయం తప్పక పరిశీలిస్తామని బి. కాం. వారికికూడా అప్‌గ్రేడ్ నిస్తామని, క్రాసుకేటగిరి ప్రమోషనుకు ఉత్తర్వులు యిస్తామని.

10. గ్రామీణప్రాంతంలో పనిచేయు ఉపాధ్యాయులందరికి ఇంటి అద్దెయిచ్చు విషయం పరిశీలిస్తామని.

11. మున్సిపాలిటీకి 8 కిలోమీటర్ల దూరములోగల పాఠశాలలలో పనిచేయు వారు ఇంటి అద్దె పొందుటకు మున్సిపల్ లిమిట్సులో వుండాలనే నిబంధన ఫైనాన్సువారి ఆమోదము పొంది రద్దుచేస్తామని,

12. గ్రేడు II పండిట్సుకు అడిషనలు యింక్రిమెంట్లు ఇస్తామని, పండితులు అడిషనలు యింక్రిమెంట్లు పొందుటకు బి ఇడి. కనీస అర్హతఅనునది తొలగించి, 'నిర్ణయించిన క్వాలిఫికేషన్' అని చేర్చుతామని,




13. ఆదాయ పరిమితి అందరికి ఆరువేలు చేశామని, అది పదివేలకు పెంచుటకు ఆలోచిస్తున్నామని,

14. నాన్ డి.యస్.సి. ఉపాధ్యాయులను నియామకపు తేదీ నుండి సర్వీసు రెగ్యులరైజేషనుచేయు విషయం, పంచాయతిరాజ్‌కు వ్రాస్తామని.

15. డ్రాయింగు టీచర్లకుకూడా గ్రేడు I ప్రమోషనుకు ఉత్తర్వులు ఇచ్చామని.

16. గ్రేడు II తెలుగు, హిందీ పండితులకు ట్రయినింగు లేకపోయినను, సర్వీసు రెగ్యులరైజేషన్‌కు ఉత్తర్వులు యిస్తామని.

17. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్నవారికి ప్రభుత్వ డాక్టర్లే సర్టిఫికెటు యివ్వాలన్న ఉత్తర్వు సరిజేయుటకు పబ్లిక్ హెల్త్‌డిపార్టుమెంటుకు వ్రాస్తామని.

18. ప్రభుత్వ ఉద్యోగులకువున్న ప్రావిడెంటుఫండు వడ్డి, ఇతర సౌకర్యాలు ప్రభుత్వేతర ఉపాధ్యాయులకు వర్తింపజేస్తామని సమితులలోనే పి. యఫ్. అకౌంట్లువుంచి, పాస్ బుక్సు ప్రవేశపెడతామని,

19. సరెండులీవు సౌకర్యము వర్తింపజేస్తూ త్వరలో ఉత్తర్వులుయిస్తామని, మెడికలుఅలవెన్సుసౌకర్యం పరిశీలనలోఉన్నదని,

20. వాలంటరి రిటయిరుమెంటు, వెయిటేజి సౌకర్యంకూడా ఉపాధ్యాయులకు వర్తింపజేస్తూ ఉత్తర్వులు యిస్తామని,

21. 7వ తరగతి పరీక్షలు నిర్వహించిన ఉపాధ్యాయులకు రెమ్యూనరేషను యిస్తామని,

22. 7 వ తరగతి పరీక్షల ఇన్‌విజిలేటర్సుకు ఇక నుండి టి.ఎ, డి.ఎ.లు చెల్లిస్తామని,

23. 10 వ తరగతి ఇన్‌విజిలేటర్లకు పరీక్ష కేంద్రముల లోనే టి.ఎ, డి ఎ.లు చెల్లించుటకు ఉత్తర్వులు ఇచ్చామని,

24. నూతన మూల్యాంకనా క్లాసులకు హాజరయినవారికి టి.ఎ; డి.ఎ.లు చెల్లించుటకు ఉత్తర్వులు ఇస్తామని,

25. హెడ్మాష్టర్ల డ్యూటీ అలవెన్సులు పెంచువిషయం, పి.ఆర్.సి.కి వ్రాశామని,

26. ప్రధానోపాధ్యాయులకు, కాలేజిప్రిన్సిపాల్సుకు నాన్-వెకేషన్ డిపార్టుమెంటు వారివలె శలవు సౌకర్యం వర్తింపజేయు విషయం, తరువాత చూస్తామని,

27. ప్రాథమిక పాఠశాలలకు కంటెన్‌జన్సీరేట్లు పెంచుటకు బదులు స్టేషనరీ పరికరములు సమస్తము ప్రభుత్వమే సప్లయి చేస్తుందని, స్వీపరు జీతము పెంచుతామని, పాఠశాలలో పనిచేయు కంటిన్‌జన్సీ సిబ్బందికి కూడా 12 రోజులు క్యాజువల్ శలవులు వర్తింపజేస్తూ ఉత్తర్వులు యిస్తామని,

28. బాల్వాడి టీచర్లకు సెకండరీగ్రేడు స్కేలు యిచ్చుటకు వుత్తర్వులు యిస్తామని,

29. ఉపాధ్యాయులకు పండగ అడ్వాన్సులు తప్పక యిస్తామని,

30. ఉపాధ్యాయులకుకూడా అంత్యక్రియలకు ఇచ్చుసొమ్ము వర్తింప జేయుటకు ఉత్తర్వులు యిస్తామని,

31. జూనియర్ కాలేజి అధ్యాపకులందరిని త్వరలో పర్మనెంటుగా అజ్ఞార్డు చేస్తామని,

32. అప్పరు ప్రయిమరీ పాఠశాలలన్నిటికి పూర్తి స్టాపును యిస్తామని,

33. కోఆర్డినేషన్ సమావేశాలు సక్రమముగా జరుపాలని ఉత్తర్వులు యిస్తామని,

34. అప్పర్‌ప్రయిమరీ పాఠశాలలోప్రధానోపాధ్యాయులుగా హెచ్ ఎ. మిలియన్, ఇన్‌సర్వీసు టీచర్లలలో ఎవరు వుండాలనేది తుది ఉత్తర్వులు త్వరలో యిస్తామని,

35. ఈ విద్యాసంవత్సరము నుండి బి.ఇడి. కరస్పాండెన్సు కోర్సు ప్రవేశ పెడుతున్నామని, సెకండరీగ్రేడు, జూనియర్ హిందీ పండిట్ పరీక్షలకు, మరో రెండు అవకాశాలు యిస్తామని,

36. మూడు జిల్లాలనుండి ఏర్పాటయిన ప్రకాశంజిల్లా ఉమ్మడి సీనియారిటీ విషయం వెంటనే పరిష్కరిస్తామని,

37. నల్గొండజిల్లా 750 మంది డి.ఇ.ఓ. అపాయింటుమెంటు ఉపాధ్యాయుల రెగ్యులరైజేషన్‌కు ఉత్తర్వులు యిస్తామని,

38. మేనేజిమెంటు మారినపుడు రాజీనామాచేయని సందర్భంలో ప్రేపొటక్షన్ విషయం పరిశీలిస్తామని,

39. సెలక్షన్ గ్రేడులో 200-240 స్కేలుగల సెకండరీ గ్రేడేతర ఉపాధ్యాయులకు 290-520 అనుమతించు విషయం పి.ఆర్.సి. నిర్ణయించాలని,

40. ఇన్‌సర్వీసు ఉపాధ్యాయుల ట్రయినింగుకు, 45 శాతం మార్కులు, ఒకేదఫా ప్యాసుకావాలనే నిబంధన తొలగిస్తామని,

41. రీజనల్ లాంగ్వేజి శిక్షణపొందిన వారికి అలవెన్సులు చెల్లించుటకు ఉత్తర్వులు ఇస్తామని,

42. వెకేషన్ డిపార్టుమెంటు వారికి కూడా 90 రోజులు మెటర్నిటీ సెలవుకు ఉత్తర్వులు ఇస్తామని,

43. రిటైర్‌మెంటు వయసును 60 కి పెంచు విషయం, వివరాలు సేకరించి మరొకసారి అందరము కలిసి చర్చించి నిర్ణయించుదామని,

44. జూనియర్ కాలేజీలలో ప్రమోషనులకు 40 సం॥రంలు నిండరాదను ఉత్తర్వు రద్దుచేయుట గురించి పరిశీలిస్తామని,

45. ఉర్దు ట్రయినింగు పాఠశాలలలో తగినంత మంది ఉపాధ్యాయుల నియమిస్తామని, 6, 9 తరగతుల పాఠ్యగ్రంథములు ఈ సంవత్సరంనుండి జాతీయము చేస్తామని, నెల్లూరు జిల్లాలో నియమింపబడిన అన్‌ట్రయిండ్ ఉర్దు ఉపాధ్యాయులకు ఎగ్జంషన్ యిస్తామని, జిల్లాలవారీగా పరీక్షాధికారులను నియమిస్తామని,

46 వయోజనవిద్యా శిక్షణ పొందుతున్నవారికి అలవెన్సులు పెంచెదమని,

47. ఇ. యల్. టి. సి. శిక్షణ పొందువారికి అలవెన్సులు పెంచెదమని,

48. ప్రతి జిల్లాలో ప్రభుత్వ పాఠ్యపుస్తక పంపిణీ కేంద్రములు ఏర్పాటు చేస్తామని తెల్పిరి.

ఇంకను అనేక వ్యక్తిగత సమస్యలు యిచ్చి చర్చించుట జరిగింది. రెండు రోజులు చర్చలు అత్యంత సహృద్భావ వాతావరణంలో జరిగినవి. మూడవరోజు మరికొన్ని విషయములపై విద్యా మంత్రి, పాఠశాల విద్యాడైరెక్టరుగార్లతో రాయబారములు జరుపుట జరిగింది.

మొగల్తుర్రు, తర్లుపాడు, రేపల్లె మరికొన్ని సమితుల సి.డి. చెల్లింపు గురించి, ఖమ్మంజిల్లా యల్.యఫ్. ఎగ్జామినరు చర్యలపై ప్రత్యక్షచర్య గురించి, ఎల్. ఎఫ్. ఆడిట్ డైరెక్టరుగారిని కలిసి చర్చించుట జరిగింది. అన్ని విషయములపై తగుచర్యలు గైకొందుమని వారు తెల్పిరి.

★

## జీతాలు వచ్చాయా ?

**— శ్రీ కె. కార్తికేయశర్మ, ఊట్ల.**

"మాష్టారు ! జీతాలు వచ్చాయా ?"
—పాలవాడు....కొట్టువాడు....ఇంటాయన
బాకీదార్లు అందరూ .... ముక్తకంఠంతో అడిగిన ప్రశ్నకు
"లేవండీ ! ఇంకా రాలేదు !"
— అన్నది మాష్టారి జవాబు
"బాబూ ! ఈ నెలన్నా జీతాలు వచ్చాయా ?"
ముసలి తలిదండ్రుల వణుకు ప్రశ్నకు
"రాలేదు" — మాష్టారి మినీజవాబు
"ఏమండీ ! నరుకులు...." అంటూ
అర్ధాంగి అర్ధోక్తిలో ఆగిపోతే
"ఏంచేయమంటావు....చావమంటావా ?"
అని విసుగుతోకూడిన విసురు జవాబు.

## మూడు ప్రాంతముల ఉపాధ్యాయులకు న్యాయము జరుగునట్లు ప్రకాశంజిల్లా ఉపాధ్యాయుల సీనియారిటీ నిర్ణయించాలి

ప్రకాశంజిల్లా శాఖ నూతనకౌన్సిలు సమావేశము 23-4-78 తేది ఒంగోలు యన్.జి.ఒ. హోమ్‌లో శ్రీ టి. బాలకృష్ణమూర్తి గారి అధ్యక్షతన జరిగింది. జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ డి. రామిరెడ్డిగారు ప్రవేశపెట్టిన కార్యదర్శి నివేదిక చర్చానంతరం ఆమోదించబడింది. రాష్ట్ర సంఘ కార్యదర్శి కతారి తిరిపాలుగారి అధ్వర్యమున నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. శ్రీయుతులు టి. బాలకృష్ణమూర్తి, యం. కోటయ్య, యన్. శాంసన్, డి. సుబ్బారావు, కె. వెంకటరెడ్డి(గిద్దలూరు), కె. వెంకటరెడ్డి(మార్కాపురం), పి. సత్యనారాయణశర్మ, బి. నాగిరెడ్డి, జి. సుబ్బేశ్వరం, కె. ఆదినారాయణ, యన్. రాజులరెడ్డిగారలు రాష్ట్ర కౌన్సిలర్లుగ ఎన్నుకొనబడిరి.

అధ్యక్షులుగ టి. బాలకృష్ణమూర్తి, ఉపాధ్యక్షులుగ శ్రీయుతులు పి. సుబ్బయ్య ఎన్. శాంసన్, కె. బాలకోటయ్య, జి. మురళీమోహన్. ప్రధాన కార్యదర్శిగా డి. రామిరెడ్డి, కార్యదర్శులుగ డి. సుబ్బారావు, కె. వెంకటరెడ్డి, యస్.పి. పాశ్చామియా, జి. వి. రామిరెడ్డిగారలు మరి 27 మంది కార్యవర్గ సభ్యులుగ ఎన్నికయ్యారు.

**ఆమోదింపబడిన తీర్మానాలు:** (1) నూతన జిల్లా ఏర్పడిన సందర్భంగా గుంటూరు, కర్నూలు, నెల్లూరు మూడు ప్రాంతముల ఉపాధ్యాయులకు న్యాయము జరుగునట్లు ప్రకాశం జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల సీనియారిటీ నిర్ణయించాలి. (2) సి.డి. పూర్తిగా చెల్లించాలి (3) ఇన్‌సర్వీసు బి.ఇ.డి ఉపాధ్యాయులకు ప్రమోషన్ జి.ఓ అమలుపరచాలి. (4) ఎయిడెడ్ టీచర్లకు ప్రతి నెలా జీతములు చెల్లించాలి (5) మున్సిపాలిటీలకు 8 కి.మీ పరిధిలో గల ఉపాధ్యాయులకు హెచ్.ఆర్.ఎ అమలు జరపాలి. (6) డి.యస్.సి జరిపి టెంపొరరీ ఉపాధ్యాయుల సర్వీసు రెగ్యులరైజు చేయాలి మున్నగు తీర్మానములు ఆమోదింపబడ్డాయి.


రుచికి శుచికి

ఎ.పి.యస్.ఆర్.టి.సి. క్యాంటిన్

శ్రీ కనకదుర్గా భవన్

(కాఫి, భోజన శాల)

కావలి

పునఃప్రారంభం 27-4-78

ఆర్యా !

మంచి అనుభవజ్ఞులైన పనివారలచే పరిశుభ్రముగా చేయబడును. నూతన సదుపాయములతో 27-4-78 ఉదయం ప్రారంభించబడినది కావున తెలియజేయడమైనది.

ఇట్లు,

పాత యాజమాన్యం


## ప్రకాశం జిల్లాలో సమితి శాఖల ఎన్నికలు

1978 సంవత్సరమునకు ప్రకాశం జిల్లాలో సమితి శాఖల ఎన్నికలు జరిగినవి. కోరిశపాడు సమితి శాఖకు శ్రీ జి. మంగయ్య అధ్యక్షులుగా, శ్రీ ఎ. షణ్ముఖశాస్త్రి ప్రధాన కార్యదర్శిగాను, పరుచూరు సమితిశాఖకు శ్రీ కె. ఆశీర్వాదం అధ్యక్షులుగా, ఎస్. కె. మస్తాన్ ప్రధాన కార్యదర్శిగా, కొండపి సమితిశాఖకు శ్రీ డి. రామారావు అధ్యక్షులుగా, బి. వెంకటసుబ్బయ్య ప్రధాన కార్యదర్శిగాను, ఒంగోలు సమితిశాఖకు శ్రీ యం. శ్రీనివాసరావు అధ్యక్షులుగా, ఏకా నరసింహం ప్రధాన కార్యదర్శిగా, కనిగిరి సమితి శాఖకు శ్రీ యస్. సి. పాశ్చామియా అధ్యక్షులుగా, యం. శ్రీనివాసరావు కార్యదర్శిగా, వెలిగండ్ల సమితిశాఖకు శ్రీ డి. కృష్ణమూర్తి అధ్యక్షులుగా, డి. లక్ష్మిరెడ్డి ప్రధాన కార్యదర్శిగాను, బేస్తవారిపేట సమితిశాఖకు శ్రీ యన్. అచ్చిరెడ్డి అధ్యక్షులుగా, ఖాశింసాహెబు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైరి. తర్లుపాడు సమితిశాఖ ఎన్నికలు జరుగువరకు శ్రీ యస్. సమ్మద్‌ను కన్వీనరుగా నియమించిరి.

## జయప్రదమైన వెలిగండ్ల సమితి శాఖ ధర్నా

ప్రకాశంజిల్లా వెలిగండ్లసమితిలో ఉపాధ్యాయుల సమస్యలు పేరుకొనిపోవుటచేత 3-4-78వ తేది ధర్నాజరుపుటకు యు.టి.ఎఫ్. సమితిశాఖ ధర్నా నోటీసు యిచ్చినది దానిని భగ్నముచేయుటకు సమస్యలే లేవని రిజిష్టర్డు ఫెడరేషన్ అధ్యక్షులు కరపత్రమువేసి నగుబాటపాలైనారు. మరికొందరు రాజకీయరంగులు పులిమి భగ్నము చేయుటకు ప్రయత్నించిరి కాని ఉపాధ్యాయులు దృఢదీక్షతో ధర్నా శిబిరమునకు చేరిరి. కనిగిరి సమితి ఉపాధ్యాయులుగూడ సానుభూతిగ వెళ్లిరి. బి.డి.ఒ.గారు చర్చలకు ఆహ్వానించిరి. శ్రీ డి. రామిరెడ్డి, డి. లక్ష్మారెడ్డి డి. కృష్ణమూర్తిగారలు చర్చలలో పాల్గొనిరి. సమితి మాజీ అధ్యక్షులు శ్రీయుతులు పిచ్చిరెడ్డి, సభ్యులు బి. కృష్ణమూర్తిగారలుకూడా పాల్గొనిరి. సమస్యలన్నీ ఒక నెలలో పరిష్కరించుటకు బి.డి.ఒ.గారు అంగీకరించి వ్రాతపూర్వకముగ అగ్రిమెంటు యిచ్చిరి. ఈ సమితిలో గత 20 సంIIలలో ఉపాధ్యాయులు పోరాడి ఫలితము సంపాదించుట యిదే ప్రథమము.

## ప్రకాశం జిల్లా 7వ తరగతి స్పాట్ వేల్యుయేషన్ సమ్మె – విజయం

7 వ తరగతి స్పాట్ వేల్యుయేషన్ సందర్భముగా ఎగ్జామినర్లకు టి.ఎ.డి.ఎ.లు గాని, హాల్టింగు అలవెన్సుగాని చెల్లింపబడవని యిష్టమైన వారే రావలసినదని డి.ఇ.ఒ.గారు సర్క్యులరు పంపారు. కాని టి.ఎ.డి.ఎ.లు పొందుట ఉపాధ్యాయుల హక్కు. జిల్లా శాఖ కార్యదర్శులు డి. రామిరెడ్డి కె. వెంకటరెడ్డిగారలు డి.యి.ఓ.గారిని కలసినా ఫలితం లేకపోయింది. వీరి చర్యనుగర్హిస్తు 10-4-78 తేదీ కరప్రతం వేయడం, యితర సంఘాల కార్యకర్తలతోగూడ కలిపి యాక్షన్‌కమిటీ ఏర్పరచి, 12-4-78 తేది ఉదయం సమ్మెచేశారు. డి.ఇ.ఓ.గారు బెదిరించినా అందరు ఒక్కత్రాటిపై

నిలబడినారు. చివరకు డి.ఆర్.ఒ. శ్రీ సుబ్బరాయుడుగారు మధ్య వర్తిత్వం వహించి డి.ఇ ఓ.గారితో సంప్రదించగా టి.ఎ.డి.ఎ.లు పూర్తిగా చెల్లించుటకు, హాల్డింగు అలవెన్సు అంవరకు రోజుకు 5-00 చొప్పున చెల్లించుటకు అంగీకరించిరి. ఫలితముగా ప్రతి యొక్కరికి రు. 60-00లు అదనముగా లభించినది.

## ప్రకాశం జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు సి. డి. చెల్లింపు

ప్రకాశంజిల్లాలో సమితి ఉపాధ్యాయులకు సి. డి. చెల్లించుటకు సమితిశాఖలు కృషి చేశాయి. జిల్లాపరిషత్ ఉపాధ్యాయులకు సి. డి. యిప్పించు కృషియావత్తు జిల్లాశాఖ చేసింది. ఉపాధ్యాయులందరిచేత దరఖాస్తులు సేకరించి జనవరిలో దాఖలుచేసింది. సి. డి. మొత్తము 2 లక్షలమేరకు అడ్జెసుకాకపోగా డి. రామిరెడ్డి హైదరాబాదులో 2 రోజులుండి అడ్జెస్టు చేయించారు. సి. డి. స్టేటుమెంట్సు జాప్యముపై కలెక్టరుగారికి రిపోర్టుచేసి త్వరగా చేయించి. హైదరాబాదు తీసుకొనివెళ్లి గ్రాంటు రిలీజుచేయించారు. వడ్డీలు తిరుగగట్టు, స్టేటుమెంట్సు తయారు చేయుటలో పూర్తి బాధ్యత తీసుకొని 20 మంది ఉపాధ్యాయులచే రాత్రింబవళ్లు పనిచేయించి, సి. డి. పూర్తిగ మే నెల జీతములలో చేర్పించుట జరిగింది. దమ్మిడి ఖర్చులేకుండ పూర్తి సి డి. తెప్పించినందులకు ఉపాధ్యాయులు హర్షించుచున్నారు.

## రైల్వే కార్మికుల పోరాటానికి యు. టి. యఫ్. మద్దతు

గూడూరు-తిరువత్తియూర్ సెక్షన్‌ను విజయవాడ డివిజనులో వుంచాలని రైల్వే కార్మికుల ఐక్యకార్యాచరణ సమితి జరుపుతున్న పోరాటానికి తమ మద్దతును ప్రకటిస్తూ, రైల్వేబోర్డు ఛైర్మన్ ప్రకటించిన అవార్డును రద్దుచేయాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తూర్పుగోదావరి జిల్లాశాఖ కార్యవర్గ విస్తృత సమావేశం తీర్మానించింది.

అమలాపురం ఎన్.సి యు ఎం.ఆర్. అప్పర్ ప్రైమరీ స్కూలు నందు 12-5-78 న శ్రీ పి బి ముత్తారావుగారి అధ్యక్షతన జరిగినది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ వెంకటస్వామి సభను ప్రారంభించారు. జిల్లాశాఖ ప్రధానకార్యదర్శి శ్రీ వి. సూర్యనారాయణరాజు కార్యదర్శి నివేదిక భవిష్యత్ కార్యక్రమం ప్రవేశపెట్టారు. చర్చలలో శ్రీయుతులు వి. నారాయణస్వామి, యు. అమ్మిరాజు ఎ సత్యనారాయణరాజు, కె. సింహాచలం, జి వేణునాధం, ఎమ్. నాగభూషణం జి. చిట్టిబాబు, అబ్దుల్ రహమాన్, ఐ. భాగయ్యశాస్త్రి, వి. కామేశ్వరరావు, జి. రామమూర్తి, ఎస్. రామకృష్ణయ్య, జి. నాగేశ్వరరావు, అప్పారి సుబ్బారావు, ఎం సూర్యనారాయణ ప్రభృతులు పాల్గొన్నారు.

1. ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలు మే నెలాఖరులో పరిష్కరించకపోతే జూన్ మొదటి వారంలో జిల్లా కార్యాలయముల వద్ద తీవ్రప్రత్యక్ష చర్యకుపక్రమించాలని తీర్మానించారు.

2 బి.యిడి. పాసై సెకండరీ పోస్టులలో పనిచేయుచున్న ఉపాధ్యాయులను అప్‌గ్రేడ్ చేయుటలో, జిల్లా విద్యా శాఖాధికారి వివరణను సవరించి సెకండరీ పోస్టులలో పనిచేయుచున్న బి యిడి. ఉపాధ్యాయులనందరినీ వెంటనే అప్‌గ్రేడ్ చేయాలని తీర్మానించిరి.

3. తూర్పుగోదావరి జిల్లా విద్యా మహాసభలు జులై ఆఖరు వారంలో పెద్దాపురంలో జరుపుటకు నిర్ణయించిరి.

**పిఠాపురం పట్టణశాఖ :** 15-4-78 న శ్రీ యస్. వి. సుబ్బారావు అధ్యక్షతన నూతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ జి. సత్యనారాయణమూర్తి సమర్పించిన నివేదికలు చర్చించి ఆమోదించిన పిదప అధ్యక్షులుగా శ్రీ యస్.వి. సుబ్బారావు, ఉపాధ్యక్షులుగా శ్రీ యం. వీరభద్రరావు, శ్రీ వి. రాధాస్వామి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ వి. యం. నాగేశ్వరరావు కార్యదర్శులుగా శ్రీ జి. సత్యనారాయణమూర్తి శ్రీ యం. రామచంద్రరావువారి 7 గురు కార్యవర్గ సభ్యులు ఎన్నికయారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ వి. సూర్యనారాయణరాజు, శ్రీ ఎ. సూర్యారావుగార్లు సందేశాలిచ్చారు.

**కపిలేశ్వరపురం సమితి :** 9-4-78 న అలమూరులో శ్రీ యల్. చిన్నబ్బాయి అధ్యక్షతన నూతన కౌన్సిల్ సమావేశం జరిగింది. శ్రీ వి సూర్యనారాయణరాజు పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీ యల్. చిన్నబ్బాయి, ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ బి.ఎస్. కాశీవిశ్వేశ్వరరావు, పి. మహదేవుడు, డి. పాల్‌సుదర్శనం, సి. హెచ్. జనార్దనరావు ప్రధానకార్యదర్శిగా శ్రీ యం. సూర్యనారాయణ, కార్యదర్శులుగా సర్వశ్రీ వి. వెంకట్రావు, ఎస్. వి. ప్రసాద్, హెచ్. సత్యనారాయణ, చీకట్ల సత్యనారాయణ ఎన్నికయ్యారు.

## ఎంప్లాయీస్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ అక్రమ ఎన్నికలు

30-3-78 న కపిలేశ్వరపురం పంచాయితీ సమితి ఎంప్లాయీస్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ నూతన పాలకవర్గమును జనరల్‌బాడీ నోటీసు లేకుండా ఏకపక్ష, నియంతృత్వ, ముఠా రాజకీయ, పక్షపాత వైఖరితో కార్యదర్శి నివేదిక లేకుండా రాత్రి 7 గం లకు ఎన్నుకొన్నారు. శ్రీ ఎం. సూర్యనారాయణ శ్రీ వి. వెంకట్రావుగార్లు ఈ అక్రమ ఎన్నికలకు నిరసన తెలియజేస్తూ వాకౌట్ చేశారు. ఈ అక్రమ ఎన్నికలను రద్దుచేసి న్యాయంగా ఎన్నికలు జరుపవలసిందిగా సమితి యు.టి.యఫ్. శాఖ డిమాండ్ చేస్తున్నది.

## కాకినాడ పట్టణశాఖచే విద్యామంత్రికి మెమోరాండం

7-5-78న రాష్ట్ర విద్యామంత్రి కాకినాడ వచ్చిన సందర్భాన పట్టణశాఖ ఉపాధ్యాయులకు చెందిన 20 సమస్యలతో మెమోరాండమిచ్చారు. దానిలో సి. పి. ఐ. లకు, మ్యూజిక్, వడ్రంగము టీచర్లను సెకండరీగ్రేడు స్కేలు మంజూరుచేస్తూ విడుదలయిన ప్రభుత్వ ఉత్తర్వులను అమలు జరపాలని, ఎయిడెడ్ టీచర్లను కుటుంబ సంక్షేమ పథకం అన్వయించటంతోబాటు, లీవు రూల్సు, వైద్య సదుపాయాలు, 1-11-58 పేఫిక్సేషన్‌లో నష్టపోయిన వెయిటేజీలు ఇవ్వాలనికోరారు. ఎయిడెడ్ ఎలిమెంటరీ ఉపాధ్యాయుల పని దినాల లెక్కింపుకు ఎకడమిక్ సంవత్సరాన్ని పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు.

తాళ్ళరేవు సమితి 23-4-1978 న కాజులూరులో

శ్రీ అబ్దుల్ రహమాన్ అధ్యక్షతన నూతన కౌన్సిల్ సమావేశం జరిగింది. శ్రీ జి. చిట్టెయ్యగారి పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీ యం. శ్రీరాములు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ అబ్దుల్ రహమాన్, ఉపాధ్యక్షులుగా శ్రీ కె. ఏసుదాసు, శ్రీ బి. గురువులు, కార్యదర్శులుగా శ్రీ డి. మీరాసాహెబ్, శ్రీ కె. ద్రోణాచార్యులు ఎన్నికయ్యారు.

**తుని పట్టణశాఖ** 20-4-78 న స్థానిక యం యల్.ఎ శ్రీమతి యం. విజయలక్ష్మిదేవిని పట్టణ మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్‌గారి అధ్యక్షతన సన్మానించటం జరిగింది. ఆ సందర్భాన యు. టి. యఫ్. శాఖ పక్షాన ఉపాధ్యాయ సమస్యల్ని వివరించటం జరిగింది.

శ్రీ పి.బి. ముత్తారావు (జిల్లాశాఖ అధ్యక్షులు) పర్యవేక్షణలో నూతన కౌన్సిల్ సమావేశంలో అధ్యక్షులుగా శ్రీ పి. శ్రీరంగం, ప్రధాన కార్యదర్శిగా శ్రీ యం. చలపతిరావు ఉపాధ్యక్షులుగా శ్రీ ఎం.డేవిడ్‌రాజు, కార్యదర్శిగా శ్రీ ఎ. ప్రసాదరావు ట్రజరర్‌గా శ్రీ పి. వెంకటరావు మరి 7మంది కార్యవర్గసభ్యులుఎన్నికయ్యారు.

## సామర్లకోట సమితి ఎంప్లాయీస్ కోఆపరేటివ్ సొసైటీ ఎన్నికలు

ది. 16-4-78 తేదీన సమితి ఎంప్లాయీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సభ్యుల విస్తృత సమావేశము శ్రీ ఒ. పుట్టయ్యగారి అధ్యక్షతను జరిగినది. కార్యదర్శి శ్రీ ఐ. భాగయ్యశాస్త్రి ప్రవేశపెట్టిన 78-79 సం॥రం బడ్జెట్టును ఏకగ్రీవంగా ఆమోదించిన పిదప యు టి యఫ్ కార్యకర్తలు శ్రీయుతులు యమ్ బలరామమూర్తి కె. కొండలరావు, వై.వి. రమణ, డి. మురళీధరరావు (సమితి మేనేజరు) డైరెక్టర్సుగా ఎన్నికైరి. ది. 21-4-78 తేదీన గౌరవ అధ్యక్షులు (బి.డి.ఒ) శ్రీ యన్ వి.యస్ సూర్యనారాయణ రాజుగారి అధ్యక్షతను జరిగిన డైరెక్టర్ల సమావేశంలో శ్రీ యమ్. బలరామమూర్తి కార్యదర్శిగను, శ్రీ డి. మురళీధరరావు ట్రజరరుగను ఎన్నికైరి.

**కొత్తపేట సమితి :** సమితి నూతన కౌన్సిల్ సమావేశం రావులపాలెంలో శ్రీ అప్పారి సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. ప్రధానకార్యదర్శి శ్రీ మాగాపు సత్యనారాయణమూర్తి సమర్పించిన నివేదిక చర్చానంతరం ఆమోదింపబడింది. శ్రీ జి. శ్రీరామమూర్తి పర్యవేక్షణలో శ్రీ ఎ సుబ్బారావు అధ్యక్షులుగా, శ్రీ మాగాపు సత్యనారాయణమూర్తి ప్రధానకార్యదర్శిగా సర్వశ్రీ ఆర్.నరసింహమూర్తి, జి. డి. ప్రసాదరావు టి. శామ్యూల్ యన్. రాజగోపాలరాజు ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ వి. వి. నరసింహశాస్త్రి, కె. సత్యనారాయణమూర్తి, వి. గోపాలరావు, పి. సత్యనారాయణ కార్యదర్శులుగా మరి 15 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయారు.

**సుదిమెళ్ళ సమితి** 23-4-78 న శ్రీ వై. నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన నూతన కౌన్సిల్ సమావేశంలో అధ్యక్షులుగా శ్రీ వై. నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగా పి. సాంబశివరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ కె. వెంకటేశ్వర్లు, శ్రీ జె.కన్నయ్య, కార్యదర్శులుగా శ్రీ పి. కోటేశ్వరరావు, శ్రీ ఎస్. వి. జమీల్‌గార్లు ఎన్నికయ్యారు.

## కృష్ణాజిల్లా పరిషత్‌చే తొలగించబడిన బి.యిడి. అసిస్టెంట్లను రీయిన్‌స్టేటు చేయాలి

### యు.టి.యఫ్.కృష్ణాజిల్లాశాఖ కార్యవర్గంతీర్మానం

“1977-78 సం॥లో కృష్ణాజిల్లా పరిషత్ చే సెలక్టుచేయబడి అనేక పాఠశాలలలోనున్న ఖాళీపోస్టులలో బి.యిడి. అసిస్టెంట్సుగా నియమించబడిన పెక్కుమంది బి. యిడి. అసిస్టెంట్లను పోస్టులు వున్నప్పటికిని జనరల్ ఫండ్సునుండి జీతాలు చెల్లించుటకు వీలు లేదను కారణంతో అకస్మికంగా ఉద్యోగంనుండి తొలగించుతూ 15-5-78 న కృష్ణాజిల్లా పరిషత్‌వారు ఉత్తరువులు జారీచేయుట అన్యాయమనియు, అట్లు తొలగించబడిన బి యిడి. ఉపాధ్యాయులను వెంటనే ఆయా పోస్టులలో రీయిన్‌స్టేటుచేసి ఉద్యోగ భద్రత కలిగించాలని” కోరుతూ ది 23-5-78 న యు.టి.యఫ్. కృష్ణాజిల్లా శాఖ కార్యవర్గసమావేశం జిల్లాశాఖ అధ్యక్షులు శ్రీ నెక్కలపూడి రామకోటేశ్వరరావుగారి అధ్యక్షతన విజయవాడ యు. టి. యఫ్. ఆఫీసులో జరిపి ఏకగ్రీవంగా తీర్మానించుట జరిగింది. జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. యేసురత్నంగారు ప్రవేశపెట్టిన కార్యదర్శి నివేదిక ఏకగ్రీవంగా ఆమోదించుట జరిగింది. ఈ సమావేశమునకు యు టి.యఫ్. ఉపాధ్యక్షులు శ్రీయుతులు పి. వి. సుబ్బరాజు, యస్. సీతారామాచారిగార్లు హాజరై రాష్ట్రశాఖ కార్యకలాపములను వివరిస్తూ, జులై నెలలో జరుగనున్న తూర్పు తెలంగాణా యం. యల్. సి. ఎన్నికలలో పోటీచేస్తున్న శ్రీ జి. లక్ష్మయ్యగారి విజయాన్ని కోరుతూ ఎన్నికల నిధిని విరివిగా వసూలుచేసి పంపాలని విజ్ఞప్తిచేశారు.

తరువాత యు. టి. యఫ్. కృష్ణాజిల్లా శాఖ మహాసభలు అగష్టు నెల 12, 13 తేదీలలో చల్లపల్లిలో జరపాలని నిర్ణయించి శ్రీ యం. యేసురత్నంగారు కన్వీనరుగా, శ్రీయుతులు యన్. రామకోటేశ్వరరావు, యస్. సత్యనారాయణ, ఆర్. సుబ్బయ్య జి. వెంకటరత్నం, జి. రాజేశ్వరరావు, కె. సముద్రాలుగార్లు, సభ్యులుగా జిల్లా మహాసభ నిర్వహణకు ఉపసంఘాన్ని నియమించుట జరిగింది.

**కల్వకుర్తి సమితి** మహబూబ్‌నగర్ జిల్లా, కల్వకుర్తి సమితిలో 27-4-78 న బి.డి.ఓ. శ్రీ సయ్యద్ అమీర్‌హసన్ జాఫరీగారి అధ్యక్షతన సమన్వయ సమావేశం జరిగింది. దానిలో యు.టి.యఫ్. పక్షమున శ్రీ జి. లక్ష్మారెడ్డి, శ్రీ అలీఅహ్మద్‌గారలు పాల్గొని వివిధ అంశములపై చర్చించటం జరిగింది. ఫలితంగా జి.పి ఎఫ్. (రెగ్యులర్, నాన్ రెగ్యులర్) అకౌంట్ నెంబర్లు లేని వారికి మే 10 లోగా నెంబర్లు తెప్పించే ఏర్పాట్లు చేస్తామని, ఎల్. ఐ. సి. మరియు జి. పి. యఫ్. ప్రీమియమ్స్ ఎప్పటికప్పుడు చెల్లిస్తామని రిటైర్డు ఉపాధ్యాయుల సి. డి మొత్తం సరిచూచి త్వరలో మంజూరుచేయిస్తామని, ఫ్యామిలీ బెనిఫిట్ స్కీంకార్డులు వీలైనంత తొందరలో ఉపాధ్యాయులకు అందజేస్తామని, టెలివిజన్ కస్టోడియన్లుగా పనిచేసిన ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్, రిజర్వేషన్ లీవు మంజూరుచేస్తామని, ఎన్‌క్యాష్‌మెంట్ లీవ్‌కొరకు దరఖాస్తులు పెట్టుకున్నవారికి మంజూరుచేసి, డబ్బు చెల్లిస్తామని సమితి అధికారులు హామీ ఇచ్చారు.

75. తాళ్ళూరు సమితి : 23-4-78న సత్తెనపల్లిలో శ్రీ వి. నాగేశ్వరరావు అధ్యక్షతన నూతన కౌన్సిల్ సమావేశం జరిగింది. జిల్లాశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ యం. రాయన్న శ్రీ టి. అంజిరెడ్డిగార్లు సందేశాలిచ్చారు. పిదప జిల్లా కార్యదర్శి శ్రీ వి. విశ్వనాథంగారి పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీ కె. కేశవరెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ వి. వెంకటేశ్వర్లు, శ్రీ టి. చిన్నప్ప, శ్రీ పి. ఫిలిప్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ జి. కోటేశ్వర రావు కార్యదర్శులుగా శ్రీ బి. నాగేశ్వరరావు, శ్రీమతి జి. విజయ లక్ష్మమ్మ మరి 9 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

కొత్తగూడెం సమితి : ది 16-4-1978 న ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కొత్తగూడెం సమితిశాఖ నాలుగవ జనరల్ కౌన్సిల్‌సమావేశం శ్రీ ఆర్. శ్రీరాములుగారి అధ్యక్షతన ప్రభుత్వ జూనియర్ కళాశాలలోజరిగింది. జిల్లాశాఖ పక్షాన ప్రత్యేక ఆహ్వాని తులుగా శ్రీ సి.హెచ్. రోశయ్యగారు సమావేశానికి హాజరయ్యారు.

తొలుత శ్రీ శ్రీరాములుగారు ప్రసంగిస్తూ రానున్న తూర్పు తెలంగాణా ఉపాధ్యాయ ఎమ్. ఎల్. సి. ఎన్నికల ప్రాధాన్యతను వివరిస్తూ ఉపాధ్యాయ ఓటర్లు ఎంతో చైతన్యవంతంగా వ్యవహ రించవలసిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. శ్రీ యస్. జానకి రామారావు ప్రవేశపెట్టిన కార్యదర్శినివేదికను, శ్రీ జి. లక్ష్మీకాంతం ప్రవేశపెట్టిన ఆర్థిక నివేదికను కౌన్సిల్ చర్చించి తగు సూచనలతో ఆమోదించింది.

తదుపరి శ్రీ ఒట్టికొండ రామకోటయ్యగారు ఎన్నికల నిర్వ హణాధికారిగా 1978 సంవత్సరానికి సమితి నూతన కార్యనిర్వా హక వర్గం ఎన్నికలు జరిపారు. అధ్యక్షుడుగా శ్రీ సి. హెచ్. రోశయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ ఆర్. శ్రీరాములు, శ్రీ ఆర్. సత్య నారాయణ, ప్రధాన కార్యదర్శిగా శ్రీ యస్. జానకిరామారావు కార్యదర్శులుగా శ్రీ యం. రామమోహనరావు, శ్రీ వి. చెంచిరెడ్డి గార్లుఎన్నుకోబడ్డారు. జిల్లాకౌన్సిలర్స్‌గా ఎన్నికైన సర్వశ్రీ సి.హెచ్. విద్యాసాగర్, వి. నాగేశ్వరరావు, వి. రామకోటయ్య, జి. లక్ష్మీకాంతం, పి. జనార్దనరావుగార్లతో సమితి కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.


వివాహములు, విందులు, వినోదాలకు
అన్నిరకముల శీతల పానీయములకు

జయచంద్ర కూల్ డ్రింక్స్

టంగుటూరు
పోలీసు స్టేషన్ ఎదుట

ప్రొ॥ శ్రీ ఎ. నారాయణ


కోట సమితి : 9-4-78న కోట జడ్.పి. హైస్కూల్లో శ్రీ కె. ఆదిశేషారెడ్డి అధ్యక్షతన సమితిశాఖ సబ్‌కమిటీ సమావేశం జరిగింది. కార్యకర్తలు జిల్లా మహాసభల విరాళాలు వసూలు చేయు టకు దళాలుగా బయలుదేరాలని పనివిభజన చేసుకున్నారు. 24-4-78 లోగా సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని బి.డి.ఓ. గార్ని కోరుతూ అలాచేయని పక్షాన ప్రత్యక్ష చర్యకు దిగకతప్పదని నోటీసు జారీ చేయుటకు తీర్మానించారు. ఆ తీర్మానం ప్రకారం 10-4-78న వారికి నోటీసు ఇవ్వటం జరిగింది. మేనేజిమెంటు జవాబివ్వకపోవటంతో, ఇ.ఓ.(విద్య) అహంభావవైఖరి చూపటంతో ధర్నా పోరాటానికి సిద్ధంగావర్సిందిగా సమితిశాఖ విజ్ఞప్తి చేసింది.

కైకలూరు సమితిశాఖ : కృష్ణాజిల్లా, కైకలూరు సమితిశాఖ నూతన కౌన్సిల్ సమావేశం 23-4-78 న శ్రీ వి. వి. రాధాకృష్ణమూర్తి అధ్యక్షతనజరిగింది. ప్రధానకార్యదర్శి శ్రీ పి.డి. విక్టర్ సమర్పించిన కృషి రిపోర్టు చర్చానంతరం ఆమోదింపబడింది. పిదప జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. యేసురత్నం పర్య వేక్షణలో అధ్యక్షులుగా శ్రీ వి. వి. రాధాకృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ పి. డి. విక్టర్, ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ కె. భోగేశ్వరశర్మ బి.వి. సుబ్బారావు, ఎ. శ్రీహరిరావు, జి. జక్రయ్య, శ్రీమతి యం. జయలక్ష్మి కార్యదర్శులుగా సర్వశ్రీ కె. జాన్ మాత్యూసల్, కె. జాన్సన్, పి. అబ్రహాం, సి.హెచ్. పెద్దింటమ్మ గార్లు ఎన్నుకోబడ్డారు. సమావేశం పిదప సమితి ముఖ్యసమస్యలపై బి.డి.ఓ. గార్ని రిప్రజెంటు చేశారు. వాటికి బి.డి.ఓ. గారు అంగీక రించినా, విద్యా విస్తరణాధికారి మొండివైఖరి వలన ఉత్తర్వులు మాత్రం ఇవ్వలేదు.

వరంగల్ పట్టణశాఖ : పట్టణ నూతన కౌన్సిల్ సమావేశం 22-4-78న శ్రీ పి. చక్రపాణి అధ్యక్షతన జరిగింది. శ్రీ బి. జనార్దనరాజు, శ్రీ రాజలింగమూర్తిగార్లు సందేశాలిచ్చారు. పిదప ప్రధానకార్యదర్శి శ్రీ జి. కొమరయ్య సమర్పించిన కృషి రిపోర్టు చర్చానంతరం ఆమోదింపబడింది. చర్చల్లో శ్రీ యం.లక్ష్మీ నారాయణ, శ్రీ ఎ.యస్. కాంతారావు, శ్రీ వై.జి. కౌరయ్యగార్లు పాల్గొన్నారు. అధ్యక్షులు తమ సుదీర్ఘ ఉపన్యాసంలో సంఘంపై వ్యతిరేకులు సాగిస్తున్న విష ప్రచారాల్ని ఖండించి, కలిసికట్టుగా ఐక్యఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవల్సిన అవసరాన్ని ఉద్ఘా టించారు. తర్వాతరాబోవుశాసనమండలిఎన్నికల్లో శ్రీలక్ష్మయ్యగార్ని బలపర్చాలని, పశ్చిమ బెంగాల్‌లో వలె మన రాష్ట్రంలో కూడా ఉద్యోగులకు బోనస్ ఇవ్వాలని, ఎయిడెడ్ టీచర్లకు ఫ్యామిలీ బెని ఫిట్ స్కీము వర్తింపజేయాలని, బి.ఇడి. కరస్పాండెంట్ కోర్సు ప్రవేశపెట్టాలని మొత్తం 11 తీర్మానాలు శ్రీ ఎం. లక్ష్మీనారాయణ ప్రవేశపెట్టగా చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు.

పిదప అధ్యక్షులుగా సయ్యద్ అజ్గరలి, ఉపాధ్యక్షులుగా శ్రీ జి. అగయ్య, శ్రీ మల్లిఖార్జున్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ జి. కొమరయ్య, కార్యదర్శులుగా శ్రీ బి. కైలాసం, శ్రీ ఎస్. కేశవరావు మరి 9 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

**కొల్లాపురం సమితి :** ది 29-4-78 న పంచాయతీ సమితి కార్యాలయంలో శ్రీ యమ్. యమ్. బేగ్, బి. డి. ఓ. గారి అధ్యక్షతన సమన్వయ సమావేశము జరిగినది. మొదట ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సమితిశాఖ నూతనకార్యవర్గాన్ని శ్రీ మధుసూదనశర్మగారు పరిచయం చేసిరి.

సంఘపక్షాన 18 సమస్యలుగల మెమొరాండంపై చర్చ జరిగినది. చర్చలలో సమితిశాఖ అధ్యక్షులు శ్రీ జె. వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ యల్. నాగిశెట్టి, కార్యదర్శులు శ్రీ యం. లోకనాథం, శ్రీ అర్. బాలయ్య, కార్యవర్గ సభ్యులు శ్రీ సి. జి. మధుసూదనశర్మగార్లు పాల్గొనిరి.

మరణించిన, రిటైర్ అయిన ఉపాధ్యాయులకు రావలసిన సి.డి. మరియు యఫ్.బి. డబ్బును చెల్లించుట, శ్రీ యస్. ఈశ్వరయ్యగారి గల్లంతు విషయం, మే 71 సమ్మె కాలంలో యల్. ఐ. సి. డబ్బు ఆ ఖాతాలో జమ చేయుట గురించి నేటికీ రీఫిక్సేషన్ కాని ఉపాధ్యాయుల సమస్య గురించి ఇంక్రిమెంటు ఎరియర్సు టి.టి.ఎ. బిల్స్, రెగ్యులర్ ఇంక్రిమెంట్స్ శాంక్షన్, టి.వి. ఆపరేటర్లకు రెమ్యూనరేషన్, విద్యా సంవత్సరము అరంభంలోనేవిద్యార్థుల కిచ్చు ఉచిత పుస్తకములు, పాఠశాలల కిచ్చు సామగ్రి అందజేయుట, పాఠశాలలన్నింటికీ పని వేళలు ఒకేసమయంలో ఏర్పాటుచేయుట, ఒకే తేదీలలో మూయుట, ప్రారంభించుట, గురించి చర్చించబడినవి.

శ్రీ యల్. నాగిశెట్టిగారి డిప్యుటేషన్ క్యాన్సిల్ విషయంలో సంఘపక్షాన నిరసనతెలుపగా, డిప్యుటేషన్ క్యాన్సల్ చేయుటతప్పని అధికారుల ముందు గుమాస్తాలు ఒప్పుకొనిరి. సమస్యల పరిష్కారానికి జరిగిన చర్చలలో బి.డి.ఒ. గారు సహకరించినందున సంఘపక్షాన కృతజ్ఞతలు తెలిపిరి.

**అవనిగడ్డ సమితి శాఖ :** 16-4-77 న శ్రీ కె. జగన్నాథరావు అధ్యక్షతన సమితి నూతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ప్రధాన కార్యదర్శి తరఫున శ్రీ బి. రాజేశ్వరరావు సమర్పించిన నివేదిక సవరణలతో చర్చానంతరం ఆమోదింపబడింది. పిదప శ్రీ ఎం. ఏసురత్నం పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీ కె. జగన్నాథరావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ జి. రాజేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ కె. సాల్మన్‌రాజు, ఎన్. లక్ష్మీనారాయణ, ఎం. సత్యనారాయణ, అర్. వెంకటరత్నం కార్యదర్శులుగా సర్వశ్రీ టి. వెంకటేశ్వరరావు ఎం. పోతురాజు, జాన్ సుదర్శన్ కె. రాజేశ్వరరావు మరి 11 మంది జిల్లా కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## జిల్లా అధికార్లతో రాయబారాలు

**కృష్ణాజిల్లా :** 20-3-78 న జిల్లాశాఖ తరపున రాయబారం వెళ్ళి జడ్. పి. డిప్యూటీ శక్రటరీగారికి మెమోరాండ మిచ్చారు. దానిలో జిల్లాస్థాయి సమన్వయ సమావేశం వెంటనే జరపాలని, సి. డి. వెంటనే ఇప్పించాలనీ, సెలక్షన్‌గ్రేడ్ నిమిత్తం జడ్.పి.కి పంపిన యస్. అర్. లను తిరిగి ఆయా పాఠశాలలకు పంపాలని జడ్. పి. పంచాయితీ సమితులకు చెందిన వివిధ సమస్యల్ని అధికారుల దృష్టికితెచ్చారు. సమన్వయ సమావేశం మే నెలలో ఏర్పాటు చేస్తానని, మిగిలిన సమస్యల్ని త్వరలో పరిష్కరిస్తామని డి. యస్. గారు జవాబిచ్చారు. ఆ రాయబారవర్గంలో రాష్ట్రశాఖ అధ్యక్షులు శ్రీ కె. నారాయణరావు, జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. ఏసురత్నం, ఉపాధ్యక్షులు శ్రీ పి. సోమయ్యగార్లు పాల్గొన్నారు.

అల్లే 30-3-78 న శ్రీ యం. ఏసురత్నం, శ్రీ వి. రంగారావు (విజయవాడ) గార్లు డి. యి. ఓ. గార్ని కలిసి ఎయిడెడ్ సమస్యలమీద జిల్లాస్థాయి సమన్వయసమావేశం జరపాలనికోరుతూ వివిధ సమస్యల్ని వారిదృష్టికి తెస్తూ మెమోరాండమిచ్చారు.

**వి.అర్.పురం సమితి :** ఖమ్మంజిల్లా వి అర్. పురం సమితి నూతన కౌన్సిల్ సమావేశం శ్రీ జి. లోహిదాస్ అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి నివేదికను ఆమోదించిన పిదప శ్రీ డి. రామచంద్రయ్యగారి పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీ పి. నాగేశ్వరరావు, ప్రధానకార్యదర్శిగా శ్రీ జి. లోహిదాస్, ఉపాధ్యక్షులుగా శ్రీ పి. సత్యనారాయణరెడ్డి, శ్రీ పి. సత్యనారాయణ, కార్యదర్శులుగా శ్రీ బి. జాకబ్. శ్రీకె. గోపాలరావుగార్లు ఎన్నికయ్యారు.

**పెనుమంట్ర సమితి;** ప.గోదావరి జిల్లా పెనుమంట్ర సమితి నూతన కౌన్సిల్ సమావేశం 25-4-78న మార్టేరులో శ్రీ వి. నారాయణస్వామి అధ్యక్షతన జరిగింది. నివేదికల ఆమోదించిన పిదప జిల్లా కార్యదర్శి శ్రీ వి. శ్రీరామమూర్తి పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీ వి. నారాయణస్వామి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ పి. వెంకట్రావు ఉపాధ్యక్షులుగా శ్రీ జి. వి. సుబ్రహ్మణ్యం, ఎస్.ఎస్. ప్రకాశరావు కార్యదర్శులుగా శ్రీ జి. సత్యనారాయణరెడ్డి, శ్రీ బి. డేవిడ్ మరి 9 మంది కార్యవర్గసభ్యులు ఎన్నికయ్యారు.

**అచ్చంపేట సమిడి ;** మ. నగర్ జిల్లా అచ్చంపేట సమితి యు.టి.యఫ్. శాఖ అధ్యక్షుడు శ్రీ వి. చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి శ్రీ కె. యాదగిరాచార్య 3-5-78 న స్పెషల్ అఫీసర్ గారిని కలిసి కంటింజెన్సీ పెంచాలనీ, సి.డి. రెండవ వాయిదా చెల్లించాలని, సీనియారిటీ ప్రకారం ప్రాథమిక పాఠశాలలో హెడ్మాష్టర్ల నియామకం జరగాలని, క్రొత్తగా నియమింపబడిన టీచర్లకు సమితిలో చేరిన తేదీనుండి జీతం ఇవ్వాలని మొత్తం 8 సమస్యలపై మెమోరాండమిచ్చి చర్చించారు. ఆ సమస్యల్ని వెంటనే పరిష్కరింపగలనని స్పెషల్ అపీసర్ హామీ యిచ్చారు.

★


అన్నిరకముల మందులు దొరకుచోటు :

**రాఘవ మెడికల్ స్టోర్సు**

హోల్‌సేల్ అండ్ రిటైల్ మందుల వ్యాపారం

మున్సిఫ్ కోర్టు ఎదుట

కావలి-524 201

స్థాపితం : 1939 సం॥ ఫోన్లు : 73467, 77052

# లక్ష్మీ జనరల్ స్టోర్సు

## బీసెంటురోడ్డు, గవర్నరుపేట, విజయవాడ_2

నాణ్యము, మన్నిక, గ్యారంటీ రంగులుగల అన్నిరకముల వస్త్రములను మాత్రమే సరసమైన ధరలకు సప్లయి చేయుటలో ఆంధ్రదేశమునందు ప్రఖ్యాతి చెందిన ఏకైక సంస్థ.

గ్యారంటీ రంగులు నాణ్యమైన అసలు వెండి బంగారు జరీతో తయారు చేయబడిన డీలక్సు అండ్ స్పెషల్ క్వాలిటీ కంచి, ధర్మవరం, బెంగుళూరు, బెనారస్, ఉరణి పట్టుచీరలు, 100% టెరిలిన్, టెరికాటన్ దిగ్విజయ ఉలెన్ మిల్సు టెరీన్, టెరివూల్ షర్టింగులు, కోటింగులు సప్లయి మా ప్రత్యేకత ఒ.సి.యం. మిల్సు.

తక్కువ ధరలను చూచి నకిలీ రకములనుకొని మోసపోకండి. నేత చీరెలు రంగు పోయినచో వాపసు

## లక్ష్మీ డిపార్టుమెంటు స్టోర్సు ఫోన్ : 75033

## బీసెంటురోడ్డు, గవర్నరుపేట, విజయవాడ_2

అత్యుత్తమైన ఆహార పదార్థములను సేకరించి పరిశుభ్రముగా దాగు చేయించి ప్రజానీకమునకు సప్లయి చేయవలెననే మహదాశయముతో ప్రారంభింపబడి ప్రజల మన్ననలను పొందుతూ దిగ్విజయంగా నిర్వహించబడుచున్న ఆంధ్రదేశమునందలి మొట్టమొదటి డిపార్టుమెంటు స్టోర్.

నాణ్యమైన వస్త్రములు, పట్టుచీరెలు, టెరిలిన్స్, టాయిలెట్లు,ఫ్యాన్సీసామానులు వగైరా లభించును.

నాణ్యతకు, నమ్మికకు, శుభ్రతకు ప్రఖ్యాతి చెందినది. విజయవాడ వచ్చినప్పుడు తప్పక మా షాపునకు దయచేయండి.

## లక్ష్మీ షోరూమ్ ఫోన్ : 77055

## బీసెంటురోడ్డు, గవర్నరుపేట, విజయవాడ_2

ఆంధ్రదేశములో మిక్కిలి పెద్దదైన ప్రత్యేక అధునిక బిన్నీ బట్టల షాపు

నాణ్యములో, మన్నికలో రంగుల గ్యారంటీలో, ధర సరసత్వములో ప్రపంచ ప్రఖ్యాతి చెందిన అన్నిరకముల బిన్నీ వస్త్రములు మావద్ద కోకొల్లలుగా మిల్లువారి చేతను ప్రభుత్వము వారి చేతను నిర్ణయింపబడిన కంట్రోలు ధరలకు లభించును.

స్కూలు పిల్లల యూనిఫారములకు కావలసిన అన్ని రకముల వస్త్రములను లభించును.

కాకి డ్రిల్లు, బ్లూడ్రిల్లు, తెలుపుడ్రిల్లు రకముల స్టాఫ్ యూనిఫారముల నిమిత్తము పెద్ద మొత్తములు సప్లయి చేయగలము.

## లక్ష్మీ సిల్కు హౌస్

## రామచంద్రరావు రోడ్డు, సూర్యారావుపేట, విజయవాడ.

విజయవాడ గవర్నరుపేట తూర్పు ప్రాంతవాసులకు అందుబాటులో వుండుటకే భారీ ఎత్తున నూతనముగా ప్రారంభింపబడిన అధునిక ఫాషన్ వస్త్రములషాపు, అన్నిరకముల నాణ్యమైన గ్యారంటీ కల మిల్లు, చేనేత, సిల్కు, టెరిలిన్, పోలియస్టర్, వులెన్, టెరివూల్ వస్త్రములు రిటైలుగాను, హోల్‌సేల్‌గాను సరసమైన ధరలకు లభించును.

## M/s. శిష్టా లక్ష్మీపతి శాస్త్రి (ఫరం) ఫోన్ : 77052 Extn.

లక్ష్మీ జనరల్ స్టోర్సు మేడమీద 2వ అంతస్థులో

## బ్రాంచి : కాంగ్రెసు ఆఫీసురోడ్డు, విజయవాడ_2

మావద్ద స్త్రీల డ్రెస్ మెటీరియల్ రకములు, రూబియా లాన్స్, ప్రింటు లాన్సు, చికిన్ ఫుల్‌వాయిల్ సెల్ఫ్ డిజైనులుగల చికెన్ లాన్సు, పిల్లల రెడీమేడ్ గౌన్లు, ఫ్రాకులు, బాబా సూట్లు, గ్లాస్కో మల్లులు — గ్యారంటీ రంగులు కలవి సరసమైన ధరలకు లభించును.

పిల్లల స్కూలు యూనిఫారము బట్టలు అన్ని స్కూళ్ళవి విరివిగా లభించును.

# ప్రభుత్వ ఉత్తర్వులు

(జిల్లా పరిషత్ స్పెషల్ ఆఫీసర్, సెలక్షన్స్ నియామకాలతో ముందుకు పోవచ్చు)

GOVERNMENT OF ANDHRA PRADESH
(Panchayati Raj (Estt. IV) Department
Memorandum No. 4139/Estt. IV/77-3, dated 31-3-78

Sub :- Committees - District Selection Committees - Selections made by the Committees - Kept in abeyance - Further instructions - issued.

Ref :- D. O. Letter No. 4139/Estt IV/77-1, dated 19-9-77 from Sri Gurudas, IAS., Secretary to Government, P. R. Dept., addressed to all District Collectors and Special Officers, Zilla Parishads.

The attention of the District Collectors, and Special Officers, Zilla Parishads is invited to the D.O. Letter cited wherein they were informed that the reconstruction of the District Selection Committees with inclusion of certain non-official members was under consideration of Government and that the selections made by these Committees might be kept in abeyance till furtner orders are issued from the Government. Instructions were also issued that in case intimations were already sent to the candidates, the interviews might be gone through but the final selection and appointments should not be given effect to and all such cases be reported to Government for further instruction.

The Government after careful consideration decided to withdraw the instructions issued in the D. O. Letter cited. The District Collectors, and Special Officers of Zilla Parishads are hereby authorised to go ahead with the selections and appointments of candidates already made by the District Selection Committees.

Gurudas,
Secretary to Government.

—: o :—

(ఇంటి అద్దె భత్యంపై కృష్ణా కలెక్టర్ ఉత్తర్వు)

Proceedings of the Collector and Special Officer, Zilla Parishad, Krishna, Chilakalapudi.
Present : Sri C S Rao, I A. S
R. C. No. B1/12327/77, Dt 2-4-'78

Sub :- Allowances - House Rent Allowance and City Compensatory Allowance to the teachers working in Local Body Schools - Orders Issued.

Ref :- 1. Govt. Memo No. 2277/Fin (P C.)/71-1, Dt. 15-9-71.
2. G. O. Ms. No. 20 Education (H) Department Dt. 5-2-1977.
3. Govt. Memo No. 2154/H1/77-2 Education (H) Department dated 11-8-1977.

Government in their Memo No. 2154/H1/77-2 dated 11-8-1977 have extended the benefit of House Rent Allowance sanctioned in Government Memo No. 2277/P.C./71-1, dated 15-9-1971 to all the teachers working in the Schools under the Local Bodies (Zilla Parishads, Panchayat Samithis and Municipalities) and the orders shall take with effect from 1-4-1977.

Therefore, the Headmasters of the following Z. P. High Schools are requested to draw the H. R. A. to all the teaching and Non-teaching staff working in their institutions as the Institutions are located with in the 8 K. Ms. from the Municipal Limits.

The Headmasters should Certify that the Institutions in located within 8 K.Ms. from the Municipal Limits.

(Sd) B. Venkateswara Rao,
For Collector and Special Officer,
Zilla Parishad Krishna

To
The Headmaster,
P. H. School, 1) Guduru 2) Mallavolu 3) Pedana 4) Chinnapuram 5) Addada 6) Angaluru 7) Chowtapalli 8) Dosapadu 9) Moturu 10) Nandivada 11) Pedapalaparru 12) Vanapamula 13) Ventrapragada 14) Zamigolvepalli 15) Guntupalli 16) Nidamanuru 17) Nunna 18) Patamata (Boys) 19) Patamata (Girls) 20) Tadepalli.

— :o: —

(సెలవు నిబంధనలపై మరికొంత వివరణ)

Copy of A. P. Gazette dt. December 15, 1977
Page No. 1282 Fin Wing F R I
Leave Rules - Liberalisation of Further Orders
G O Ms No 415, Fin & Plg (Fin Wing F R I)
30th November 1977.

In the G O Ms No 208, Fin & Planning F R I Dept. Dt. 16th August, 1975, G O Ms No 27, Fin & Plg. F R I Dept, Dt. 19th Jan 1976 and G O Ms No. 135, Fin & Plg. F R I Dept, Dt, 30th March 1977, the leave rules were liberalised, allowing the retiring Govt. servants to encash the previlege Leave/Earned Leave standing to their credit on the date of retirement. Govt. have considered the question of further liberalisation of the leave rules and accordingly order as follows.

i. The maximum limit of availment of Earned leave preparatory to retirement shall be enhance from 120 days to 180 days in respect of Govt. servants. Governed by A. P. Leave rules 1933.

ii. The maximum limit of encashment of Privilege Leave/Earned Leave at the credit of a Govt. servant on the date of retirement shall be enhanced from 120 days to 180 days.

These orders shall come into force with immediate effect.

Sd. R. Rajamani
Secretery to Government

—: o :—

(నిర్బంధ రిటైర్‌మెంటుకు గురైన ఉపాధ్యాయుల పునర్నియామక ఉత్తర్వు)

Government of Andhra Pradesh
Education (H) Department
Memorandum No. 4104-H2/77-5, Dt. 13—4—1978

Sub : Education — Zilla Parishad and Panchayat Samithis — Reinstatement of prematurely retired teachers — Instructions — Issued.

Ref : G. O. (P) No. 258, G. A. (A. R. & T. II) dt. 5-4-1978.

A copy of the G. O. cited is communicated to all Block Development Officers and Secretaries of all Zilla Parishads for necessary action. They are requested to send the implementation report by 10-5-78

positively.

D. M. de. REBELLO.
Joint Secretary to Government.

—: o :—

Government of Andhra Pradesh
Abstract

PUBLIC SERVICES Reinstatement of Government employees who have been prematurely retired Instructions Issued.

General Administ ation (AR&T.II) Department

G. O. (P) No 258, Dated 5th April, 1978.

Order :

Government have decided that all prematurely retired Government servants of the following categories viz.

i) all last grade servants,
ii) forest guands and watchers,
iii) Police constables and head - constables and
iv) other cadres of equivalent rank to that of L. D. cs and below and Secondary Grade teachers and below in the Education Department.

Who have not yet been reinstated and who would now have service still to render before their normal superannuation according to the rules applicable to them shall be reinstated to Government service forthwith by the concerned appointing authorities cancelling the prematurely retirement orders passed thereto. In respect of each such government servant a corresponding supernumerary post shall be deemed to have been created and sanctioned by the Government, if there is no vacant post available to accommodate him in the unit to which he belongs.

2. In respect of prematurely retired Government servants of the categories specified in para I who would have otherwise ret[illegible] in normal course by this time and irrespective of whether their cases were reviewed and rejected or not [illegible] their premature retirement orders shall be deemed to have been cancelled by the concerned appointing authorities and they shall be deemed to have retired in normal course only, on [illegible] of their superannuation.

3. In respect of these categories of Government servants, the period from the date of premature retirement to the date of reinstatement or the date of normal retirement as the case may be shall be treated as on duty for all purposes and they shall, for that period, be eligible for full pay and allowances which they would have received, had they not been retired prematurely The retirement benefits etc. already paid to the Government servants shall be recovered from the salary now payable [illegible] in para (ii) of G. O, Ms. No. 98 Finance and Planning (Finance Wing Pension-I) dated 21-3-1977 Annexure I to this order) and the procedure for making adjustments in the [illegible] in this regard [illegible] matters relating to Personal File etc. shall be [illegible] in that G. O.

4 In respect of all other prematurely retired Government servants not covered by the categories specified in paragraph I, a [illegible] review shall be undertaken by the Government in supersession of all previous instructions in this regard. For this purpose, in respectof each such prematurely retired Government servant who has not been reinstated, the appointing authority shall fiill in the proforma (Annexure II) with reference to the personal file of the individual and the representation if any already made by him upto the 31st March, 1978 and forward the same with enclosures to reach the Government in the Secretariat concerned by the 20th April, 1978 at the latest. All these proforma shall be circulated with the recommendations of the Secretary to the Government of the Department concerned to the Chief Minister. through the Minister concerned before the 25th April, 1978 at the latest for orders.

5. In respect of prematurely retired Government servants who are reinstated into Government service in pursuance of this order but against their departmental enquiries and proceedings were pending but were dropped or not pursued due to their premature retirement. Such enquiries and proceedings shall be restarted either afresh or from the stage at which they were left out and be pursued with effect from the date of their reinstatement. Fresh proceedings for departmental action shall also be taken by the appropriate authorities, wherever warranted.

6. All local authorities, autonomous corporations universities. Cooperative Organisation and such other institutions are advised to follow/similar policy in respect of their employees.

7. All appointing authorities shall give effect to this order forthwith and report compliance to their heads of departments in the proforma (Annexure-III) attached to this order indicating the position as on the 30th April, 1978. Heads of Department should consolidate and report the figures to the administrative department in the Secretariat before the [illegible], 1978. Local authorities, Autonomous Corporations, Universities, Cooperative Organisations and such other institutions shall [illegible] by the 10th May. [illegible] in the [illegible] proforma to the [illegible] department [illegible] concerned [illegible] the position as on the 30th April 1978. The Administrative Department in the Secretariat will consolidate all the figures and report to the Chief Secretary by the 15th May, 1978.

8. All Departments of Secretriat, Heads of Departments and District Collectors are requested to acknowledge receipt of this Government order in the form annexed (Annexure-IV) and see that it is communicated without delay to all the offices subordinate to them and to the local authorities and autonomous Corporations, Universities Cooperative Organisations and such other institutions with which they are concerned

9. This order is issued with the concurrence of Fin. & Plg. Dept. vide their U.O. No. 1007A FPSP dt. 1-4-78.

I. J. NAIDU, Chef Secretary to Government

[మరి రెండు పర్యాయాలు టి. యస్. యల్. సి. పరీక్షకు హాజరగుటకు సమపాయాలు]

Government of Andhra Pradesh Abstract

T. S. L. C. Public Examination - Conduct of Examination to provide further two chances to failed candidates - Orders Issued.

Education (K2) Department

G. O. Rt. No. [illegible] Dated the 15th May, 1978

Read the following :

1. G. O. Rt. No. 1326 Edn dated 2—9—1975
2. From the General Secretary, A. P. Elementary Teachers Federation (Regd) Srikakulam District Unit, Palakonda representation. dated

23-8-1977.

3. From the Commissioner for Govt. Examinations Lr. Rc. No.: 40 C1/77, dated: 29-9-1977.
4. From the President, Teacher's Federation of Kakinada, dated 9-3-1978.
5. From the Director of School Education Lr. Rc. No. 650 N3/77, dated 3-4-1978.

Order :

In the G. O. first read above, Government issued orders giving 2 more chances to the failed T. S. L. C. Candidates with minimum Educational Qualifications of SSLC. to appear for TSLC. Public Examination. and get themselves qualified. The examination was accordingly conducted in 1976 and 1977. Some of the candidates failed in these examinations also while some others could not avail the chance.

2. In the light of the representations from the Teachers Association and the recommendation of the Commissioner for Govt. Examinations and Director of School Education in the references 2nd to 5th read above Government approve the conduct of TSLC Public Examination once in a year for two years in 1978 and '79 to enable all the candidates who have either appeared for the examination and failed or did not avail the chance to appear for the examination. The examination shall be open.

[illegible] candidates of the Secondary [illegible] (Integrated 2 Years [illegible]) and [illegible] Year Course [illegible] S. S. L. C. [illegible]

[illegible]

4. The [illegible]

K. [illegible] Ahmad,
Secretary to Government.

To
The Commissioner for Government Examinations, A. P., Hyderabad.
The Director of [illegible] A. P., H[illegible]
Copy to Director of Printing Stationery and Stores Purchase Department (P[illegible] Wing) A. P.) Hyderabad [illegible] for publication in the next [illegible] Gazette.

Forwarded (By Order)

Section Officer.

OFFICE OF THE COMMISSIONER FOR GOVERNMENT EXAMINATIONS, A. P. HYDERABAD.

Rc. No. 40 C1 Dated 23-5-1978.

Copy communicated to all the Dist. Educational Officers, Parishad [illegible] Educational Officers, Principals of all the [illegible] Teachers Training Institutes [illegible] Schools with request to give wide publicity of the orders contained in the G. O. Ms. No. 694 Edn (K2,) dt. 15-5-1978.

x x

Joint Secretary.

## డి. ఎ. పెంపుదల ఉత్తర్వు

## Government of Andhra Pradesh

### Abstract

Allowances - Dearness allowance - Increase in existing rates - order Orders - Issued.

Finance & Plg. (Fin Wing P C I) Department

G O Ms No. 127 Dated 8-5-78

Read the following :—

1. G O Ms No. 320, Finance (P C) Department dated 27—12—73.
2. G O Ms No. 8, Finance & Plg. (Fin Wing PRC I) Department dated 11—1—75
3. G O Ms No. 370, Finance & Plg. (Fin Wing PRC I) Department dated 16—12—1975
4. G O Ms No 428, Finance & Plg (Fin Wing PRC I) Department dated 29—9—76.
5. G O Ms No 122 Finance & Plg. (Fin Wing PRC I) Department dated 5—1—1978.

ORDER :

Government have decided that the rates of adhoc Dearness allowance sanctioned in the Government orders cited shall be revised as follows :

| Pay Range | Revised rate of Dearness allowance per month |
|---|---|
| [illegible] | [illegible] subject to a maximum [illegible] Rs. [illegible] |

[illegible]

2. [illegible]

3. [illegible] have also [illegible] all Village Officers and Village Servants [illegible] increase of Rs [illegible] p. m.

4. These orders shall take effect from 1st April '78.

5. All the Departments of [illegible] and Heads of Departments are [illegible] steps to [illegible] at [illegible]

(By Order and in the name of the Governor of Andhra Pradesh)

B. F. R. Vithal
Secretary to Government

# డి. ఏ. రేట్ల పట్టిక కూర్పు: జి. ఆంజనేయులు, కార్యదర్శి. యు.టి.యఫ్. ముక్తేశ్వరం, తూ॥ గో॥

| Pay | 12% Jan 1974 | 24% Jan 1975 | 43% Jan 1976 | 50% Oct. 1976 | 53.5% Sept.1977 | 57% April 1978 (Existing D. A.) | Difference 57%-53.5% |
|---|---|---|---|---|---|---|---|
| 180 | 21-60 | 43-20 | 77-40 | 90-00 | 96 30 | 102'60 | 6 30 |
| 189 | 22-70 | 45-40 | 81-30 | 94-50 | 101 10 | 107 70 | 6 60 |
| 198 | 23-80 | 47-50 | 85-10 | 99-00 | 106 00 | 112 90 | 6 90 |
| 207 | 24-80 | 49-70 | 89-00 | 103-50 | 110 70 | 118 00 | 7 30 |
| 216 | 25-90 | 51-80 | 92-90 | 108-00 | 115 60 | 123 10 | 7 50 |
| 225 | 27-00 | 54-00 | 96-80 | 112-50 | 120 40 | 128 30 | 7 90 |
| 234 | 28-10 | 56-20 | 100-60 | 117-00 | 125 20 | 133 40 | 8 20 |
| 243 | 29-20 | 58-30 | 104-50 | 121-50 | 130 00 | 138 50 | 8 50 |
| 250 | 30-00 | 60-00 | 107-50 | 125-00 | 133 80 | 142 50 | 8 70 |
| 252 | 30-20 | 60-50 | 108-40 | 126-00 | 134 80 | 143 60 | 8 80 |
| 260 | 31-20 | 62-40 | 111-80 | 130-00 | 139 10 | 148 20 | 9 10 |
| 261 | 31-30 | 62-60 | 112-20 | 130-50 | 139 60 | 148 80 | 9 20 |
| 270 | 32-40 | 64-80 | 116-10 | 135-00 | 144 50 | 153 90 | 9 40 |
| 280 | 33-60 | 67-20 | 120-40 | 140-00 | 149 80 | 159 60 | 9 80 |
| 290 | 34-80 | 69-60 | 124-70 | 145-00 | 155 20 | 165 30 | 10 10 |
| 300 to 400 | 36-00 | 72-00 | 128-00 | 148-00 | 158 00 | 168 00 | 10 10 |

N. B: Rs. 300 to 1600 From 1-4-78 42% Minimum Rs. 168/- and Maximum Rs. 363/- only.

| Pay | 9% Jan 1974 | 18% Jan 1975 | 32% Jan 1976 | 37% Oct. 1976 | 39.5% Sept 1977 | 42% April 1978 (Existing D. A.) | Difference 42%-39.5% |
|---|---|---|---|---|---|---|---|
| 404 | 36 40 | 72 70 | 129 30 | 149 50 | 159 60 | 169 70 | 10 10 |
| 410 | 36 90 | 73 80 | 131 20 | 151 70 | 162 00 | 172 20 | 10 20 |
| 415 | 37 40 | 74 70 | 132 80 | 153 6[illegible] | 163 90 | 174 30 | 10 40 |
| 418 | 37 60 | 75 20 | 133 80 | 154 70 | 165 10 | 175 60 | 10 50 |
| 420 | 37 80 | 75 60 | 134 40 | 155 40 | 165 90 | 176 40 | 10 50 |
| 430 | 38 70 | 77 40 | 137 60 | 159 10 | 169 90 | 180 60 | 10 70 |
| 432 | 38 90 | 77 80 | 138 20 | 159 80 | 170 60 | 181 40 | 10 80 |
| 440 | 39 60 | 79 20 | 140 90 | 162 80 | 173 80 | 184 8[illegible] | 11 00 |
| 445 | 40 10 | 80 10 | 142 40 | 164 70 | 175 80 | 186 90 | 11 10 |
| 446 | 40 10 | 80 30 | 142 70 | 165 00 | 176 20 | 187 30 | 11 10 |
| 450 | 40 50 | 81 00 | 144 00 | 166 50 | 177 80 | 189 00 | 11 20 |
| 460 | 41 40 | 82 80 | 147 20 | 170 20 | 181 70 | 193 20 | 11 50 |
| 475 | 42 80 | 85 50 | 152 00 | 175 80 | 187 60 | 199 50 | 11 90 |
| 490 | 44 10 | 88 20 | 156 80 | 181 30 | 193 60 | 205 80 | 1[illegible] 20 |
| 505 | 45 50 | 90 90 | 161 60 | 186 90 | 199 50 | 212 10 | 12 60 |
| 520 | 46 80 | 93 60 | 166 40 | 192 40 | 205 40 | 218 40 | 13 00 |
| 535 | 48 20 | 96 30 | 171 20 | 198 00 | 211 30 | 224 70 | 13 40 |
| 550 | 49 50 | 99 00 | 176 00 | 2[illegible]3 [illegible]0 | 217 30 | 231 00 | 13 70 |


స్వీకారము :

స్త్రీకి విముక్తి ఎప్పుడు? రచన: పి. మమత


పబ్లిషర్సు: సమతా పబ్లికేషన్సు

మ్యూజియమ్ రోడ్ — విజయవాడ-2

దొరకుచోటు: ప్రజాశక్తి బుక్‌డిపో, ఏలూరురోడ్ విజయవాడ-2

# పశ్చిమ నియోజకవర్గంలో యు.టి.యఫ్. మద్దతునిస్తున్న అభ్యర్థి పరిచయం

అభ్యర్థి



శ్రీ ఎస్. జ్ఞానయ్య

శ్రీ యస్. జ్ఞానయ్యగారు ఉపాధ్యాయ కుటుంబంలో పుట్టి యం.ఏ. (ఇంగ్లీషు)లో పట్టభద్రులయ్యారు. హైద్రాబాద్‌లోని వివేక వర్థనీ కళాశాలలో గత 15 సంవత్సరాలుగా ఆంగ్లో పన్యాసకులుగా పని చేస్తున్నారు

విద్యార్థిదశలో, ఉన్నతపాఠశాలలలోను కళాశాలలలోకూడ విద్యార్థుల న్యాయసమ్మత సమస్యా పరిష్కారంకోసం ఉద్యమాలకు నాయకత్వం వహించారు. ఒక సంవత్సరం ప్రాథమికోపాధ్యాయుడుగా పనిచేసి స్వయంకృషితో యం.ఏ. పట్టం పొందిన తర్వాత 1963 లో కళాశాల అధ్యాపకుడుగా చేరారు.

అప్పటినుండి కళాశాల అధ్యాపకులసంఘంలోను, తెలంగాణా కళాశాలల అనుబంధ అధ్యాపక సంఘంలోను వివిధ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

ఎయిడెడ్ టీచర్ల నికృష్ట స్థితి నెదుర్కొనేందుకు తమ కళాశాలలోను, తెలంగాణా జిల్లాలలోను సంఘటిత ఉద్యమాన్ని వ్యాప్తి చేశారు. 1977,78లలో 'టాక్టా' (తెలంగాణా అనుబంధ కళాశాలల సంఘం) ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడి శక్తి వంచనలేకుండా ఉపాధ్యాయ సంక్షేమంకోసం కృషి సాగిస్తున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ కాలేజీ సంఘాల కన్వీనర్‌గా, అఖిలభారత కళాశాలల, విశ్వవిద్యాలయాల అధ్యాపక సంస్థ కేంద్ర కార్యవర్గ సభ్యులుగా పని చేస్తున్నారు.

యు.టి.యఫ్. ఆశయాలతో ఏకీభవిస్తూ, సమైక్యఉద్యమమే సమస్యా పరిష్కారానికి మార్గమని విశ్వసిస్తూ పశ్చిమ నియోజక వర్గంలో పోటీ చేస్తున్నారు.

యు. టి. యఫ్. మద్దతునిస్తున్న శ్రీ యస్. జ్ఞానయ్యగారికి మీ మొదటి ఓటునిచ్చి దిగ్విజయం చేకూర్చవలసిందిగా, ఓటరు మహాశయులందరికీ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాము.

ఇట్లు,

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్.

## శ్రీ జ్ఞానయ్యగారికి మద్దతునివ్వటానికి మహబూబ్ నగర్‌జిల్లా యు. టి. యఫ్. పూనిక

మహబూబ్‌నగర్‌జిల్లాశాఖ నూతన కౌన్సిల్ మార్చాలలో 24-5-78న జరిగింది. శ్రీ అలీఅహమద్ పతాకావిష్కరణ చేశారు. పిదప శ్రీ కె. రాంరెడ్డి అధ్యక్షతన సమావేశం ప్రారంభమయింది. యు.టి.యఫ్. రాష్ట్రశాఖ తరపున శ్రీ పి. సత్యనారాయణ ప్రారంభోపన్యాసం చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. విజయ కుమార్ సమర్పించిన కృషిరిపోర్టు చర్చానంతరం ఆమోదింపబడింది.

పిదప రాష్ట్ర సంఘ కార్యదర్శి శ్రీ యం. నరహరి పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీ కె.యాదగిరాచార్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎస్. విజయకుమార్, ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ డి. వెంకటరెడ్డి, కె. రాందాసు, కె. హన్మంతరెడ్డి, అలీఅహమద్ కార్యదర్శులుగా సర్వశ్రీ టి. కృష్ణారెడ్డి, వి. హెచ్. మధుసూదనరావు. పి.మోహన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా సర్వశ్రీ పి. వెంకటరెడ్డి, అంపయ్య, జానకిరాంరెడ్డి। ఆశీర్వాదం, సుధాకర్, అబ్దుల్లాఖాన్, రాష్ట్ర కౌన్సిలర్స్‌గా శ్రీ కె.రాంరెడ్డి శ్రీ ఆర్.రాంరెడ్డిగార్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉద్యమ అవసరాల దృష్ట్యా మరో కార్యదర్శిని, ఇంకో కార్యవర్గ సభ్యుని కోఆప్ట్ చేసుకోవటానికి నట్‌కమిటీకి అధికారమిచ్చారు.

తరువాత పశ్చిమ ఉపాధ్యాయ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న శ్రీ యస్. జ్ఞానయ్య, హైదరాబాద్ జిల్లాశాఖ కార్యదర్శి శ్రీ యం.డి. యూనస్ సందేశాలిచ్చారు. పిదప శ్రీ జ్ఞానయ్యగారికి మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించటానికి శ్రీ కె. రాంరెడ్డి కన్వీనర్‌గా 7 గురితో కమిటీని ఎన్నుకొని అధిక ఓట్ల మెజారిటీతో శ్రీ జ్ఞానయ్యగారిని గెలిపించవలసిందిగా జిల్లా ఉపాధ్యాయ వర్గానికి విజ్ఞప్తి చేశారు.

## తూర్పు తెలంగాణా ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్ల వివరాలు

| | | |
|---|---|---|
| 1. | ఆదిలాబాద్ జిల్లా | 1149 |
| 2. | నిజామాబాద్‌జిల్లా | 1371 |
| 3. | కరీంనగర్ జిల్లా | 1874 |
| 4. | వరంగల్‌జిల్లా | 2947 |
| 5. | నల్గొండజిల్లా | 1587 |
| 6. | ఖమ్మం జిల్లా | 1982 |
| | మొత్తం ఓటర్లు | 10,870 |

— కొత్తగా చేరుస్తున్న ఓట్లతో పై సంఖ్య 12 వేలు అయ్యే అవకాశముంది.

**తూర్పు పశ్చిమ ఉపాధ్యాయ నియోజక వర్గాలలో హైదరాబాద్, తెలంగాణా గ్రాడ్యుయేట్స్ నియోజక వర్గాలలో**

| | | | |
|---|---|---|---|
| శాసనమండలి ఎన్నికల | తేది | జూలై | 9 |
| నామినేషన్లకు చివరి | ,, | జూన్ | 14 |
| స్క్రూటిని | ,, | ,, | 15 |
| నామినేషన్ల ఉపసంహరణ | ,, | ,, | 17 |

# తూర్పు తెలంగాణా ఉపాధ్యాయ నియోజకవర్గంలో

## యు. టి. యఫ్. బలపరుస్తున్న అభ్యర్థి పరిచయం



శ్రీ జి. లక్ష్మయ్య

అభ్యర్థి

శ్రీ జి. లక్ష్మయ్యగారు విద్యార్థి దశనుండి ప్రగతిశీల భావాలు గలవారు. సంఘ చైతన్యమే సమస్యా పరిష్కారానికి మార్గమని విశ్వసించినవారు. ఆ విశ్వాసానికి తగినట్టు విద్యార్థి ఉద్యమంలో కార్యకర్తగా కృషిచేశారు.

1959 లో గణితశాస్త్రంలో పట్టభద్రులై 1960 లో బి.యిడి. అసిస్టెంట్ గా ఉపాధ్యాయవృత్తిస్వీకరించారు. తొలిదశలోనే అన్యాయాలను, అక్రమాలను దృఢంగా ఎదిరించి నిలబడటంవలన నిరంకుశాధికారుల దురాగ్రహానికి గురియై ఉద్యోగం కోల్పోవాల్సి వచ్చింది.

న్యాయంకోసం పోరాడి తిరిగి ఉద్యోగంలో ప్రవేశించి స్టేట్ టీచర్స్ యూనియన్ ముఖ్య కార్యకర్తగా ఉపాధ్యాయ సమస్యా పరిష్కారానికి తీవ్రకృషి చేయటంతోపాటు, సంఘంలో నెలకొన్న వ్యక్తిప్రాబల్యానికివ్యతిరేకంగా పోరాడేరు. ప్రజాస్వామికపద్ధతుల్లో సమిష్టిచర్చలు, సమిష్టిఅవగాహన, సమిష్టినిర్ణయాన్ని ఆచరణలో పెట్టటంద్వారానే సంఘాభివృద్ధి కలగగలదని ఆయన దృఢవిశ్వాసం. దానితోపాటు వివిధ మేనేజిమెంట్లలోగల వివిధవర్గాల ఉపాధ్యాయులందరిని సంఘంలో ఇముడ్చుకొంటేనే ఉద్యమం శక్తివంతంగా పురోగమింపగలదని ఆయన కృషిచేయసాగేరు. స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లాపరిషత్ ఉపాధ్యాయుల సమస్యలపట్ల నిర్లక్ష్యం చూపటంతో ఖమ్మంజిల్లా పంచాయత్ రాజ్ టీచర్లు లక్ష్మయ్యగారి ఆధ్వర్యాన జిల్లా సంఘాన్ని ప్రత్యేకంగా ఏర్పఱచుకొన్నారు. శ్రీ లక్ష్మయ్యగారి తీవ్రకృషిఫలితంగా అనతికాలంలోనే ఆ సంఘం తెలంగాణాజిల్లాల్లో వ్యాపించి రాష్ట్రసంఘంగా రూపొంది వారినే అధ్యక్షులుగా ఎన్నుకొన్నారు.

ఆ స్థితిలోకూడ అనుభవాల రీత్యా రాష్ట్రవ్యాప్త విశాల సమైక్య ఉద్యమం మాత్రమే వివిధ మేనేజిమెంట్ల క్రిందనున్న వివిధ కేటగిరీలుగా చీలిఉన్న ఉపాధ్యాయుల సమస్యా పరిష్కారానికి, అలాగే నిర్లక్ష్యంచేయబడిన పంచాయితీరాజ్ టీచర్ల సమస్యా పరిష్కారానికి శక్తివంతమైన మార్గమని నిర్ణయానికివచ్చి ఖాజీపేట సదస్సు ఏర్పాటులో ప్రముఖపాత్ర వహించారు.

అప్పటికే ఏర్పడిన యు.టి.యఫ్. (ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్) ఆశయాలు ఆయన్ని ఆకర్షించాయి. ప్రాంతీయ, మేనేజిమెంట్, కేటగిరీ విభేదాలులేని ఉపాధ్యాయ సంఘమే సమస్యా పరిష్కారంతోపాటు జాతి పురోగమనానికి తోడ్పడగలదని విశ్వసించి యు.టి.యఫ్.ను తెలంగాణా ప్రాంతాలకు విస్తరింపజేయటానికి నిర్ణయించుకొన్నారు.

అప్పటినుండి యు. టి. యఫ్. రాష్ట్రసంఘ ఉపాధ్యక్షులుగాను, ఖమ్మం జిల్లా సంఘ అధ్యక్షులుగాను ఎన్నుకోబడి దృఢదీక్ష, త్యాగనిరతి ప్రదర్శిస్తూ అనేక పోరాటాల్లో నాయకత్వం వహించి అశేషోపాధ్యాయుల ఆదరాభిమానాల్ని పొందేరు.

ఈయన 1971 నుండి యీనాటివఱకు ఆర్థిక, శారీరక కష్టనష్టాలుఎదురైనా దృఢచిత్తంతో నిలబడి ఉద్యమాభివృద్ధికి పాటుబడుతున్న ప్రముఖకార్యకర్త. తనకువస్తున్న జీతంలో చాలాభాగం ఉద్యమ సేవకే వినియోగిస్తున్న త్యాగశీలి.

కార్యకర్తలు వివిధపోరాటాల్లో రాటుదేలేట్టుగా నాయకత్వం వహించి, వారి సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా వేలాదిఉపాధ్యాయుల, విద్యావేత్తల ప్రశంసలందుకొన్న యు. టి. యఫ్. ద్వితీయ మహాసభలు ఖమ్మంలో దిగ్విజయం కావటానికి తోడ్పడిన ముఖ్యకార్యకర్త ఈయన.

సంఘనాయకుడు గాగాక కార్యకర్తగానే అయనకుపేరు. పదవివున్నా ఇతర సంఘాలలోవలె పెత్తందారీ పోకడలకుపోక ఉపాధ్యాయుల్లో ఉపాధ్యాయుడుగా, కార్యకర్తల్లో కార్యకర్తగా, ఆయన ఉద్యమానికి నాయకత్వం వహించాడు. అందువలనే సహచరులందరికీ ఆయన ప్రాణం.... అపార గౌరవం.వృత్తిరీత్యా ఆయన ఆదర్శోపాధ్యాయుడు.

'ఫేప్టో' ఏర్పడినది మొదలు దానిలో యు.టి.యఫ్. తరపున కౌన్సిల్ సభ్యుడుగానుండి, దాని కార్యక్రమాలు రూపొందటానికి ప్రముఖపాత్ర వహించాడు.

వినయసంపద, ఆశయదీక్ష, పోరాటపటిమగల కార్యకర్తలే యు.టి.యఫ్. ఆస్తి.

పీడితోపాధ్యాయులఅపారఆదరాభిమానాలేయు.టి.యఫ్.బలం.

అట్టి కార్యకర్తల్లో శ్రీ లక్ష్మయ్య ప్రముఖ కార్యకర్త.

కాన....

సామాన్య ఉపాధ్యాయులందరికీ అందుబాటులో వుండే అభ్యర్థినే ఎన్నుకోండి !

త్యాగశీలత, నిరాడంబరత, అపారదీక్షగల ఉద్యమ సేవకు అంకితమైన కార్యకర్తకే మీ ఓటు వేయండి !

అన్ని మేనేజిమెంట్లలో, అందరి ఉపాధ్యాయుల సమస్యా పరిష్కారానికి వృత్తిభద్రతకు, సంక్షేమానికి, సమాజసేవకు అంకితమై పురోగమిస్తున్న యు.టి.యఫ్.బలపరుస్తున్న శ్రీ జి లక్ష్మయ్యగారికే మీ మొదటి ఓటిచ్చి, ఇతరులచే ఇప్పించి గెల్పించండి !

జై ఉపాధ్యాయ ! జైజై ఐక్యఉపాధ్యాయ !

Published by M. Venkataratnam on behalf of A. P. United Teachers Federation From U. T. F. office Akulavari Veedhi, Vijayawada-2 and Printed by him at Prajasakti Press, Vijayawada-2
Editor : M. Venkataratnam